



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:- విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర:- సంపుటి: 1 సంచిక: 97 శుక్రవారం, 21 నవంబర్ 2025: ఎడిటర్ కంచర్ల అచ్యుత రావు పేజీలు 24: వెలరూ 7/-

సర్క్యులేషన్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు, హైదరాబాద్





గవర్నర్లు, రాష్ట్రపతికి

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు

# గడువు పెట్టలేం




..2లో

## గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

**రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది.**

**న్యూఢిల్లీ, నవంబర్ 20:** గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బి ల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది.

# 24 నుంచి రైతన్నా మీకోసం



## 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు**

**అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దామని పిలుపు**

**వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు**



2

**అమరావతి :** వ్యవసాయ రంగంలో సమూల మార్పుల ద్వారా సాగును లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై దృష్టి సారించింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్‌షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ



**పాట్నా, నవంబర్ 20:** బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణ స్వీ కారం చేశారు. సీఎంగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదా నంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్ర ఓమాణస్వీకారం చే యగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సీఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది.

04

# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం

**27 మంది మంత్రులు కూడా ప్రమాణం**

**ప్రమాణం చేయించిన గవర్నర్**

**హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు**

## కండువా ఊపుతూ హుషారెత్తించిన మోడీ

**సోషల్ మీడియాలో ట్రెండింగ్**

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తుపాను హెచ్చరికల నేపథ్యం**

**తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా**

**క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల**



**గుంటూరు:** తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు.

2

# సీబీఐ కోర్టుకు జగన్



- వ్యక్తిగత హాజరుతో పూర్తయిన లాంఛనం
- జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

02

హైదరాబాద్ : అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు.

2

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ



3

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



2

# కుప్పం ప్రజలకు అండగా ఉంటా

**స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ**

**రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి**

సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు.



అమెరికా అభివృద్ధిలో

## వలసదారుల పాత్ర ఎనలేనిది

*టెక్ రంగంలో వారి పాత్ర అద్భుతం: సుందర్ పిచాయ్*

.. వివరాలు 4లో



## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**ఇది ఇకముందూ కొనసాగుతుంది**

**రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన**

**స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డీజీపీ**

.. వివరాలు 2లో

# కుప్పం ప్రజలకు అండగా ఉంటా



**కుప్పం :** కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**రంపచోడవరం :** ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ఃగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

# దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు మావద్ద లేరు

## హైకోర్టుకు తెలిపిన పోలీసులు

**అమరావతి :** మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరపు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని

వెల్లడించారు. ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుంచి రైతన్నా మీకోసం

మొదటి పేజీ తరువాయి

అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సహా 10 వేల మందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు.

ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి 'మీకోసం రైతన్నా' పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనున్నారు.

ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "గత 7 నెలలుగా రైతులను, వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ. 14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ. 6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపట్టాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతులకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి" అని పేర్కొన్నారు.




**ప్రకృతి సేద్యం: అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి**

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని అన్నారు. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుందని, ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నామని, రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రోత్సహించాలని అన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించానని, ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉందని అన్నారు.

"రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు, వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీబీఐ కోర్టుకు జగన్

మొదటి పేజీ తరువాయి



విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

మొదటి పేజీ తరువాయి

ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వం లోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కార ణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కా దని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవ హారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లే కుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన



సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆల స్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది.

అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు వి ధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.



# బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం

## గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఘనంగా సన్మానం

**అమరావతి :** నటుడు నందమూరి బాలకృష్ణకు మరో అరుదైన గౌరవం దక్కింది. గోవా వేదికగా గురువారం వైభవంగా ప్రారంభమైన 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా'వేడుకలో బాలయ్యను సన్మానించారు. నటుడిగా 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బాలకృష్ణకు ఈ గౌరవం దక్కింది. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ బాలకృష్ణను శాలువాతో సత్కరించారు. 50 ఏళ్ల నట ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న రజనీకాంత్‌ను కూడా ముగింపు వేడుకలో సన్మానించనున్నారు. ఈ నెల 28 వరకూ ఈ వేడుక కొనసాగనుంది.

# అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ శిల

**అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా గుర్తింపు**

**రోవర్ పంపిన చిత్రాలపై మరిన్ని పరిశోధనలు**



**న్యూయార్క్, నవంబర్ 20:** అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా అంగారకుడి ఉపరితలంపై మిస్టీరియస్ రాయిని గుర్తించింది. ఈ రాయి మార్స్ సహజ, భౌగోళిక నిర్మాణంతో పూర్తిగా భిన్నంగా కనిపిస్తున్నది. శాస్త్రవేత్తలు 80 సెంటీమీటర్ల పొడవున్న ఈ రాయికి 'ఫిప్సాక్స్‌లా' అని నామకరణం చేశారు. ప్రస్తుతానికి ఈ రాయిని ఎలియన్ రాక్‌గా పేర్కొంటున్నారు. ఈ రాయిని సెప్టెంబర్ 19న గుర్తించారు. నాసా పెర్సెవరెన్స్ రోవర్ పంపిన ఈ రాయిని చూసి నాసా శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోవర్ జెజెరో క్రేటర్ సమీపంలోని వెర్నోడెన్ ప్రాంతంలోని రాళ్లపై అధ్యయనం జరుపుతున్నది. రోవర్ మాస్ట్‌క్యామ్-జెడ్ కెమెరా ఈ రాయిని గుర్తించి ఫొటో తీసింది. ఈ ఫొటోను నాసా బ్లాగ్ పోస్ట్‌లో షేర్ చేసింది. ఫిప్సాక్స్‌లా మరో సౌర వ్యవస్థకు చెందింది కావొచ్చునని తెలిపింది. ఈ రాయి చిన్న డెస్క్‌ను పోలి ఉంటుందని పరిశోధకులు పేర్కొంటున్నారు. మరో సిద్ధాంతం ఏంటంటే ఇది ఉల్కాపాతం ఫలితంగా కూడా వచ్చి ఉండవచ్చని పేర్కొంటున్నారు. క్యూరియాసిటీ రోవర్ 2014లో రెండు మీటర్ల వెడల్పు లెబనాన్ ఉల్కను, 2023లో కాకో ఉల్కను గుర్తించింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు జెజెరో క్రేటర్‌లో ఇలాంటి లోహాలను గుర్తించాలని ఆశించారు. ఈ రాక్‌ను నాసా పరిశోధకుల బృందం గతవారంలో నిశితంగా పరిశీలించింది. రాయి ఆకారం, పరిమాణం, చుట్టుపక్కల ప్రాంతాల్లోని రాళ్లతో పోలిస్తే భిన్నంగా ఉందని పేర్కొంది. పెర్సెవరెన్స్ రోవర్ సూపర్‌క్యామ్ లేజర్, స్పెక్ట్రోమీటర్లతో చేసిన విశ్లేషణలో ఈ రాయిలో ఐరన్, నికెల్ మూలకాలు ఎక్కువ సాంద్రతతో ఉన్నట్లుగా గుర్తించారు. అంగారకుడి ఉపరితలంపై ఇలాంటి మూలకాలు చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహశకలాల కేంద్ర భాగాల్లో ఏర్పడే ఐరన్-నికెల్ ఉల్కలలో అధికంగా ఉంటాయి. ఈ క్రమంలో మరో సౌర వ్యవస్థ నుంచి మార్స్‌పైకి వచ్చి ఉండవచ్చని నాసా అంచనా వేస్తున్నది.



# సీఎం ఏం చేస్తారో చెప్పాలి

**కేటీఆర్ విచారణకు గర్నవర్ ఆమోదం స్వాగతించాల్సిన విషయం**

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌మధ్య లోపాయికారి ఒప్పందం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, నవంబర్20 :** ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ విచారణకు గవర్నర్ అనుమతించినందునా ..ఈ కేసులో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఏం చేస్తారో ఇప్పుడు చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం రావొద్దని రేవంత్ రెడ్డి కోరుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కు, రేవంత్ రెడ్డికి మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాలన నడుస్తుందన్నారు. కేసీఆర్ ను జైలుకు పంపకుండా రేవంత్ రెడ్డి కేంద్రం మీద నెపం వేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జైలుకు పంపుతామని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. వారు మాత్రం పదవులు పొందుతూ.. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ రూ.కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. హనుమంతుడిపై సినీ దర్శకుడు రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రశ్నలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా స్పందించారు. దేవుడు కరుణించి.. రాజమౌళి దేవుడిని నమ్మే విధంగా మార్చాలని కోరుకుంటున్నానని సంజయ్ అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో జక్కన్న నిండు నూరేళ్ళు బ్రతికి.. మంచిగా సక్సెస్ అవ్వాలని కోరుతున్నానని వ్యాఖ్యానించారు.

# కేటీఆర్, గోరటిపై కేసు కొట్టివేత

**హైదరాబాద్, నవంబర్ 20:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నకు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

**అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం**



**వాషింగ్టన్, నవంబర్ 20:** భారత్-అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు. తొలిదశలో కవచాన్ని ఛేదించి.. ఆ తర్వాత దశలో వార్‌హెడ్ ట్యాంక్‌ను ధ్వంసం చేస్తుంది. వీటిని అమెరికాకు చెందిన రక్షణరంగ దిగ్గజాలు రేథియాన్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు అభివృద్ధి చేశాయి. వీటి ఉత్పత్తి చాలా క్లిష్టమైన, ఖరీదైన వ్యవహారం. వీటి ధర 2 లక్షల డాలర్ల వరకూ ఉంటుందని అంచనా. రష్యాతో పోరులో ఉక్రెయిన్ ఈ క్షిపణులను విపరీతంగా వినియోగించింది. మాస్కోకు చెందిన పలు యుద్ధ ట్యాంకులను పేల్చేసింది. వీటి నుంచి తప్పించుకోవడం కోసం రష్యా తమ ట్యాంకులపై లోహపు బోన్లను అమర్చిందంటే.. వీటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మొత్తం 93 మిలియన్ డాలర్ల ఆయుధాలను విక్రయించేందుకు భారత్-అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో 45.7 మిలియన్ డాలర్ల విలువైన జావెలిన్ మిసైల్ వ్యవస్థలు, సంబంధిత హార్డ్‌వేర్‌ను అగ్రరాజ్యం అందించనుంది. దీంతోపాటు 47.1 మిలియన్ డాలర్ల విలువైన ఎక్స్‌కాలిబర్ ప్రొజెటకైల్స్, ఇతర సైనిక పరికరాలను విక్రయించనుంది. తొలివిడతలో భాగంగా జావెలిన్ ఎఫ్‌జీఎం-148 మిసైల్స్, 25 జావెలిన్ లైట్‌వెయిట్ కమాండ్ లాంఛ్ యూనిట్స్ వంటి వాటిని భారత్‌కు అందించనుంది.

# ఆయుధ వ్యాపారీ సంజయ్ భండారీ కేసు

**కాంగ్రెస్ రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జిషీట్**



**న్యూఢిల్లీ,నవంబర్ 20:** కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. బ్రిటన్‌కు చెందిన ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ కేసుతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఈ అభియోగ పత్రాన్ని ప్రత్యేక కోర్టులో సమర్పించింది. రాబర్ట్ వాద్రాపై ఇది రెండో మనీలాండరింగ్ ఛార్జిషీట్. ఈ ఏడాది జులైలో షికోపుర్ భూముల వ్యవహారంలో ఈడీ ఆయనపై ఓ అభియోగ పత్రాన్ని దాఖలు చేసిన విషయం తెలిసిందే. దిల్లీలోని ఆయుధ వ్యాపారి సంజయ్ భండారీ ప్రాంగణంపై 2016లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డిజిటల్ డేటా, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాబర్ట్ వాద్రా పేరు వెలుగుచూసిందని, లండన్‌లోని ఓ స్థిరాస్తితో వాద్రాకు సంబంధం ఉందనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే 2017 ఫిబ్రవరిలో ఈడీ 'నగదు అక్రమ చలామణి చట్టం' కింద భండారీ తదితరులపై కేసు నమోదు చేసింది. లండన్‌లోని స్థిరాస్తికి సంబంధించి భండారీతో వాద్రా సంబంధాలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా గతంలో వాద్రాను విచారించింది. ఆయన ఈ ఆరోపణలను ఖండిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా.. 2016లో ఐటీ దాడులు జరిగిన వెంటనే సంజయ్ భండారీ లండన్‌కు పారిపోయాడు. అతడి అప్పగింత అభ్యర్థనను బ్రిటన్ కోర్టు తిరస్కరించింది. దిల్లీ కోర్టు జులైలో అతడిని పరారీలో ఉన్న ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించింది.

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ సూచన
- పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



**హైదరాబాద్, నవంబర్ 20:** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని సీఎంఅన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు బిగ్ షాక్

**ఫార్ములా-కారు రేసు కేసు విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్**

- అనుమతిస్తూ జిష్టుదేవ్ ఉత్తర్వులు
- ఫార్ములా ఈ-కార్‌రేసులో కీలక పరిణామం
- త్వరలో చార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఏసీబీ
- రూ.55కోట్ల బదిలీ వ్యవహారమే కీలకం




**హైదరాబాద్, నవంబర్ 20:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమ తి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1 గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ము లా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం పురపాలక శాఖ తరఫున హెచ్ ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది.

# తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం



**తిరుమల :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# రాజమౌళి వ్యాఖ్యలు హిందువులను కించపర్చడమే

**దేవుడిపై నమ్మకం లేకపోతే ఇంట్లో మాట్లాడుకోవాలి**

**అదే దేవుడిని అడ్డం పెట్టుకుని సంపాదిస్తున్నారుగా**


**బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ ఫైర్**

**అమరావతి :** ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ ఫైర్ అయ్యారు. రాజమౌళి సినిమాలు చూసి హిందూ దేవుళ్లపై గౌరవం ఉందనుకున్నాం అని, ఆయన కామెంట్లపై హిందువులు ఇప్పుడు రగిలి పోతున్నారన్నారు. ఆంజనేయుడిపై నమ్మకం లేదనడం హిందువుల మనోభావాలు దెబ్బతీయడమే అని ధ్వజమెత్తారు. అంత పేరు, అంత డబ్బు, ప్రతిష్ట హిందూ దేవుళ్లను ఉపయోగించుకుని తెచ్చుకుంటారని విమర్శించారు. హిందూ దేవుళ్లని, సనాతన ధర్మాన్ని అవమానించే హక్కు ఎవరిచ్చారని,.. హిందూ సమాజం చులకనగా కనిపిస్తోందా అని రాజమౌళిని యామిని శర్మ ప్రశ్నించారు. గురువారం విజయవాడలో సాధినేని యామిని శర్మ మీడియాతో మాట్లాడుతూ? 'చట్ట ప్రకారంగా ఏమైనా చేసుకోవచ్చు. సంబంధం లేకుండా హిందూ దేవుళ్లను అంటే ఊరుకోం. దర్శకుడిగా రాజమౌళికి పేరు రావడానికి ఆ దేవుడే కారణం. ఏదో ఒక విధంగా రామ, కృష్ణ అనడం వల్లనే ఆ స్థాయి వచ్చింది. వ్యక్తిగత అంశాలతో హిందూ దేవుళ్లపై కామెంట్ చేస్తే ఊరుకోం అని ఘాటుగా హెచ్చరించారు. సినీ ఇండస్ట్రీలో కొంతమంది అహంకారంతో మాట్లాడితే ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని, స్పృహలో ఉండి మాట్లాడాలి. మనోభావాలు దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. సనాతన ధర్మానికి నిరూపణలు అవసరం లేదు.. వీళ్ళెవరు నిరూపించడానికి. మీరు సినిమాలు చేసుకోండి.. మీ టీజర్ల కోసమో, మీ పబ్లిసిటీ కోసమో వినియోగించుకోవడానికి దేవుడు కమర్షియల్ కాదు' అని యామిని శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబుతో రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' సినిమా టైటిల్ గ్లింప్స్ తాజాగా విడుదలైన విషయం తెలిసిందే. టైటిల్ గ్లింప్స్ విడుదల కోసం పెద్ద ఎత్తున రాజమౌళి ఓ ఈవెంట్ నిర్వహించారు. గ్లింప్స్ విడియో రిలీజ్‌కు పదే పదే సాంకేతిక ఆటంకాలు ఎదురుకావడంతో.. రాజమౌళి నిరాశ చెంది హనుమంతుడిపై కామెంట్స్ చేశారు. దేవుడి పైన తనకు పెద్దగా నమ్మకం లేదని, హనుమంతుడు తన వెనుకాల ఉండి నడిపించారని నాన్న చెప్పినపుడు వెంటనే కోపం వచ్చిందన్నారు. హనుమంతుడు ఉంటే ఇదేనా నడిపించేది అని రాజమౌళి అసహనం వ్యక్తం చేశారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# మళ్లీ తుపాన్ హెచ్చరికలు

**అప్రమత్తం అయిన ప్రభుత్వం**

**అమరావతి :** ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ గురువారం అమరావతిలో వెల్లడించింది. ఇది పశ్చిమ -వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తదుపరి 48 గంటల్లో ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అత్యవసర సహాయం కోసం.. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 42 50101 సంప్రదించాలని రైతులకు విపత్తుల నిర్వహణ సంస్థ విజ్ఞప్తి చేసింది. ఇక శుక్రవారం ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 27 నుంచి 29వ తేదీ వరకు అంటే.. గురు, శుక్రు, శనివారాల్లో.. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరి కోతల నేపథ్యంలో రైతులు ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది. అలాగే పండిన ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని స్పష్టం చేసింది.



# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం




**27 మంది మంత్రులు కూడా ప్రమాణం**

**ప్రమాణం చేయించిన గవర్నర్**

**హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు**

**పాట్నా :** బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణ స్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

## కండువా ఊపుతూ హుషారెత్తించిన మోడీ

**పాట్నా :** ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యారు. . బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉర్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు. కాగా, బిహార్‌కు పదవసారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా తదితర ఎన్డీయే పెద్దలు హాజరయ్యారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం మోదీ తన కండువాతో జనాల్ని ఉత్సాహపర్చారు. ముఖ్యమంత్రి, మంత్రుల చేత గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారాలు చేయించారు. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ (జేడీ-యూ), బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా, మరో 26 మంది మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.



# అమెరికా అభివృద్ధిలో వలసదారుల పాత్ర ఎనలేనిది



**న్యూఢిల్లీ :** అమెరికాలో సృజనాత్మకతకు వలసదారులు చోదకశక్తిగా ఉన్నారని ఆల్ఫబెట్ (గూగుల్ మాతృసంస్థ) సీఈఓ సుందర్ పిచాయ్ ప్రశంసించారు. టెక్ రంగంలో వలసదారుల పాత్ర అద్భుతమని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుదారులు హెచ్-1బీ వీసా విధానం రద్దుకు పట్టుబడుతున్న నేపథ్యంలో ఆల్ఫబెట్ సీఈఓ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా టెక్ రంగంలో వలసదారుల పాత్రపై ఆల్ఫబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ బీబీసీ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'టెక్ రంగం అభివృద్ధి చెందిన తీరును మీరు ఓసారి గమనించండి..ఇందులో వలసదారుల పాత్ర చాలా గొప్పది' అని ఆయన అన్నారు. హెచ్-1బీ వీసాలో లోపాలను సరిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రతిభావంతులను అమెరికాకు తీసుకొచ్చే విధంగా మార్పులు ఉంటాయని తాను భావిస్తున్నట్టు తెలిపారు. పైచదువుల కోసం అమెరికాకు వెళ్లిన సుందర్ పిచాయ్.. హెచ్-1బీ వీసాతోనే తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆర్థిక, సాంకేతిక రంగాల్లో అభివృద్ధికి వలసలు అవసరమని కూడా గతంలో ఓసారి స్పష్టం చేశారు. ఇక టెక్ రంగ వ్యాపారవేత్తలకు రాజకీయ ప్రాముఖ్యత పెరుగుతుండటంపై ఎదురైన ప్రశ్నలకు కూడా సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. ట్రంప్ ప్రమాణస్వీకారంలో పలువురు టెక్ రంగ నిపుణులు పాల్గొనడంపై మాట్లాడారు. 'ఏఐ సాంకేతికత ఎంతో అద్భుతమైనది. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా కూడా ఏఐకి ఎంతో ప్రాధాన్యం ఉంది. సమాజానికి ఏఐతో ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వంతో కలిసి పనిచేయాలి. సాంకేతికత దుర్వినియోగమయ్యే ముప్పుపై ప్రభుత్వంతో కలిసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆలోచించాలని ఆయన అన్నారు.

# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

**శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ**

**న్యూఢిల్లీ :** ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

# జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో కీలక పరిణామాం

**ఫైల్స్ విడుదల బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ సంతకం**

**వాషింగ్టన్ :** గతంలో అగ్రరాజ్యం అమెరికాను కుదిపేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కీలక ఫైల్స్ విడుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌ను విడుదల చేసే బిల్లుపై ట్రంప్ సంతకం చేశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ ద్వారా వెల్లడించిన ట్రంప్.. ఈ సందర్భంగా డెమొక్రాట్లపై పలు ఆరోపణలు చేశారు. 'లైంగిక నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో డెమొక్రాట్లకు ఉన్న అనుబంధాల గురించి త్వరలోనే బయటపడవచ్చు. ఎందుకంటే నేను ఆ కేసుకు సంబంధించిన బిల్లుపై సంతకం చేశానని ట్రంప్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి బాలికలు, యువతలకు జెఫ్రీ ఎప్‌స్టీన్ డబ్బు ఆశ చూపించి ఇళ్లకు రప్పించి పలు అఘాయిత్యాలకు పాల్పడేవాడని అతడిపై ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు నిజమని తేలడంతో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే 2019లో అనుమానాస్పద స్థితిలో ఎప్‌స్టీన్ మరణించాడు. ఈ సెక్స్ కుంభకోణంలో ఎప్‌స్టీన్‌తో పాటు అమెరికాకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి.తన పరపతి పెంచుకోవడం కోసం జెఫ్రీ ఏళ్ల తరబడి టీనేజ్ అమ్మాయిలను ఎరగా వేశాడు. 2002-2005 మధ్య కాలంలో మైనర్ బాలికలను, యువతులకు డబ్బు ఆశ చూపించి తన మాన్‌హట్టన్ భవనం, పామ్ బీచ్ ఎస్టేట్, ఫ్లోరిడా, న్యూయార్క్, వర్జిన్ ఐలాండ్స్, మెక్సికోల్లోని నివాసాలకు పిలిపించి అఘాయిత్యాలకు పాల్పడేవాడని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలతో 2019 జులైలో ఎప్‌స్టీన్‌ను అరెస్ట్ చేశారు. ఇక అదే ఏడాది ఆగస్టు 10న మాన్‌హట్టన్ జైలు గదిలో అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన సన్నిహితుల జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా, మాజీ అధ్యక్షులు, రాజకీయ, వ్యాపార వేత్తలు కూడా ఉన్నట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. దీంతో ఎప్‌స్టీన్‌కు సబంధించిన అన్ని అంశాలు బహిర్గతం చేయాలని ఇటీవల అమెరికా న్యాయశాఖ ఆదేశాలు ఇవ్వడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదల బిల్లును మంగళవారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురాగా.. 427-1 ఓట్లతో ఆమోదం లభించింది. తర్వాత సెనెట్‌లో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించడంతో.. తాజాగా ట్రంప్ దానిపై సంతకం చేశారు. ఇక ఈ జాబితాలో పలువురి రాజకీయ నేతలు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు, బిజినెస్ అండ్ టెక్ టైకూన్స్, సినిమా వాళ్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

శుక్రవారం 21 నవంబర్ 2025




# హౌసింగ్ లబ్ధిదారుల ఎంపిక సర్వే సత్వరమే పూర్తి చేయాలి

### అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ హౌసింగ్ అధికారులతో సమీక్ష



**అనకాపల్లి, నవంబర్ 20 (మనసులో మాట):** అనకాపల్లి నియోజకవర్గం లోని గ్రామీణ పిఎంఎవై (హౌసింగ్) లబ్ధిదారుల ఎంపిక సర్వే ఈనెలఖరు లోగా పూర్తి చేయాలని అనకాపల్లి శాసనసభ్యులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని జనసేన పార్టీ కార్యాలయం లో గురువారం హౌసింగ్ ఆదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో స్వంత స్థలం ఉండి ఇల్లు లేనివారు ఈ హౌసింగ్ పథకానికి ఎంతమంది అర్హులనే దానిపై హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే రామకృష్ణ సమీక్ష జరిపారు. అనకాపల్లి నియోజకవర్గం లోని అనకాపల్లి, కశింకోట మండలాలో పిఎంఎవై (గ్రామీణ) హౌసింగ్ లబ్ధిదారుల సర్వే సత్వరమే పూర్తి చేయలని ఆదికారులకు సూచించారు. ప్రతి గ్రామం లోను ప్రత్యేక ఆదికారులు ఈ హౌసింగ్ లబ్ధిదారుల సర్వే నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఈ సమావేశం లో హౌసింగ్ డిఇ మధురవాణి, అనకాపల్లి హౌసింగ్ ఎఇ ఫింకి, కశింకోట హౌసింగ్ ఎఇ వెలగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



### చూచుకొండ విద్యార్థి మాధవ్ కుమార్ కు ఇంజనీరింగ్ విభాగంలో

## గోల్డ్ మెడల్



**మునగపాక, నవంబర్ 20, (మనసులో మాట)** అనకాపల్లి జిల్లా, మునగపాక మండలంలో గల చూచుకొండ గ్రామానికి చెందిన చదరం మాధవ్ కుమార్ పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విగంలో ఎక్కువ మార్కులు సాధించి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చదరం రామనాయుడు,జ్యోతి, కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. చూసుకోండ గ్రామంలో పుట్టి పెరిగి ఉన్నత విద్యను అభ్యసించి ఇంజనీరింగ్ భాగంలో గోల్డ్ మెడల్ సాధించి, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతిలు తెచ్చిన మాధవ్ కుమార్ కు గ్రామస్తులు అభినందనలతో ముంచేత్తారు.

## దివ్యాంగులకు శుభవార్త

- నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు స్కూటీల మంజూరు
- జీవో నెం.10 ప్రకారం అర్హులైన దివ్యాంగుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం
- విభిన్న ప్రతిభావంతలు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత



**పాడేరు, నవంబర్ 20, ( మనసులో మాట ) :** శారీరక విభిన్న ప్రతిభావంతుల రాకపోకల సౌలభ్యం, స్వయం ప్రతిపత్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీవో యం. యస్. నెంబర్: 10 ప్రకారం జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు నియోజకవర్గానికి 10 చొప్పున మోటారు మూడు చక్రాల వాహనాలను (స్కూటీలు) మంజూరు చేయనున్నట్లు విభిన్న ప్రతిభావంతలు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత ప్రకటించారు. ఈ వాహనాల కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అర్హులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎపిడిఎఎస్.ఎపీ ఎపి.అఫ్.గౌవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు తుది గడువు నవంబర్ 25వ తేది. దరఖాస్తు చేసుకోవాలనుకునే దివ్యాంగులు ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. దరఖాస్తు తేదీ నాటికి 18 సంవత్సరాల పైబడి 45 సంవత్సరాల లోపు ఉండాలి, సదరం ధృవీకరణ పత్రం ప్రకారం కాళ్ళలో (లోయర్ లింబ్స్) వైకల్యం 70% లేదా అంతకంటే ఎక్కువ వికలత్వం కలిగి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం గరిష్టంగా మూడు లక్షలు మించకూడదు. మోటార్ వాహన చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. అభ్యర్థి పేరు మీద సొంతంగా రెండు/మూడు/నాలుగు చక్రాల మోటరైజ్డ్ వాహనం ఉండకూడదు. సహాయక పరికరం లేకుండా నడవగలిగే వ్యక్తులు ఈ పథకానికి అనర్హులు. వేతనం పొందుతూ కనీసం ఒక సంవత్సరం అనుభవం ఉన్నవారు సంబంధిత ధృవీకరణ పత్రాన్ని తప్పక జతపరచాలి. గతంలో చేసిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోబడవని, అర్హులైన అందరూ ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మకుండా, మోసపోకుండా అత్యంత జాగ్రత్త వహించాలని కోరారు.

# 2.27 లక్షల రైతులకు 150 కోట్లు అన్నదాత సుఖీభవ విడుదల



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 20:** ఈ సంవత్సరం అధికవర్షాలు నమోదు కావడం వలన జిల్లా వ్యాప్తంగా వరి పంట అధికదిగుబడి సాధించామని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అన్నారు. వేపాడ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ-పి ఏం కిసాన్ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి పాల్గొని అన్నదాత సుఖీభవ -పి ఎం కిసాన్ పథకం కింద జిల్లా లో 2.27 లక్షల రైతులకు 150 కోట్లు నిధులు విడుదల చేసారు. అంతకు ముందు ప్రధాని, ముఖ్యమంత్రి వారి ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయమని,రైతుకోసం నిరంతరం కృషి చేస్తున్నారని రైతులకు ఆర్థిక లబ్ధి చేకూరేందుకు అన్నదాత సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. వరిపంటకు ఎంత యూరియా అవసరమో అంతే వాడాలని సూచించారు. రైతులు వరి సాగులో ఎక్కువ యూరియా ఉపయోగించడం వలన దానియొక్క రసాయనిక దుష్ప్రభావం మనుషులపై పడి ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తుచేశారు. సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం, బిందు సేద్యం రైతుకు లాభదాయకమని అన్నారు. వరితో పాటు అధికలాభాలు ఇచ్చే ఇతర పంటల సాగు పై దృష్టి పెట్టాలని తద్వారా ప్రతి రైతు ఉన్నత స్థితికి చేరుకోగలరని ఆశాభావం వ్యక్తం చేసారు. ధాన్యం సేకరణ కేంద్రాన్ని ఎంఎల్ఎ కోళ్ల లలిత కుమారితో కలిసి ప్రారంభించారు. జిల్లాలో నాలుగు లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం పెట్టుకున్నట్లు వివరించారు .ఎస్ కోట శాసనసభ్యురాలు కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పి ఏం కిసాన్ పథకం రైతుకు బాసటగా నిలుస్తుందని అందుకోసం రాష్ట్రవ్యాప్తం గా రెండు విడతల్లో 6 వేల కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల గడువుకు ముందే రైతు ఖాతాలో నగదుజమ చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానిది అని అన్నారు. రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపనలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు స్థాపించుటకు ఈ రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఈకార్యక్రమం లో డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, వేపాడ పిఎసిఎస్ చైర్మన్ జి ఎస్ నాయుడు, దాసరి కమ్యూనిటీ వెల్ఫేర్ చైర్మన్ రత్నాజి, కూటమి నాయకులు, పెద్దయెత్తున రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొణతాల కృషితో..

### ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు రూ.1 కోటితో నూతన పరికరాలు

**అనకాపల్లి రూరల్ నవంబర్ 20 (మనసులో మాట)..** అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంకుకు రూ. 1కోటి ప్రభుత్వ నిధులతో నూతన పరికరాలు సమకూరాయి. ఈ విషయాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు వైద్యాలయంలో జరిగిన ఓ సమావేశంలో వెల్లడించారు. ఇప్పటివరకు రోగికి అత్యవసర సమయంలో వైద్యం అందించేందుకు ప్లాస్మా, ప్లేట్ లెట్స్ అవసరమైన వారికోసం విశాఖ కేజీహెచ్ కు సిఫార్సు చేయడం జరిగేది. కాగా ఎన్టీఆర్ వైద్యాలయంలో రక్తం నుంచి ప్లాస్మా, ప్లేట్లెట్స్, ప్యాకెట్ రెడ్ బ్లడ్ సెల్స్ (పిఆర్ బీసీ), క్రియో సెల్స్ ను వేరు చేసే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఇకపై ఈ సేవలు ప్రజలకు చేరువ కానున్నాయి. కరోనా లాంటి విపత్కర సమయంలో రోగిని కోలుకునేలా చేయడంలో ప్లాస్మా థెరపీ ప్రపంచ దేశాల్లోనే విజయవంతంగా పనిచేసింది. ఎన్నో ప్రాణాలను నిలబెట్టింది. ప్రస్తుతం అత్యవసర సమయాల్లో మధుమేహం, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధుల విషయంలో ప్రాణం మీదకు వస్తే ప్లాస్మా థెరపీ ఓ ఆశగా కనిపిస్తోంది. అలాంటి ప్లాస్మాను రక్తదాతల రక్తం సేకరణ ద్వారా వేరు చేసే పరికరాలు ఎన్టీఆర్ వైద్యాలయానికి సమకూరాయి. అలాగే ప్లేట్లెట్స్ పడిపోతే ప్రాణాలకే ప్రమాదం. శరీరంలో ప్లేట్లెట్స్ తక్కువైతే జీవితం ప్రమాదంలో పడుతుంది. ఇది చిన్న సమస్య కాదు. చిన్న గాయం నుంచి తీవ్రమైన రక్తస్రావం దాకా ఇది తీసుకెళ్తుంది. కాగా




ప్రస్తుతం మన ఆసుపత్రిలో అత్యవసర సమయంలో ప్లేట్ లెట్స్ అవసరమైన వారికి ప్లేట్లెట్ సమకూర్చడం కష్టంగా మారుతుంది. విశాఖ కేజీహెచ్ కు పంపాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. కాగా జిల్లా కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయ్ కృష్ణన్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రత్యేక చొరవతో ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు రక్తం నుంచి ప్లేట్లెట్స్ వేరు చేసే పరికరాలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇది రోగులకు ఓ రకమైన శుభవార్త. అలాగే క్రియో సెల్స్ ను కూడా వేరు చేసే పరికరాలు వస్తున్నాయి. అనకాపల్లి జిల్లాలో మొట్టమొదటిసారిగా కోటి రూపాయల వ్యయంతో ఈ పరికరాలు ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి మంజూరు కావడం విశేషం. ఇదిలా ఉండగా రక్తదానం వల్ల చాలామందిని కాపాడటమే కాదు రక్తదానం చేసిన వారికి ఆరోగ్యం అంటున్నారు వైద్యులు. రక్తదానంలో రక్తాన్ని నిల్వజేయడం సెల్స్ గా మార్చడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటున్నాయని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ఆళ్ల రామచంద్రరావు స్పష్టం చేశారు. రక్తహీనత కలిగిన వారికి, దీర్ఘకాలిక ప్రాణాంతక వ్యాధులతో బాధపడే వారికి ప్లాస్మా, ప్లేట్ లెట్స్, పిఆర్బిసి, క్రియోసెల్స్ ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. రక్తం నుంచి వీటిని వేరు చేసే ఈ నూతన పరికరాలు ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి రావడం శుభ పరిణామం అన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయ కృష్ణన్, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు ఆళ్ల రామచంద్రరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైద్యాలయంలోని బ్లడ్ బ్యాంకుకు వీరు మహర్దశ తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాసరావు, డిఎంఅండ్ హెచ్ ఓ హైమావతి, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ రమేష్, టెక్నీషియన్స్ లోకేష్, రమేష్, రాజు, గీత, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తాడి శాంతి కుమారి రామకృష్ణ, డాక్టర్ డి డి నాయుడు, గొర్లి శేఖర్, ఉల్లింగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 20:** కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో " సూపర్ 6 " పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తూ, ముఖ్యంగా అన్నదాతల సంక్షేమానికై, అభ్యున్నతకై కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో ఒకట్కైన అన్నదాత సుఖీభవ పథకం కింద రైతన్నకు ఏడాదికి రూ. 20 వేలు రూపాయలు ఇస్తామని చెప్పి మొదటి విడత కింద రూ. 3,174 కోట్లు సొమ్మును ఆగస్టులో జమచేసి, రెండో విడత కింద ఈరోజు 46,85,838 మంది అన్నదాతలకు రూ. 3,135 కోట్లను రైతుల ఖాతాలోనికి జమ చేసిందని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. "అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ " పథకం రెండో విడత నిధులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎచ్చెర్ల మండలం ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీకాకుళం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతన్న సేవలో కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఈ ఏడాదిలో రెండు విడతలకు కలిపి ప్రతి రైతన్నకు మొత్తం రూ.14000 చొప్పన రూ.6,310 కోట్లు అన్నదాతకు ఇచ్చి అలాగే మరో 6000 రూపాయలు మూడో విడత కింద అందిస్తామని చెప్పి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన కూటమి ప్రభుత్వానికి రైతులు పై గల చిత్తశుద్ధికి అన్నదాత సుఖీభవ పథకం నిదర్శనమని, అలాగే ఆధునీకర పద్ధతిలో సేంద్రియ వ్యవసాయం చేసే విధంగా రైతన్నలకు సబ్సిడీ రూపంలో వ్యవసాయానికి సంబంధించి డ్రోన్లు, ట్రాక్టర్లు, మోటార్స్, బోర్ వెల్స్ పై తదితర వాటిపై సబ్సిడీ ఇచ్చి రైతన్నల సంక్షేమం పట్ల ప్రభుత్వం చేస్తున్న కృషి హర్షనీయమని అన్నారు. చివరిగా నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగవసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 17 నెలలోనే రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణించే విధంగా రాష్ట్రాన్ని డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ, ప్రజలు సంక్షేమం పరంగా సూపర్ సిక్స్ పథకాలన్నీ సూపర్ హిట్‌గా అమలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర సహకారంతో దేశ విదేశాల నుండి పారిశ్రామిక కంపెనీల నుండి పెట్టుబడులను ఆకర్షిస్తూ లక్షల్లో యువతకి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, హెల్తీ,వెల్తీ,హ్యాపీ ఏపీ కోసం నిరంతరం శ్రమిస్తూ, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర -2047 సాకారం చేసే దిశగా కృషి చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు నడికుదిటి ఈశ్వరరావు , జనసేన పార్టీ ఇంచార్జ్ విశ్వక్సేన్, చైర్మన్ అవినాష్ , స్టేట్ డైరెక్టర్ భువనేశ్వర్ ,ఎచ్చెర్ల నియోజకవర్గం కూటమి నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, రైతులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### అకడమిక్ ఎక్సలెన్స్‌లో బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిన

## శంకర్ ఫౌండేషన్

పెందుర్తి( మనసులోమాట) నవంబరు 20బీ భారత ప్రభుత్వం గుర్తించిన నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నుండి అక్రిడిటేషన్ పొందడం ద్వారా శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇన్‌స్టిట్యూట్ విద్యా నైపుణ్యంలో ఒక మైలురాయి విజయాన్ని సాధించిందని ఆ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ కే. బంగార్రాజు ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ డిసెంబర్ 2025 నుండి డిసెంబర్ 2030 వరకు ఐదు సంవత్సరాల పాటు చెల్లుబాటులో ఉంటుందని, ఇది సంస్థ యొక్క విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందని ఆయన తెలిపారు. శంకర్ ఫౌండేషన్ 2011 నుండి డిఎన్ బి అక్రిడిటేషన్‌ను కలిగి ఉందని, ప్రతి ఐదు సంవత్సరాలకు పునరుద్ధరిస్తారని బంగార్రాజు తెలిపారు. ఈ అక్రిడిటేషన్ శంకర్ ఫౌండేషన్‌లో ప్రతి సంవత్సరం ఆప్తాల్మాలజీలో ఆరు డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ సీట్లలో ప్రవేశాలు, డిఎన్ బి అర్హతలు, ఎంఎస్ డిగ్రీకి సమానం, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య అభ్యర్థులకు జాతీయంగా గుర్తింపు పొందిన స్పెషలైజేషన్ అర్హతలున్నాయని వెల్లడించారు. శంకర్ ఫౌండేషన్‌ను అధునాతన వైద్య విద్య కోసం ఈ ప్రాంతంలోని ప్రముఖ కేంద్రాలలో ఒకటిగా నిలిచిందని నీట్ పీజీలో అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పుడు శంకర్ ఫౌండేషన్‌లో డిఎన్ బి ఆప్తాల్మాలజీని అభ్యసించవచ్చునన్నారు, ఈ విజయం పట్ల మేనేజింగ్ ట్రస్టీ కె కృష్ణ కుమార్, జిఎం కె రాధాకృష్ణన్, మెడికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పి కృష్ణ ప్రసాద్ వైద్యులు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. ఈ గుర్తింపు శంకర్ ఫౌండేషన్ యొక్క విద్యా నైపుణ్యం పట్ల నిబద్ధతను బలోపేతం చేయడమే కాకుండా, భారతదేశంలో నేత్ర వైద్య భవిష్యత్తును రూపొందించడంలో దాని పాత్రను కూడా బలోపేతం చేస్తుందని బంగార్రాజు ప్రకటనలో వెల్లడించారు.

### పట్టణంలో ఆటోమేటిక్

## టెస్టింగ్ యంత్రం ఏర్పాటు చేయాలి

### ఎన్‌సిఎపి జిల్లా కమిటీ మీటింగ్ లో కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 20 :** పట్టణాల్లో ఎన్ సి ఎ పి ప్రమాణాలకు లోబడి కాలుష్యం ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్ లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రహదారులు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేయాలని మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. విజయనగరం పట్టణంలో వాహన కాలుష్యం కొలిచేందుకు ఆటోమేటిక్ టెస్టింగ్ మెషీన్లను ఏర్పాటు చేయాలని రవాణా అధికారులకు సూచించారు. విజయనగరం పట్టణం లో ప్రమాణాలకు పైబడి కాలుష్య విలువలు గుర్తించడం జరిగిందని, కాలుష్యం తగ్గించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని అదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం లో కేటాయించిన 2.8 కోట్లు నిధులు విజయనగరం నగరపాలక సంస్థ వద్ద ఉన్నాయని వాటితో పెండిరగ్ లో ఉన్నపనులు అయిన పార్కులు అభివృద్ధి, ఎఖ్కవేల మొక్కల పంపిణీ, వివిధ రహదారుల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసంవత్సరానికి గాను మహారాజా ఆసుపత్రి నుండి రైతుబజార్ వరకు ఉన్న రహదారి విస్తరణ పనులకు రూ 1.5 కోట్లు నిధులు కమిటీ ఆమోదించింది. ఈ సమావేశం లో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ బి. సరిత, మునిసిపల్ కమీషనర్ నల్లనయ్య, డిసిఎస్ఓ మురళీనాథ్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మురళీమోహన్, డిహెచ్ఓ చిట్టిబాబు , ఏంవిఐ దుర్గాప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేటలోని పేరుకుపోయిన చెత్తకు మోక్షం



**మునగపాక, నవంబర్ 20, (మనసులో మాట)...** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామంలో స్మశానం వద్ద ఉన్న భారీగా ఉన్న చెత్తను సర్పంచ్ బీశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు ఆధ్వర్యంలోమరియు పాలకవర్గం డిపిఓ , ఎంపీడీవో ఆదేశాలు మేరకు తిమ్మరాజుపేట నుండి చెత్తను కాపుల ఉప్పాడకు పంచాయతీ నిధులనుంచి తరలించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు,ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్ పర్యవేక్షణలో జరిగింది. వార్డు సభ్యులు కె. జగన్మోహన్రావు,యస్. గౌరీశ్వరరావు, ఎం.కన్నబాబు జనసేన నాయకుడు డి. భాస్కరరావు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



జోగంపేట లో విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ

## రోడ్డు పైన బీర్ బాటిళ్ళు

విద్యార్థులకు ఇబ్బందులు

**గొలుగొండ, నవంబర్ 20,(మనసులో మాట):** పాత జోగంపేట నుంచి జోగంపేట హైస్కూల్‌కు వెళ్లే సిమెంట్ రోడ్డుపై మందుబాబులు మద్యం సేవించి బీరు బాటిల్స్‌ను పగలగొట్టి అక్కడికక్కడే పడేస్తున్నారు. ఈ మార్గంలో ప్రతిరోజూ అనేక మంది విద్యార్థులు రోజు నడుస్తుంటారు. రోడ్డంతా పగిలిన గాజు ముక్కలతో నిండి ఉండటంతో పలువురు గాయపడుతున్నారు. పిల్లలు, పాదచారులు గాయపడే ప్రమాదం నెలకొంది. స్థానికులు పలుమార్లు మందుబాబుల ఆగడాలను అరికట్టాలని కోరుకుంటున్నా ఫలితం లేదు. సంబంధిత అధికారులు, పోలీసు విభాగం వెంటనే చర్యలు తీసుకుని ఈ చర్యలను నిరోధించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వెంకటాపురంలో రోజుకు వేయి మంది,
30 రోజుల పాటు

## అన్న సమారాధన అద్భుతం

గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ పర్యవేక్షణలో



**మునగపాక, నవంబర్ 20, మనసులో మాట..** మునగపాక మండలం వెంకటాపురం గ్రామంలో కార్తీక మాసం 30 రోజులు రోజుకు 1000 మంది చొప్పున ప్రతిరోజు నిత్య అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే, అందులో భాగంగా నేడు ముగింపు రోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫార్మాసిటీ రక్షిత కంపెనీ ఎండి చందన ఆంజనేయ పట్టాభి రామేశ్వరరావు మాట్లాడుతూ నెల రోజులు పాటు, రోజుకు 1000 మంది చొప్పున అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిటీ రక్షిత్ కంపెనీ ఎండి చందన ఆంజనేయ పట్టాభి రామేశ్వరరావు, మరియు డైరెక్టర్ పాపయ్య దొర, గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, రాష్ట్ర విఆర్ఓ సంఘం నాయకులు బొమ్మరెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బొమ్మరెడ్డిపల్లి సాయి వజ్రం, పాల సంఘం అధ్యక్షుడు సుందరపు వెంకట కాసుల బాబు, బుద్ధరాజు మాధవ వర్మ ,గనిరెడ్డి శ్రీనివాసరావు పండూరి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో కశింకోట లో బాలల దినోత్సవం



**కశింకోట, నవంబర్ 20 (మనసులో మాట)..** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. మ్యూజికల్ చైర్ మరియు స్పూన్ బాల్ సీనియర్ విభాగం మరియు జూనియర్ విభాగం లలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు కూడా ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి డి.డి. వరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు ఎం. తారక,ప్రజా నాయకుడు దాకారపు శ్రీనివాసరావు, మరియు టి ఈశ్వరరావు టి నూకరత్నం, ఉపాధ్యాయురాలు తులసి ప్రసంగించారు. పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## తగరంపూడి గ్రామంలో కొణతాల విస్తృత పర్యటన





**అనకాపల్లి రూరల్ నవంబర్ 20 (మనసులో మాట)..** మండలం లోని తగరంపూడి గ్రామ పంచాయతీ జాతీయ ఉత్తమ పంచాయతీగా ఎంపికైన సందర్భంగా కోటి రూపాయలు నిధులు మంజూరైన సందర్భంలో ఇక్కడ నాయకులు.. అధికారులు సరైన మార్గంలో సద్వినియోగ పరచడంలో విఫలమైన కారణంగా స్థానిక తగరంపూడి ప్రజలు, పాలకవర్గం నాయకులు వినతి మేరకు మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తగరంపూడి గ్రామాన్ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, పంచాయతీ ఆఫీస్, అంగన్వాడి కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, గ్రామంలో రోడ్లు, శారద నది గట్లు మొత్తం విస్తృతంగా పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . గ్రామంలో పాడుబడిన బిల్డింగ్లో అంగన్వాడి పిల్లలు క్లాసులు జరగడం చూసి నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడి అధికారులను నాయకులతో సమీక్ష జరిపి నిధులను సద్వినియోగపరిచే విధంగా ఆదేశాలు ఇచ్చారు. గ్రామంలో వీధి దీపాలకు సోలార్ విద్యుత్తు వీధి ధీపాలు ఏర్పాట్లు చేయాలని అధికారులును ఆదేశించారు అలాగే తగరంపూడి గ్రామ ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను విని, సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సందీప్. గ్రామ సర్పంచ్ యాదగిరి అప్పారావు మాజీ జడ్పిటిసి భరత్ బాబు, పంచాయతీరాజ్ డిఇ వేణుగోపాల్ , ప్రాజెక్టర్ డి ఈ శక్తి కుమారి అనకాపల్లి తాసిల్దార్ ఆనంద్ , ఎంపీడీవో ఆశాజ్యోతి, జనసేన నాయకులు తుంపాల్ ఎంపీటీసీ చదర నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కర్రి వెంకట సన్యాసినాయుడు బాబి గంగుపాం జగదీష్, బంటు రవి ఇరిగేషన్ రూప, ఎనర్జీఎస్ సుప్రియ, వెలుగు కొండమ్మ , ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారి హిమబిందు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎస్సీ సెల్ మండల కమిటీని సత్కరించిన శ్రీనివాసరావు



**కశింకోట, నవంబర్ 20 మనసులో మాట :** టీడీపీ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీని మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలు నూతన కమిటీ అధ్యక్షుడు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వేటి నాగరాజు కృషి చేయాలన్నారు.సబ్సిడీ రుణాలు నిరుద్యోగులకు అవకాశం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వేటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, మండల టీడీపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావులు సూచనలు, సలహాలు పాటిస్తూ టీడీపీ పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ కమిటీ కృషి చేయడం జరుగుతుందన్నారు. కమిటీ అధ్యక్షుడు అవకాశం కల్పించిన పీలా గోవింద సత్యనారాయణ, గొంతిన శ్రీనివాసరావులకు నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ముప్పిడి అప్పారావు, జిల్లా సెక్రెటరీ తెలుగుదేశం పార్టీ కొల్లి చిన్న అప్పారావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తెరపల్లి శ్రీను,నియోజకవర్గ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిల్లి ఆనంద్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెవ్వేటి అప్పలరాజు, నేతాల చిన్న బాబు, పిల్లి సుందర రావు, గొండి పోతురాజు, పిల్లి శ్రీను, అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, టిడిపి నాయకులు నయనం శెట్టి రమణారావు తదితరులు ఉన్నారు.

రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన


## డ్రగ్స్ వ్యతిరేక సైకిల్ ర్యాలీకి సబ్బవరం లో సంఘీభావం




**సబ్బవరం, నవంబర్ 20, ( మనసులో మాట ) :** రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు పోలీసులు చేపట్టిన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సైకిల్ ర్యాలీకి సబ్బవరం పోలీసులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన" ఫెడరల్ ఫర్ డ్రగ్ ఫ్రీ ఫీచర్ " సైకిల్ ర్యాలీని పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన "డ్రగ్స్ నిర్మూలనఅవగాహన సదస్సు"లో డీఎస్పీ తో పాటు, సబ్బవరం తాసిల్దార్ బి .చిన్నికృష్ణ, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామచంద్రరావు, సబ్బవరం సర్పంచి దేడ్డం ప్రసాదరావు, ఎంపీడీవో బి పద్మజ, ఎంఈఓ రవీంద్రబాబు, బ్రహ్మకుమారి బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు మాట్లాడారు. పరవాడ డి.ఎస్.పి విష్ణు స్వరూప్ మీడియాతో మాట్లాడుతూ, గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పోలీస్ శాఖ పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు చేపట్టిన సైకిల్ ర్యాలీకి సంఘీభావం తెలిపేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థి దశ నుంచి యువత వరకు చెడు వ్యసనాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు తెర లేపుతున్నారని అభిప్రాయపడ్డారు. అందుకోసం పోలీస్ శాఖ చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, మార్గమధ్యంలో విద్యార్థులకు యువతకు చైతన్యం కలిగించేందుకు ఇలాంటి సంఘీభావ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని డిఎస్పి ప్రకటించారు.

## మాక్అసెంబ్లీకి ఎంపిక కాబడిన విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే సుందరపు





**మునగపాక, నవంబర్ 20, (మనసులో మాట)..** అమరావతిలో ఈ నెల 26న జరిగే కు మాక్ అసెంబ్లీకి ఎంపిక కాబడిన జడ్పీహెచ్ఎస్ గణపర్తి పాఠశాల విద్యార్థి నందరాపు జస్వంత్ ని అచ్చుతపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ అభినందించారు. ఈ నెల నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యాశాఖ విధాన రూపకల్పన మరియు అసెంబ్లీ పనితీరులో ప్రత్యక్ష అనుభవాన్ని అందించడానికి పోటీలను మరియు వినూత్న రాష్ట్రస్థాయి విద్యార్థుల సభను స్టూడెంట్ అసెంబ్లీనిర్వహించాలని ప్రతిపాదిస్తుంది . దీనిలో భాగంగా విద్యార్థుల్లో రాజకీయ విలువలను ప్రోత్సహించడం పౌరుసత్వం, ప్రజాస్వామ్యం మరియు పరిపాలన గురించి అవగాహన కల్పించడం, శాసనసభలో ప్రత్యక్షంగా పనిచేసే అనుభవాన్ని అందించడానికి నాయకత్వం చర్చమరియు విమర్శనాత్మక ఆలోచనవంటి 21వ శతాబ్దపు పౌరుసత్వ నైపుణ్యాలను, అభివృద్ధి చేయడానికి పాఠశాల స్థాయి, మండల స్థాయి మరియు నియోజకవర్గ స్థాయిలో వివిధ రకాలైనటువంటి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మా పాఠశాలవిద్యార్థి జడ్పీహెచ్ గణపర్తి పాఠశాల విద్యార్థి నందారపు జస్వంత్ పదవరాష్ట్రస్థాయి స్టూడెంట్ అసెంబ్లీలో పాల్గొనుటకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రోజా రమణి ఇతర సిబ్బంది మరియు గణపర్తి గ్రామ నాయకులు, కాళ్ల చంద్రమోహన్, మారిశెట్టి వెంకట రమణ, కర్రి వెంకు నాయుడు, కాండ్రేగుల వెంకటరావు గార్లు పాల్గొన్నారు.

## మునగపాక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో ముగిసిన వారోత్సవాలు




**మునగపాక, నవంబర్ 20, (మనసులో మాట)..** మండల కేంద్రం మునగపాక శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన డిబేట్, డ్రాయింగ్ పోటీలు విద్యాపరమైన పలు కాంపిటీషన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముగింపు రోజు గురువారం మండల విద్యాశాఖ అధికారి బి శివ నాయుడు, మునగపాక ఎస్ ఐ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాల్యం నుండే చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రంథాలయంలో విజ్ఞానాన్ని పెంచే ఎన్నో పుస్తకాలు ఉంటాయని వాటిని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పిల్లలకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఆటల పోటీలను, వివిధ కాంపిటీషన్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. శాఖ గ్రంథాలయ అధికారి డి వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు పెంటకోట తులసి రామ జోగారావు, ఎంపీయుపి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సహాయ ఉపాధ్యాయులు ఎంవై రాము, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎంవి సురప్పారావు, సీఆర్పీ బీ కృష్ణ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




వీఆర్ఏ ల సమస్యల పరిష్కరించాలంటూ

## సీఐటీయూ ధర్నా

**గొలుగొండ,నవంబర్20,(మనసులో మాట):** విలేజ్ రేవిన్యూ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గొలుగొండ మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20,000 మంది వీఆర్ఏలు రెవెన్యూ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి కనీస వేతనాలు కూడా అందడం లేదన్నారు. గతంలో ఇచ్చిన డీఏ (మెరుగైన భత్యం)ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం వల్ల వీఆర్ఏలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న నామినీ వీఆర్ఏలను ఇప్పటికీ శాశ్వతం చేయకపోవడం అన్యాయమన్నారు. అదనపు, అనవసర విధుల నుంచి వీఆర్ఏలను మినహాయించాలని, అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర, డివిజన్ ప్రెసిడెంట్ వి. రమణ, మండల కార్యదర్శి జి. లక్ష్మణ్, మండల ప్రెసిడెంట్ వి. నూకరాజు, జ్యోతి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**మునగపాక, నవంబర్ 20, (మనసులో మాట)..** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమము గురువారం ఘనంగా నిర్వహించడమైనది. పాఠశాల విద్యార్ధులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమములో స్థానిక ఉన్నత , ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు , గ్రామ మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వర రావు మాజీ మాజీ ఎంపీటీసీ సభ్యులు మారిసెట్టి వెంకటరమణ , జనసేన మండలపార్టీ ప్రధాన కార్యదర్శికాళ్ళ చంద్ర మోహన్ మరియు గ్రామ పెద్దలు ఆదినారాయణ తదితరులు పోల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ చేసిన పత్రాలను చిక్కాలకు అందించిన వైసిపి నాయకులు



**పాయకరావుపేట నవంబర్ 20 మనసులో మాట..** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణలో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజవరం గ్రామం లో యజ్జల సత్యనారాయణ అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ చేసిన పత్రాలను వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావుకి అందించారు. ఈ కార్యక్రమంలో కాకడ కృష్ణ,చోడిపిల్లి అన్నవరం,వంకా రమణ,గోసల నూకరాజు ముత్తి తాతారావు,బర్రే త్రినాధ్,వంకా గోపి, వంకా శ్రీను,సూరాడ రాజు,వైసీపీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం టీ టైం వెనుక గిరిజనేతరుడి పనులపై

## రెవెన్యూ శాఖ అడ్డుకట్టు

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు



**హుకుంపేట నవంబర్ 20 (మనుసు లో మాట)..** మండల కేంద్రంలో నిబంధనలు ఉల్లంఘిస్తూ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ శాఖ ధీటుగా స్పందించింది. స్థానికంగా టీ టైం వెనుక భాగంలో వహీద్ అనే గిరిజనేతరుడు అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని పత్రికల్లో వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ అంశంపై హుకుంపేట తహసీల్దార్ శ్రీనివాస్ వెంటనే చర్యలకు దిగారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు వీఆర్వోతో పాటు రెవెన్యూ సిబ్బంది బృందం గురువారం అక్రమ నిర్మాణం చేపడుతున్న స్థలానికి చేరుకుని జరుగుతున్న నిర్మాణాన్ని పరిశీలించింది. గిరిజన ప్రాంతానికి సంబంధించిన పేసా నిబంధనలు, భూ చట్టాలు స్పష్టంగా అతిక్రమించబడుతున్నట్లు తేలడంతో అధికారులు అక్కడికక్కడే నిర్మాణ పనులను నిలిపివేశారు. అదేవిధంగా, ఆ ప్రాంతంలో "ఇది అక్రమ నిర్మాణం – నిబంధనలకు విరుద్ధం" అని స్పష్టంగా పేర్కొన్న హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు అనుమతులు లేకుండా కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నది రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. ఇటువంటి అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తామని అధికారులు తెలిపారు.



## దొంగతనం కేసుల్లో ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్న పోలీసులు

**హుకుంపేట నవంబర్ 20 (మనసు లో మాట)** మండలం, శోభకోట గ్రామానికి చెందిన లకే రవణమ్మ (74), ST భగత, తన మనవరాలిని తీసుకురావడానికి ఇంటి వద్ద ఉన్న వీధి చివరకు వెళ్లిన సమయంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన కాకరి రాంబాబు (35) రవణమ్మను బలవంతంగా తన ఇంటి లోపలికి తీసుకువెళ్లి ఆమె ధరించిన బంగారు ముక్కు పుడకను దొంగలించడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించగా, రాంబాబు కోపంతో స్టీల్ గ్లాస్ మరియు గరిటెతో ఆమె ముఖం, తలపై దాడి చేసి, బంగారు పుడకను దొంగలించి పరారయ్యాడు.

గాయపడిన రవణమ్మను కుటుంబ సభ్యులు పాడేరు ఆసుపత్రికి తరలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు హుకుంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, తేది 03.12.2024న ముద్దాయి రాంబాబును అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. కేసు విచారణ అనంతరం న్యాయమూర్తి, జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు, తేది 19.11.2025న ముద్దాయికి రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 2,000 జరిమానా విధించారు. భాదితురాలి తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు సమర్థవంతంగా వినిపించగా, పోలీసులు శక్తివంతమైన సాక్ష్యాలతో నేరం రుజువు చేశారు. ఈ సందర్భంగా సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతూ భాదితురాలు రవణమ్మపై జరిగిన దారుణ దాడిని పోలీసులు అత్యంత గంభీరంగా పరిగణించారు. ఫిర్యాదు వచ్చిన వెంటనే ముద్దాయిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకొని . కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, కోర్టులో బలమైన సాక్ష్యాలు సమర్పించడంతో ముద్దాయి శిక్షించబడేలా విధంగా చర్యలు చెప్పడం జరిగింది అన్నారు. గిరిజన ప్రాంతాల్లో వృద్ధులు, మహిళలపై దాడులు, దోపిడీలు జరిగే ఏ ఘటననైనా ఉపేక్షించేది లేదు. భాదితురాలికి న్యాయం జరిగిందన్న విషయం మాకు సంతోషం" అని తెలిపారు.

## విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు



**చోడవరం, నవంబర్ 20( మనసులో మాట ):** మధ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ సేవా పథకం మూడు యూనిట్లు, గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న విధ్యార్థులను ఉద్దేశించి ఆయనతోపాటు వైస్ ప్రిన్సిపాల్ ఐవివి సత్యవతి మాట్లాడారు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు నగదు పారితోషికం అందచేశారు .ఆయా సబ్జెక్టుల వారీగా ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ పివోలు డి.మాల్యాద్రి ,జ్యోతి,వి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు . అలాగే కోఆపరేటివ్ కాలనీలో శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుక ఘనంగా నిర్వహించారు . మండల విధ్యాధికారులు పాండురంగారావు , కె.సింహాచలం, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రామిరెడ్డి తదితరులు గ్రంథాలయ అధికారిణి ఎం.ఎస్.ఎల్. జోగేశ్వరి నేతృత్వంలో కార్యక్రమంలో పాల్గొన్నారు . విధ్యార్థులుకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేత విధ్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పలువురు వక్తలు పలు అంశాలపై ప్రసంగాలు చేసారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన పరవాడ పోలీసు అధికారులు




**పరవాడ నవంబర్ 20, (మనసులో మాట)..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ, లో వివిధ ఫార్మా కంపెనీల సేఫ్టీ ఆఫీసర్స్‌కు సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పరవాడ డి ఎస్పి విష్ణు స్వరూప్ పాల్గొని తాజా సైబర్ మోసాలపై వివరణాత్మకంగా వివరించారు. డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఫేక్ ఏపీకే ఫైల్స్, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్, వర్క్ ఫ్రం హోమ్ పేరిట జరిగే మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరియొక అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు పాల్గొని, పరిశ్రమల ఉద్యోగులు సైబర్ మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 1930 హెల్ప్‌లైన్ ప్రాధాన్యత వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. సుమారు 70 మంది సేఫ్టీ ఆఫీసర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రయోజనం పొందారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## వైసిపి యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ..


**అనకాపల్లి రూరల్, నవంబర్ 20 మనసులో మాట..**



**అనకాపల్లి రూరల్, నవంబర్ 20 మనసులో మాట..** పట్టణంలోని పూడిమడక రోడ్డు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గురువారం ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైయస్సార్సీపి అనకాపల్లి నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, వైసిపి కేంద్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి, వైసిపి పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త భరత్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీపరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానాన్ని ప్రజలంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధిష్టానం ఇచ్చిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వద్దని ప్రభుత్వమే వాటిని నిర్వహించాలని కోరుతూ ప్రజలు తమ సంపూర్ణ మద్దతును సంతకాల రూపంలో తెలియజేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగు రీతిలో బుద్ధి చెబుతారని తెలిపారు. కాగా వైయస్సార్సీపి అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే సీఎం చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పేదలకు ఉచిత వైద్యం అందకుండా కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. వైసిపి కేంద్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తీసుకొస్తే వాటిని ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించటం అత్యంత దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, శ్రీ నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, జీవీఎంసీ 80వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ కేఎం నాయుడు, వైయస్సార్సీపి పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వేగి త్రినాథ్, వైసిపి , కశింకోట యువజన విభాగం అధ్యక్షుడు నీటిపల్లి దివాకర్, వైసీపీ అనకాపల్లి మండల శాఖ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైసీపీ నాయకులు కడిమిశెట్టి సతీష్, కోన ఉమ, ఉగ్గిన అప్పారావు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ఎల జాబ్‌చార్ట్ పక్కాగా అమలు చేయాలి

- సీఐటీయూ హుకుంపేట మండల కమిటీ
- తహసీల్దార్ కి మెమొరణ సమర్పిస్తున్న తలారిల యూనియన్,సీఐటీయూ నేతలు
- ఇతర డ్యూటీలు రద్దు చేయాలని, అర్హులైన విఆర్ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్



**హుకుంపేట నవంబర్ 20 (మనసులో మాట)..** మండల గ్రామసేవకుల సమస్యల పరిష్కారం కోరుతూ విఆర్ఎలు (గ్రామసేవకులు) స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ఒకరోజు ధర్నా నిర్వహించారు. సీఐటీయూ అనుబంధ గ్రామసేవకుల సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా జరిగింది అని సంఘ మండల అధ్యక్షుడు తలారి రాంబాబు, గౌరవాధ్యక్షుడు ముట్టెంగి మోహన్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శులు టి. కృష్ణరావు, వి. లక్ష్మణరావు హాజరై ఐక్యత ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ విఆర్ఎల జాబ్‌చార్ట్‌ను పక్కాగా అమలు చేయాలని విఆర్ఎలను ఇతర విభాగాల పనులకు పంపించే పద్ధతిని తక్షణమే రద్దు చేయాలని,చాలీచాలని వేతనాలతో విఆర్ఎలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున పే స్కేలు అమలు చేసి వెంటనే వేతనాలు చెల్లించాలని,అర్హులైన విఆర్ఎలకు విఆర్వో, రికార్డు అసిస్టెంట్, అటెండర్, నైట్ వాచ్‌మన్ పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామసేవకుల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే తీవ్రమైన ఉద్యమాలు తప్పవని వారు హెచ్చరించారు. తరువాత గ్రామసేవకుల సమస్యలపై మెమొరాండాన్ని తహసీల్దార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘ నాయకులు కే. స్వరూప, జె. శివ, కే. వరూధిని, ఎస్. లక్ష్మి, ఆర్. ధనలక్ష్మి, ఎస్. సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## మా పాఠశాలలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలి..



పెదబయలు నవంబర్ మనసులో మాట : అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గులేలు పంచాయతీ జంగం పుట్టు గ్రామం లోగల ఎంపీపీ పాఠశాలలో సుమారు 40 మంది పిల్లలు ఉన్నప్పటికీ పాఠశాలకు విధులు నిర్వహిస్తున్నటువంటి ఉపాధ్యాయురాలు మెడికల్ లీవ్ తీసుకొని 20 రోజులు కావస్తున్న మరొక్క ఉపాధ్యాయులను నియమించకపోవడం పై మరియు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు దాటుతున్న పాఠశాల భవనం లేకపోవడం చాలా దారుణమని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బుడిదే మాధవరావు డిమాండ్ చేశారు. పాఠశాలకు ఉపాధ్యాయులు రాకపోవడంతో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని అలాగే పాఠశాల భవనం లేకపోవడంతో గ్రామస్తులు అందరు కలిసి రేకుల షెడ్డు కట్టి పిల్లలకు పాఠాలు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమస్యకై గ్రామస్తులు అనేకసార్లు అధికారులకు తెలియపరచినప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయాన్ని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు మాట్లాడుతూ జంగం పుట్టు ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయురాలు రాకపోవడంతో పిల్లలు రోజుకు బడికి వచ్చి ఉపాధ్యాయులు లేకపోవడంతో పిల్లలు మరల వారి గ్రామాలకు వెళ్లిపోవడం జరుగుతుందని పిల్లలు ప్రధానంగా సెంగావలస, కప్పలగుంది, డోమలొడ్డు, బురుగువీధి గ్రామాల నుండి వస్తున్నారు . వీరు మరల పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు లేకపోవడంతో తిరిగి వారి గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు మార్గంలో వెళ్ళటం జరుగుతుందని ఆ మార్గంలో వాహనాలు ఎక్కువ తిరుగుతుందని ఆ క్రమంలో పిల్లలకు ఆటంకం కలిగే పరిస్థితులు కూడా ఉందని తెలియజేశారు. అదేవిధంగా గిన్నెలకోట పంచాయతీ లండూలు జిపిఎస్ పాఠశాలకు కొత్త ఉపాధ్యాయులను నియమించి సుమారుగా రెండు నెలలు దాటుతున్న ఉపాధ్యాయులు పాఠశాలకు ఇప్పటిదాకా రాకపోవడంపై జిల్లా అధికారులకు మండల అధికారులకు తెలియపరిచినప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని దీనికి గల కారణాలు ఏమిటని? గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులను, భవనంను మరియు లండూలు జిపిఎస్ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలని అనుకుంటే ఈ సమస్యకై విద్యాశాఖ మంత్రి దగ్గర మరియు నేషనల్ ఎస్టీ కమిషన్ వరకు తీసుకెళ్లడం జరుగుతుందని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మాధవరావు, చంటిబాబు, లింగమూర్తి, నాగర్జున్, శివాజీ, మరియు గ్రామస్తులు మత్య రాజు, రాజన్న, పడాల్, సత్య రావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం-పల్లా



**గాజువాక (మనసులోమాట)నవంబర్ 20..** పెదగంట్యాడ మండలం తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయల చొప్పున గాజువాకలో మొత్తం 493 మందికి 34,54,00 రూపాయల చెక్కు అందజేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ,బిజెపి ఇంచార్జి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు , డిసిసిబి చైర్మన్ కోన తాతారావు , స్థానిక కార్పొరేటర్ పులి లక్ష్మీ బాయ్ తదితరులు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు. రాష్ట్రంలో 47 లక్షల మంది రైతులకు 3135 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 6 వేలు కాగా, మిగిలిన-4 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్నామని అన్నారు. బిజేపి తరపున నరసింగరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 2019 ఫిబ్రవరి 24వ తేదీన యుపిలో పియం కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 6 వేల రూపాయల చొప్పున కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మధ్యాహ్నం కోయంబత్తూరులో 18 వేల కోట్ల రూపాయలు 9 కోట్ల మంది రైతుల ఖాతాల్లో నేరుగా బటన్ నొక్కి జమ చేశారని తెలిపారు. ఆయొక్క కార్యక్రమాన్ని లైవ్ లో వీక్షించామని తెలిపారు. పియం కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు అవసరమైన రుణాలను బ్యాంకు ద్వారా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. ఎరువులు పనిముట్లు యంత్రాలు ట్రాక్టర్లు కొనుగోలు చేసి దపదపాలుగా రుణం తిరిగి తీర్చుకునే సదుపాయం ప్రధాని మోదీ కల్పించారని అన్నారు.కార్యక్రమంలో పెదగంట్యాడ మండలం తహసీల్దార్ అమల,వ్యవసాయ శాఖ అధికారులు,నాయకులు పులి రమణారెడ్డి, ములకలపల్లి ప్రకాష్, వరలక్ష్మి, అనిత,పెంటారావు,పెంటిరాజు,వంశీ,పరదేశి తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

కోటవురట్ల గ్రంథాలయంలో వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు గురువారం వైభవంగా ముగిసాయి. వారోత్సవాల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి వివిధ అంశాలపై వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే ఆటలు, పాటలు, చిత్రలేఖనం క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో 33 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి జడ్పిటిసి ఉమాదేవి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డిమాండ్ మేరకు అవసరమైన పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## 75వార్డు లో వైయస్సార్ పార్టీ కోటి సంతకాల సేకరణ



**గాజువాక (మనసులో మాట)నవంబర్ 20..** 75 వ వార్డు ధర్మాల వీధి వద్ద 75వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ రద్దు చేయాలని కోటి సంతకాల సేకరణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీలో కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం ప్రజల తాలూకు ఆలోచనలు అలాగే దళిత బడుగు బలహీన వర్గాల ఆలోచనలు పరిగణలో తీసుకొని ప్రభుత్వ ఆధీనంలో మెడికల్ కాలేజీలు కొనసాగే విధంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు సహకరించాలి గత ప్రభుత్వ 17 కాలేజీల్ని ఈ రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది అందులో 5 కాలేజీలు పూర్తి అవ్వగా మిగతా కాలేజీలు పూర్తిగా సమయంలో కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రభుత్వ కాలేజీ అన్నీ కూడా ప్రైవేటీకరణ చేయడమైన దుర్మార్గ చర్యని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా ఇచ్చిన హామీల నెరవేర్చకుండా అబద్ధపు ఆ వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారు యొక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగే విధంగా రాష్ట్ర ప్రజల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో 75వ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొందేశ శ్రీనివాస్ రెడ్డి, (బుజ్జి), మారేడుపూడి పరదేశి, గొందేసి మహేశ్వర్ రెడ్డి, గొందేశ వెంకటరమణారెడ్డి, నక్క వెంకటరమణ,గొందేసి పైడిరెడ్డి, ధర్మాల ఎల్లయ్య రెడ్డి, గొందేసి సుమన్ రెడ్డి,ములకలపల్లి వెంకటేష్, పెట్టా రెడ్డి, గేదల మధుసూదన్ రెడ్డి, గొందేసి అప్పలరెడ్డి ,వంశి, గొందేసి అప్పల రెడ్డి,పాల్గొన్నారు

## సాగునీటి కాలువలను ఆక్రమించే వ్యక్తులపై చర్యలు చేపట్టాలి

### మునగపాక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మలాడ గ్రామస్తులు




**మునగపాక, నవంబర్ 20, మనసులో మాట..** మండలంలో ఉమ్మలాడ గ్రామంలో ఉన్న నాగులపల్లి అగ్రహారం సాగునీటి కాలువను కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ స్వార్థం కోసం కాలువను కప్పేసి రహదారి ఏర్పాటు చేసుకుంటున్నారని, తక్షణమే మట్టితో కప్పేసిన కాలువను పూడికనుతొలగించి సాగునీటికి ఇబ్బందులు లేకుండా సహకారం అందించాలని ఉమ్మలాడ గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ కు వినతిపత్రం అందజేశారు. కాలువను కప్పేయడం వల్ల నాగులపల్లి ఆయు కట్టు రైతులకు, రైతులకు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని అధికారులు తక్షణమే స్పందించి కాలును కప్పేసిన రియల్ ఎస్టేట్ చేస్తున్న వ్యక్తులపై చర్యలు చేపట్టాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మలాడ ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, ఎంవిఏ నాయుడు, కే వెంకటేష్, కే రాజు, ఎం వినోద్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గ శిర మాస ఉత్సవాలు



**యలమంచిలి నవంబర్ 21 మనసులో మాట...** యలమంచిలి పట్టణం ధర్మవరంలో వెలసిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి మార్గ శిర మాస ఉత్సవాలు ఈ నెల 21వ తేదీ నుండి డిసెంబర్ 19 వరకు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొరారు సాంబశివరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గశిర మాసం ఉత్సవాల్లో భాగంగా ప్రతి గురువారం ప్రత్యేక పూజలు జరుగుతాయని అన్నారు. మూడవ శుక్రవారం వెయ్యి మంది స్త్రీలతో కుంకుమార్చన, 4వ శుక్రవారం లక్ష పుష్పాలతో పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి భద్రత ఏర్పాట్లు చేసి ఆలయ కమిటీ వారు భక్తులకు ఎప్పుడు అందుబాటులో ఉండే విధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోరారు కొండబాబు, మడగల సత్యనారాయణ, కోరారు గోవిందు, పిల్లా రాము, టీవీస్ నాగేశ్వరరావు, ఎబి ఎల్ రాజు, జి. మురళి, కోరారు శ్రీను, కోరారు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



### నేడు చీడికాడ అప్పలరాజు పురం విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గ్రామాలకు

# విద్యుత్తు సరఫరా నిలిపివేత

### డి ఇ ఏవిఎన్ అప్పారావు

**చీడికాడ, నవంబర్20 (మనసులో మాట)..** మండలంలో అప్పలరాజపురం చీడికాడ విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో గ్రామాలకు మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు డిఇ ఏవిఎన్ అప్పారావు తెలిపారు ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ చీడి కాడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి తరువోలు అర్జునగిరి చుక్కపల్లి చెట్టుపల్లి పెదగోగాడ జైత వరం బి సింగవరం బయలు పూడి దిబ్బపాలెం అప్పలరాజు పురం సబ్ స్టేషన్ పరిధిలో అప్పలరాజు పురం ఖండివరం ఎల్బీ పట్నం విబి పేట కోణం సిరిజాం మంచాల గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

### రైతు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ

# చైర్మన్ కు స్థానమేదీ?

### ప్రశ్నించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**చోడవరం , నవంబర్ 20(మనసులో మాట ):** రైతులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందించే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ కు స్థానం ఎక్కడ అంటూ అల్లం మాధవి రామప్పారావు అధికారులను ప్రశ్నించారు . ఈ మేరకు గురువారం ఇక్కడ విలేకరులకు ప్రకటన విడుదల చేశారు . నియోజకవర్గ స్థాయిలో బుధవారం రోలుగుంట మండల కేంద్రంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించినట్లు తెలిపారు. అయితే నియోజకవర్గ స్థాయి రైతు సంబంధిత మార్కెట్ కమిటీ చైర్మన్ గా అధికారిక పదవిలో ఉన్న తనకు సభలో స్థానం మాట దేవుడెరుగు కనీసం ఈ కార్యక్రమంలో పాల్గనవలసిందిగా అధికారుల నుంచి తనకు కనీస ఆహ్వానం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనుకుంటున్నారో లేక గత ప్రభుత్వం లో ఉన్నామనుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. రైతుల కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాను పాల్గొనాల్సి ఉందా? లేదా? అన్న విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని కోరారు. అధికారులు తమ మొద్దు నిద్ర నుంచి మేల్కొని ఇక నుంచి అయినా అధికారిక కార్యక్రమాల్లో విధిగా ప్రోటోకాల్ పాటించాలని సూచించారు . లేని పక్షంలో అధికారుల భాధ్యతా రాహిత్యం పట్ల ఉన్నతాధికారులుకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవాలని కోరవలసి ఉంటుందని మాధవి రామప్పారావు హెచ్చరించారు .

### కశింకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు...



**కశింకోట, నవంబర్ 20 మనసులో మాట..** మండలంలోని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కొత్తగా అమల్లోకి వచ్చిన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వివేకానంద డిగ్రీ కాలేజ్ విద్యాసంస్థ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సదస్సులో ప్రసంగించిన పోలీసులు, భారత క్రిమినల్ న్యాయ వ్యవస్థలో జరిగిన కీలక మార్పులు, వాటి అమలు విధానం, ప్రజలకు కలిగే ప్రయోజనాలు, చట్టపరమైన బాధ్యతలు వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. రోజువారీ జీవితంలో చట్టాల ప్రాముఖ్యత, యువతలో చట్టపరమైన అవగాహన అవసరం, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వంటి విషయాలను విద్యార్థులకు వివరించారు. అదనంగా, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మొబైల్ సెక్యూరిటీ, డిజిటల్ సేఫ్టీ గురించి కూడా సిబ్బంది అవగాహన కల్పించారు. చట్టాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజంలో భద్రత, శాంతి కాపాడగలమని అధికారులు సూచించారు.

### ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యలను

# సత్వరమే పరిష్కారించాలి

### యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్



**అనకాపల్లి, నవంబర్ 20 (మనసు లో మాట):** అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో గురువారం యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. సర్వీస్ లో ఉన్న టీచర్లు అందరూ తప్పనిసరిగా టెట్ పాస్ అవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. 2010 వ సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) లేదని, అలాంటప్పుడు 2010 వ సంవత్సరానికి ముందు ఉపాధ్యాయ వృత్తిలోనికి ప్రవేశించిన వారు కూడా టెట్ పాస్ అవ్వాలనే నిభందన నుంచి వారిని మినహాయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా సుప్రీం కోర్టు లో రివ్యూ పిటిషన్ దాకలు చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కేంద్రం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 2004 కు ముందు విడుదలయిన నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగం లో జాయిన్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను అమలు చెయ్యాలన్నారు. కేంద్రం సుముఖంగా ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం వారికి పాత పింఛను విధానాన్ని అమలు చేయకపోవడం శోచనీయం అని వాపోయారు. భోధనేతర పనుల భారం ఉపాధ్యాయుల పై పెరుగుతోందన్నారు. ఉపాధ్యాయులను భోధనకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. ఏకోపధ్యాయ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏకోపధ్యాయులు, ఐయిచ్చిక సెలవుల (ఒహెచ్) ను వాడుకొనే వెసులుబాటు కల్పించాలన్నారు. ట్రాన్సఫర్ అయినప్పటికీ, ఇంకా రిలీవ్ కాని ఉపాధ్యాయులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, వారిని వెంటనే కొత్త పాఠశాలల కు పంపాలని డిమాండ్ చేసారు. మెగా డిఎస్సి ద్వారా ఎంపికై నూతనంగా ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు నేటికీ జీతాలు అందకపోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం వెంటనే జీతాలు చెల్లించడానికి తగు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్య లపై ఇంతవరకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం కాకపోవడం సరికాదన్నారు. ఏదేమైనా వెంటనే విద్యా శాఖా మంత్రి లోకేష్, ఉపాధ్యాయ సంఘాల తో సమావేశ%శీ% ఏర్పాటు చేసి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్రావు, అనకాపల్లి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు వి.శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, జిల్లా గౌరవాధ్యక్షులు పంపన బోయిన వెంకట్రావు, సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు, జిల్లా కార్యదర్శులు గుత్తుల సూర్య ప్రకాష్, వైరాల రమేష్ రావు, నడిగట్ల శేషు కుమార్, వెంగళ చైతన్య శీల, రాష్ట్ర కౌన్సిలర్లు ఎల్లయ్య బాబు, ఎం.వి అప్పారావు, గేదెల శాంతి దేవి తదితరులు పాల్గొన్నారు.

### భారీ యంత్రాల తయారీ యూనిట్ కు

# ఏపీ ప్రభుత్వం ఆమోదం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడితో డోజ్కో కంపెనీ ప్రతినిధులు భేటీ



**నర్సీపట్నం" నవంబర్ 20 (మనసులో మాట)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ ఎర్త్మూవింగ్ పరికరాలు, వాటి విడిభాగాల తయారీ యూనిట్ను స్థాపించడానికి ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు అనకాపల్లి జిల్లాలోని మాకవరపాలెం వద్ద సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుమారు రూ.1234కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు కానున్న ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డోజ్కో కంపెనీ ప్రతినిధులు గురువారం స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. కంపెనీ తరపున జీఎం (జనరల్ మేనేజర్) ఫైనాన్స్ చంద్రశేఖర్, ఏజీఎం (అసిస్టెంట్ జనరల్ మేనేజర్) రామారావు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ముఖ్యంగా అనకాపల్లి జిల్లా మాకవరపాలెం పరిశ్రమలకు హాట్గా మారనున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావడం వలన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఉన్నారు.

### ధాన్యం కొనుగోలు కోసం మిల్లర్లు

# అవసరమైన ఏర్పాట్లు చేయాలి

### జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి



**అనకాపల్లి, నవంబర్ 20(మనసు లో మాట):** జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి తెలిపారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ తమ చాంభర్ లో పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ఖరీఫ్ 2025-26 లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి రైస్ మిల్లర్లు అందరు కూడా ఈ- బ్యాంక్ గ్యారంటీలను పౌర సరఫరాల శాఖకు వెంటనే సమర్పించాలని మరియు నాణ్యమైన ధాన్యం సంచులను సిద్ధం చేసుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపించాలన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సీజన్ కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు, సమన్వయం మరియు మిల్లింగ్ ప్రక్రియపై చర్చించారు. అదే విధంగా రైతు సేవా కేంద్రాల నుంచి ఇండెంట్ అందిన వెంటనే మిల్లర్లు నాణ్యమైన సంచులు మాత్రమే వారికి అందజేయాలన్నారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ సమయంలో రైసు మిల్లర్ల వద్ద ఉన్న మాయిస్చర్ మీటర్లను ఉపయోగించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా జరపాలన్నారు. రైస్ మిల్లులో కూడా మాయిస్చర్ మీటర్లు ఉన్నందున తేమ శాతం విషయంలో గాని నాణ్యతా ప్రమాణాలలో గాని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు, అధికారులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ జాహ్నవి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మూర్తి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ పి.జయంతి, రైసు మిల్లర్స్ తదితరులు పాల్గొన్నారు.

### జగన్ వంచనలతో మోసపోయిన రైతుకు కూటమి ప్రభుత్వంతో

# నిజమైన భరోసా కలిగింది

### రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు



**మునగపాక, నవంబర్ 20, మనసులో మాట..** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత విడుదల చేసిన సందర్భంగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ ప్రగడ నాగేశ్వరరావు మునగపాక మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర మంత్రివర్యులు మరియు యువ నాయకులు శ్రీ నారా లోకేష్కు నాగేశ్వరరావుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి చెరుకు రసంతో అభిషేకం చేశారు. సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు జీవితానికి నమ్మకంగా నిలిచింది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెచ్చిన అన్నదాత సుఖీభవ పథకం అని, జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతుల సంక్షేమం కేవలం ఓటు రాజకీయాలకే పరిమితం అయిందని, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగమైన అన్నదాత సుఖీభవ హామీని నెరవేర్చేందుకు 2025 సంవత్సరం ఆగస్టు 2వ తేదీన తొలి విడత నిధులు రైతు ఖాతాలో జమ చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 20వేల రూపాయలు ఇవ్వనున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులు అర్హులుగా గుర్తించబడ్డారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగకార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, శ్రీ కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ బేలా స్రవంతి, పిఎస్-ఎస్ అధ్యక్షులు విల్లూరి నూక నరసింగరావు, జగ్గప్పారావు, క్లస్టర్ ఇంచార్జిలు కాండ్రేగుల శంకర్, ఉల్లింగల గోవిందు, దొడ్డి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరిశెట్టి అప్పలనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ, దాడి గంగాజీ, దొడ్డి కృష్ణ, లాలం రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# సమతుల్య ఎరువుల వినియోగం అవగాహన

**రాంబిల్లి నవంబరు 20 (మనసులో మాట)..** రాంబిల్లి మండలంలోని దిమిలి గ్రామంలో ఇండియన్ పోటాష్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పి ఎం కిసాన్ సంగోష్టి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి అనకాపల్లి గ్రామీణ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి గౌరీ "సమతుల్య ఎరువుల వినియోగం" అంశంపై అవగాహన నిర్వహించారు. రైతులకు పంట ఉత్పాదకత పెంపు, నేల ఆరోగ్యం సంరక్షణ మరియు సమర్థవంతమైన ఎరువుల వినియోగంపై హరిపురం బిసిటి కెవికె శాస్త్రవేత్త శ్రీహరి రావు సమతుల్య ఎరువుల ప్రయోగం ద్వారా పంట ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగే అవకాశాలపై వివరంగా ఆయన చర్చించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం మన్నారు. ఈ కార్యక్రమంలో దిమిలి మాజీ సర్పంచ్ సేనాపతి నాగేశ్వరరావు, దిమిలి పిఎసిఎస్ మాజీ చైర్మన్ చోచ్చుపట్ల ప్రకాశరావు, వ్యవసాయ అధికారి పి సుమంత ఐపిఎల్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్తిక్ రెడ్డి, స్థానిక ఎరువుల విక్రేతలు శ్రీ లక్ష్మీ సాయి ఏజెన్సీస్ పరవాడ, శ్రీ శ్రీనివాస ఫర్టిలైజర్ జనరల్ స్టోర్స్ దిమిలి రాజేష్ తిరుమల ఏజెన్సీస్ కుమారపల్లి తేటకాలి సత్యనారాయణ వ్యవసాయ విస్తరణ అధికారులు రామారావు, దేవుడు రైతులు హాజరయ్యారు.

# ఘనంగా గ్రంధాలయ ముగింపు వారోత్సవాలు



**దుంబ్రిగుడ, నవంబర్ 20 (మనసులో మాట):-** గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంధాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల, బాలికల పాఠశాల, బాలుర పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థుల ఆటపాటలతో ఘనంగా జరిగింది. ఈ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 14 నుంచి 19 వరకు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన దేవాలయాల్లోని వాటిని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలని అన్నారు. గ్రంధాలయ వర్షాలు భాగంగా దీనిపై విద్యార్థులకు అవగాహన పరచడం చాలా ఆనందదాయకమన్నారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలకు ప్రిపేర్ కావడానికి కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయని బయట పుస్తకాలు కొనుగోలు చేసుకోలేని నిరుపేద విద్యార్థులు నిరుద్యోగ యువత ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్ ఎం ప్రభుదాస్ ,కళాశాల అధ్యాపకులు, గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత, ఓఎస్ కే సుబ్బారావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం" నవంబర్ 20 (మనసులో మాట)..** గురువారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు హాజరై మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి గణేష్ దంపతులను గజమాలలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం భారీగా కేకులు కట్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా సత్వమత ప్రార్ధనలు నిర్వహించారు.

### ఘనంగా అనకాపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాల లో జాతీయ గ్రంధాలయ వారోత్సవ

# ముగింపు వేడుకలు



**అనకాపల్లి, నవంబర్ 20 (మనసులో మాట):** అనకాపల్లి ఆదిత్య డిగ్రీ కళాశాల లో జాతీయ గ్రంధాలయ వారోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల విజేతలైన విద్యార్థులకు అనకాపల్లి ఎస్ఐ కె. సంతోష్ కుమార్, ఎ.ఎం.ఎ.ఎల్ కళాశాల విశ్రాంత అద్యాపకులు కె. రామ్మోహన్ రావులచే బహుమతులు ప్రధానం చేశారు. ఈ సంధర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ నేటి ఇంటర్నెట్ యుగంలో విద్యార్థులలో ఉన్నత జ్ఞానం పెంపోందించడంలో పుస్తకాల ప్రాధాన్యత ను వివరించారు. అలాగే జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. స్వాతిమనోజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ వి మురళీధర్, కళాశాల లైబ్రరీయన్ బి. నారాయణరావు, అధ్యాపకులు కామేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

శుక్రవారం 21 నవంబర్ 2025






## రాజమండ్రి టీడీపీ పై ఫిర్యాదులా?!

- ▸▸ ఆడియో లీకుల లొల్లి..చంద్రబాబు, లోకేష్ దృష్టికి?
- ▸▸ లోకేష్ రాజమండ్రి పర్యటన వరుస వాయిదాలపై పలు సందేహాలు
- ▸▸ తాజాగా మాజీ ఎంపీ భరత్ చేసిన వ్యాఖ్యలు మరింత అనుమానాలకు దోహదం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం నగరానికి మంత్రి లోకేష్ వస్తారు..వస్తారని చెప్పి..ఇప్పటికి రెండు మూడు సార్లు వాయిదా పడింది. ఈ నెల 20న గురువారం వస్తారని నగర టీడీపీ అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేసింది. కానీ గురువారం బీహార్ సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి లోకేష్ హాజరవుతున్న సందర్భంగా రాజమహేంద్రవరం పర్యటన రద్దయినట్టు టీడీపీ నగర కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల అయింది. మళ్ళా ఎప్పుడు అనేది తెలియజేస్తామని ఆ ప్రకటనలో టీడీపీ నగర కమిటీ తెలిపింది. అయితే ఎందుకు మంత్రి లోకేష్ పర్యటన ఇన్నిమార్లు వాయిదా పడుతూ వస్తోందనే విషయమై టీడీపీ శ్రేణులలో కూడా ఒకింత సందేహం అయితే రాకపోలేదు. కాకపోతే.. మంత్రిగా ఆయనకున్న బిజీ షెడ్యూల్డ్ ప్రకారం కాస్త అటు ఇటు కావచ్చు కానీ..తప్పక వస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు.

సరే ఇదే విషయం ప్రతిపక్షం మరోలా ప్రచారం చేస్తోంది. రాజమండ్రి నగరంలో లిక్కర్ సిండికేట్లతో టీడీపీ నేతలు బేరసారాలు చేసిన ఆడియో లీకుల లొల్లి కారణంగానే లోకేష్ రావడం లేదేమో అనే అనుమానాన్ని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ గురువారం వ్యక్తం చేశారు. నగర టీడీపీ ఎమ్మెల్యేపై పలు అభియోగాలు ఉన్న సమయంలో మంత్రి లోకేష్ రాకూడదని భావించే వాయిదాలు వేస్తున్నారా అని భరత్ తన అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇంటిలెజెన్స్ వర్గాలు ఇక్కడి రాజకీయ పరిస్థితులు, టీడీపీ నేతల అధికార దుర్వినియోగంపై ఇచ్చిన నివేదికలు ఆధారంగా మంత్రి లోకేష్ పర్యటన వాయిదా పడినా అనుమానం లేదని, ఇటువంటి పరిస్థితుల్లో రాజమండ్రి వెళ్ళి లేనిపోని మరకలు మనపై వేసుకోవడం ఎందుకనే అభిప్రాయంతో మంత్రి లోకేష్ తన పర్యటనను వాయిదా వేసుకుని ఉండొచ్చు అని భరత్ అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే టీడీపీకే చెందిన ఎమ్మెల్యే వ్యతిరేక వర్గం ఆ పార్టీ అధిష్టానానికి సిటీ ఎమ్మెల్యేపైన, నగర టీడీపీ అధ్యక్షుడు, మాజీ కార్పోరేటర్ పైనా కొన్ని ఆధారాలతో ఫిర్యాదు చేసినట్టు చెబుతున్నారు. ఈ విషయాన్ని టీడీపీ అధిష్టానం సమగ్రంగా విచారణ జరుపుతోందని అంటున్నారు. ఇంత జరుగుతున్నా ఈ వివాదాలతో తనకు కానీ, తమ పార్టీ నేతలకు గానీ ఎటువంటి సంబంధం లేదన్నట్టుగా సిటీ ఎమ్మెల్యే వాసు వ్యవహరించడం పట్ల కూడా టీడీపీలోని ఒక వర్గం ఆగ్రహంతో ఉంది. దీనిపై జనసేన పార్టీ అధిష్టానం స్పష్టమైన నివేదికలు రప్పించుకుందనే ప్రచారం జరుగుతోంది. అయితే జనసేన నగర కమిటీ ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండా 'మిత్ర ధర్మాన్ని' పాటిస్తోంది.

రాజానగరం నియోజకవర్గ టీడీపీ సీనియర్ నేత బర్ల బాబూరావు... మద్యం సిండికేట్ల ఆడియో లీకులపై ఎంతైతే రచ్చ చేయాలో అంతా సోషల్ మీడియా వేదికగా చేసేశారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబును టార్గెట్ గా చేసుకుని బర్ల నిప్పులు చెరిగారు. సవాళ్ళు విసిరారు. దమ్మూ ధైర్యం ఉంటే..నిజంగా మగాడివైతే బహిరంగ చర్చకు రావాలని మజ్జి రాంబాబును ఉద్దేశించి బర్ల బాబూరావు రెచ్చగొడుతున్నారు. ఏకేసీ కళాశాల సమీపంలో ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా వైన్స్ షాపు పెట్టేందుకు రూ.5 లక్షలు లంచం తీసుకుని అనుమతులు మంజూరు చేశారనేది బర్ల ఆరోపణ. దీంట్లో కాకికి ఎంత?, ఖద్దరుకు ఎంతో..ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు నిర్వహించి అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఇదిలా ఉంటే మంగళగిరి నుంచి దర్యాప్తు కోసం వచ్చే అధికారులకి భోజన సదుపాయాలన్నీ మద్యం సిండికేట్ చేస్తోందని బర్ల బాబూరావు ఆ ప్రకటనలో ఆరోపించారు. టీడీపీ నగర అధ్యక్షుడిగా మజ్జి రాంబాబు బాధ్యతలు స్వీకరించాక నగరంలో మద్యం షాపులు నిబంధనలకు విరుద్ధంగా విచ్చల విడిగా లేచాయని ఆరోపిస్తున్నారు. అసలు మజ్జి రాంబాబు చరిత్ర ఇదీ అంటూ..పలు ఆరోపణలు, అభియోగాలు ఆ ప్రకటనలో బర్ల ఉటంకించారు. టీడీపీ పరువు ప్రతిష్టలు మంటగలిశాయంటూ బర్ల బాబూరావు తీవ్ర స్థాయిలోనే పరుష పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు కూడా బర్లకు అదే స్థాయిలో సమాధానం చెప్పారు. రెండు రోజుల క్రితం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఒక వైపు మాజీ ఎంపీ భరత్ పైనా, మరో వైపు బర్ల బాబూరావు పైనా దుమ్మెత్తిపోశారు. బర్ల బాబూరావు రాజమండ్రి టీడీపీకి చెందిన వ్యక్తి కాదని, రాజానగరంలో కూడా తన్ని తరిమేశారన్నారు. అతను అసత్య ఆరోపణలు చేస్తున్నాడన్నారు. తనకు రాజమండ్రిలో మూడు సినిమా థియేటర్లు ఉన్నట్టు చెబుతున్నాడని..నిరూపిస్తే ఆ థియేటర్లను రాసిచ్చేస్తానని, బర్ల చేసిన ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. ఉల్లి వ్యాపారం మాటున మద్యం వ్యాపారం చేస్తున్నట్టు బర్ల చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాను మద్యం సిండికేట్లతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో లీకైన ఆడియోకు తనకూ ఎటువంటి సంబంధం లేదన్నారు. అసలు మద్యం సిండికేట్లతో మాట్లాడలేదన్నారు. తన రాజకీయ ఎదుగుదలను చూసి కొంతమంది బురద జల్లడానికి చేసే కుట్రలో భాగమేనని, ఏఐ తో సృష్టించిన ఆడియోలని మజ్జి రాంబాబు అనుమానం వ్యక్తం చేశారు. తానెందుకు మద్యం సిండికేట్లతో మాట్లాడతానని ప్రశ్నించారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని మజ్జి రాంబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఒకవైపు అధికార టీడీపీ వర్గాల్లో అంతర్గత కుమ్ములాటలు, మరోవైపు ప్రతిపక్ష వైసీపీ విమర్శనాస్త్రాలతో రాజమండ్రి రాజకీయం వేడెక్కింది. ఎవరికి వారే..రా చూసుకుందాం అంటే రా చూసుకుందాం అని సవాల్ కు ప్రతి సవాల్ చేస్తున్నారు. అయితే ఈ సవాళ్ళన్నీ మీడియా వద్ద, పత్రికా ప్రకటనల వరకే కనిపిస్తోందని నగర వాసులు వ్యాఖ్యానిస్తున్నారు.



### కోనసీమలో నీటిపై ల్యాండింగ్ అయ్యే

## విమాన ప్రాజెక్టు

**అమలాపురం(మనసులోమాట) నవంబరు 20:** ఆంధ్రప్రదేశ్ ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ద్వారా రాష్ట్రంలో 9 లొకేషన్లలో నీటిపై ల్యాండింగ్ అయ్యి పయనించే విమాన సర్వీస్ ప్రాజెక్టులను చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరపున ఔట్సో ర్సింగ్ ఏజెన్సీ ఎఫ్ ఎస్ హెచ్ ఎం ఓ ఎం టి ప్రాజెక్ట్స్ అసోసియేట్ తన్వీ తో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. తన్వీ పవర్ పాయిం ట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ అంశాలను జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 9 ప్రాజెక్టులలో ఒక్కొక్క ప్రాజెక్టు 20 కోట్లతో చేపట్టిందని వీటిలో ఒక ప్రాజెక్టు కోనసీమ జిల్లా మల్కిపురం మండలం దిండి నదీ తీర ప్రాంతంలో ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ యొక్క ప్రాజెక్టుకు సంబంధించి జిపిఎస్ కోఆర్డి నేటర్స్ ఇతర సాంకేతిక అంశాల ఆధారంగా భూ సేకరణ ప్రక్రియ పై దిండి నందు మూడు ప్రాంతాలు గుర్తించిందని ఒక ప్రాంతానికి సమగ్ర నివేదికను రూపొందించాలని రెవిన్యూ సిబ్బందిని కలెక్టర్ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ మాధవి తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం వీవీ ప్యాట్

## గోదామును తనిఖీ

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 20:** కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రెవెన్యూ ఎన్నికలు పోలీస్ శాఖల అధికారులతో గురువారం కలిసి పరిశీలించారు. ఈవీఎం వీవీప్యాడ్ల రక్షణ భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈవీఎం వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈవీఎంల గోదాము చుట్టూ ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత

## వైసిపి నేతలకు లేదు

**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 20..** కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే అర్హత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు లేదని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ధ్వజమెత్తారు. గురువారం సామర్లకోట మండలం అచ్చంపేట కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీరుపై ఎమ్మెల్యే చినరాజప్ప మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో రైతులను, వ్యవసాయ రంగాన్ని అప్పటి జగన్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చిన వెంటనే గత ప్రభుత్వం రైతులకు పెట్టిన ధాన్యం పులి బకాయిలను చెల్లించడమే కాకుండా, రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సొమ్ములు జమ చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ప్రజల సహకారంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారధ్యంలో ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిన రాజప్ప తెలిపారు. ప్రజలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం జరిగిందని కూడా ఎమ్మెల్యే చినరాజప్ప ఎద్దేవ చేశారు.

### వైసీపీ అవినీతి పనులు...

## ప్రజలకు శాపాలు



- ▸▸ మాజీ ఎంపీ భరత్ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం
- ▸▸ కక్కుర్తితో అడ్డదిడ్డంగా దేవీచౌక్... పుష్కరఘాట్ వద్ద రాళ్ళు
- ▸▸ వాటిని తన్నుకుని నిత్యం పడిపోతున్న ప్రజలు
- ▸▸ త్వరలో మంచి టూరిస్టు హబ్ గా రివర్ ఫ్రంట్ ▸▸ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** గత ఐదేళ్ళ వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాల పనులు ప్రజలకు శాపాలుగా మారాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ సొంత అజెండాతో పనిచేసి అడ్డదిడ్డంగా వ్యవహరించి దేవీ చౌక్, పుష్కర ఘాట్ రహదారిపై రాళ్ళు వేయటం వల్ల నిత్యం వీటిని తన్నుకుని ప్రజలు, వాహనదారులు పడిపోతున్నారని అన్నారు. గురువారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, కూటమి నాయకులతో కలిసి రివర్ ఫ్రంట్ పనులు పరిశీలించారు. అనంతరం పుష్కర ఘాట్, దేవీ చౌక్ లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేసిన రాళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కూటమి నాయకులతో ప్రచారానికి వెళితే ప్రజలు, వ్యాపారులు ఏకేసీ కాలేజీ రోడ్డులో హ్యాపీ స్ట్రీట్ తొలగించాలని, మెయిన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ స్తంభాలు తీసివేయాలని, దేవీ చౌక్ పుష్కర ఘాట్ లో రాళ్ళపై రోడ్డు వేయాలని అడిగారని, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే లైట్లు, హ్యాపీ స్ట్రీట్ తొలగించామని, ఈ రాళ్ళ విషయంలో విజిలెన్స్ విచారణ జరిగిందని, త్వరలో వీటికి మోక్షం కలుగుతుందని అన్నారు. దేవీ చౌక్ లో రాళ్ళు పైకిలేచి పోవడం వల్ల రోజూ ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు, పాదచారులు పడిపోతున్నారని, కాళ్ళు చేతులు విరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేవీ నవరాత్రుల్లో ఎంతో మంది భక్తులు ఇలాగే పడి దెబ్బలు తగిలించుకున్నారని, తనకు తెలిసి ఈ రాళ్ళు వేయించిన ప్రబుద్ధుడిని లక్షల మంది తిట్టుకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ రాళ్ళు వేసి ప్రజా ధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. త్వరలో రాళ్ళు పూర్తిగా తొలగించటం లేదా పైన రోడ్డు వేయడం చేయిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రివర్ ఫ్రంట్ పనులు పూర్తవుతాయని, ఈ ప్రాంతం మంచి టూరిస్టు హబ్ గా మారుతుందని, ప్రజలు కుటుంబాలతో ఇక్కడకు వచ్చి ఆస్వాదిస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు మాట్లాడుతూ దేవీ చౌక్, పుష్కర ఘాట్ లో అవగాహన లేకుండా రాళ్ళు వేయించి మాజీ ఎంపీ మార్గాని భరత్ ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. దేవీ చౌక్ లో రోజూ పది పన్నెండు మంది పడిపోతున్నారని, వర్షం వస్తే పరిస్థితి మరీ దారుణంగా ఉంటోందని మండిపడ్డారు. జనసేన నగర ఇన్చార్జి అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. భరత్ రామ్ అధికార మదంతో నగరంలో చేసిన పనులన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని సరి చేసేందుకే చాలా సమయం పడుతుందన్నారు. ఉమా మార్కండేయ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు మాట్లాడుతూ మాజీ ఎంపీ భరత్ రోమ్ లో చూసి ఇక్కడ ఈ రాళ్ళు వేయించి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వ్యాపారి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేవీ చౌక్ రాళ్ళ వల్ల ప్రజలు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని, వీటిని తొలగించి రోడ్డు వేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను కోరామని చెప్పారు. కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు వారి వెంట ఉన్నారు.

**మార్చి నాటికి రివర్ ఫ్రంట్ పనులు పూర్తి: కమిషనర్ రాహుల్ మీనా**

వచ్చే మార్చి నాటికి రివర్ ఫ్రంట్ పనులు పూర్తవుతాయని నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా చెప్పారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజలు కూర్చోడానికి స్టేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారని, అందరు ఎంజాయ్ చేస్తారని ఆయన చెప్పారు.

### ప్రజల భద్రతపై భరోసాకు

## విజిబుల్ పోలీసింగ్

### ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 20..** ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేందుకు 'విజిబుల్ పోలీసింగ్' (గస్తీ)పై దృష్టి సారించాలని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ పోలీసులకు సూచించారు. నియోజకవర్గంలోని రామచంద్రపురం డిఎస్పీ కార్యాలయం, ద్రాక్షారామ పోలీస్టేషన్, మండపేట రూరల్ సర్కిల్ కార్యాలయాలను వార్షిక తనిఖీలను నిర్వహించి సమీక్ష చేసిన సిబ్బందికి తగిన ఆదేశాలను జారీ చేశారు. సబ్ డివిజన్లో నమోదైన కేసుల ఫైళ్లను పరిశీలించి, పెండింగ్ కేసుల స్థితిగతులు దర్యాప్తు పురోగతి గురించి ఆరా తీశారు. దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ మరియు ఒపెన్ డ్రింకింగ్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, కఠినంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. దొంగిలించబడిన ప్రాపర్టీ కేసులను త్వరితగతిన ఛేదించి, రికవరీల శాతాన్ని పెంచాలని సూచించారు: పోలీసు స్టేషన్ ను ఆశ్రయించిన బాధితుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ప్రజలతో మర్యాదగా మెలగాలని సిబ్బందికి సూచించారు.అవగాహన సైబర్ నేరాలపై మహిళల చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ రాహుల్ మీనా, డిఎస్పీ రాఘువీర్, సీఐలు వెంకటనారాయణ, పీ దొరరాజు, సురేష్, ఎస్సైలు లక్ష్మణ్, నాగేశ్వరరావు, రాము, డీ సురేష్, హరీష్‌కుమార్, కిషోర్, జానీ బాషా తదితర సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రతి నెల మూడవ శుక్రవారం

## ఉద్యోగుల ఫిర్యాదుల దినోత్సవం

### - నేటి సాయంత్రం 4 గంటలకు కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో.. - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, వేగం, బాధ్యతాయుతమైన విధానాన్ని స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, అందులో భాగంగా జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖల విభాగాధిపతులతో ప్రతి మూడవ శుక్రవారం 'ఉద్యోగుల ఫిర్యాదుల దినోత్సవం' నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వం సూచించిన విధానంలో భాగంగా ఉద్యోగులు వ్యక్తిగత సమస్యలు సహా అన్ని రకాల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్లు లేదా శాఖాధిపతులకు నేరుగా సమర్పించవచ్చునని తెలియజేశారు. అందిన ప్రతి ఫిర్యాదు ప్రత్యేక ఐడీతో పోర్టల్‌లో నమోదు చేయబడు తుందన్నారు. ఆ ప్రత్యేక ఐడీ, ఫోన్ నంబరు ద్వారా ఉద్యోగి తన ఫిర్యాదు స్థితిని ఆన్ లైన్లో ట్రాక్ చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. అన్ని రకాల ఫిర్యాదుల పరిష్కారానికి కార్యదర్శులు, విభాగాధిపతులు ప్రత్యేక టైమ్ లైన్ ను నిర్ణయిస్తారన్నారు. కలెక్టర్లు, శాఖాధిపతులు అందిన ఫిర్యాదులపై వారానికి కనీసం రెండుసార్లు చర్య అనంతర చర్యలపై సమీక్షిస్తారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల విభాగం ఉద్యోగుల ఫిర్యాదుల నమోదు - ట్రాకింగ్ వ్యవస్థను పోర్టల్‌లో మరింత బలోపేతం చేయడానికి కావాల్సిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబరు- 2025 నెలకు సంబంధించిన ఉద్యోగుల ఫిర్యాదుల దినోత్సవం నవంబరు 21న సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ ఉద్యోగులు తమ సమస్యలు, వ్యక్తిగత వినతులపై సూచనలు అందించేందుకు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ కోరారు.



## మత సామరస్యాన్ని చాటిన జడ్పిటిసి సభ్యుడు సామ్యూల్ సాగర్

### అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 20:** తాళ్ళరేవు జడ్పిటిసి సభ్యుడు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొమ్మేటి సామ్యూల్ సాగర్ మతసామరస్యాన్ని చాటి చెప్పారు. తాళ్ళరేవు బైపాస్ రహదారిలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ఆయన అయ్యప్ప స్వాములకు ఉచితంగా బిక్షను ఏర్పాటు చేశారు. గత నెల రోజులుగా ఆలయంలో నిర్వహిస్తున్న స్వాముల ఉచిత అన్నదాన పథకంలో భాగంగా గురువారం అయ్యప్ప స్వాములకు భోజనాలు ఏర్పాటు చేశారు. అంతటితో ఆగకుండా తానే స్వయంగా స్వాములకు భోజనాలు వడ్డించి అందరి మన్ననలు పొందారు. క్రైస్తవ మతానికి చెందినవారైనప్పటికీ హిందూ బంధువులైన అయ్యప్పలకు అన్నదానాన్ని నిర్వహించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామ్యూల్ సాగర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో తాను భాగస్వాముడిని కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తాళ్ళరేవు మండలంలో అన్ని మతాలు కులాలు వారు ఎంతో ఐక్యతతో జీవిస్తున్నారని, మన దేశ సిద్ధాంతమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని నిరూపణగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు దొమ్మేటి సత్యనారాయణ, కందికొండ భాస్కర శర్మ, నాయకులు చిట్టూరి చలపతి, పెట్ల సూర్యనారాయణ రాజు, పితాని బాల వెంకటరమణ, సంగాడి వి ప్రసాద్, సూరిబాబు రాఘవ తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ ఎంపీడీవో శంకరనారాయణకు

## ఘన సత్కారం



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 20:** మండల కేంద్రమైన తాళ్ళరేవు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విశేష సేవలు అందించి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పై కాట్రేనికోన మండలం వెళ్లిన నున్న శంకరనారాయణను గురువారం ఘనంగా సత్కరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కూటమి నాయకులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఘనంగా సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శంకర్ నారాయణ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడింపల్లి వినోద్, రోళ్ల చక్రవర్తి, చిట్టూరి చలపతి, బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి, బండారు దొరబాబు, బొంతు మోహన్, పితాని హేమలత, వాసంశెట్టి శ్రీనివాస్, మేడిశెట్టి సత్తిబాబు, టేకుమూడి వేణుగోపాల్, ఉదయ్, బండారు శేషారత్నం, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ రాష్ట్ర స్థాయి క్రీడలకు కాగిత రేష్మా ఎంపిక



**అయినవిల్లి (మనసులో మాట) నవంబరు 20:** రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలకు కాగిత రేష్మా ఎంపికైనట్లు హై స్కూల్ హెచ్‌ఎం పి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయినవిల్లి మండలం నేదునూరు గ్రామం అచ్చుప్ప తోటకు చెందిన కాగిత నాగరాజు కుమార్తె కాగిత రేష్మా నేదునూరు హైస్కూల్లో 8వ తరగతి చదువుతోంది. అక్టోబర్ 18న కాకినాడలో జరిగిన జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం లో నిర్వహించిన అండర్ 14 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వాలీబాల్ జట్టు ఎంపికలో రేష్మా ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. నవంబర్ నెలలో నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో రేష్మా పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన రేష్మా కు పాఠశాల పిడి శివకుమార్ వాలీబాల్ పోటీలో మెరుగైన మెలకువలలో తర్ఫీదు ఇస్తున్నారు. ఈ సందర్భంగా రేష్మాను గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్ ఎంపిటిసిలు కల్లేపల్లి సుబ్బరాజు, ఇందుగుల వెంకటరామయ్య పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పసుపులేటి చంటి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

### రబీ సీజన్లో సాగునీరు ఎద్దడి లేకుండా చిట్ట చివరి ఎకరానికి

# నీరు అందేలా ప్రత్యేక చర్యలు

**అమలాపురం( మనసులో మాట) నవంబరు 20:** రానున్న రబీ సీజన్లో సాగునీటి పర్యవేక్షణకు, సాగు నీరు సమయానికి సరఫరా చేయ డానికి గత అనుభవాలను దృష్ట్యా రబీ సీజన్లో నీటి ఎద్దడి సమ స్యలను ఎదుర్కొన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బోర్డు సభ్యులకు విన్నవించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు కోనసీమ జిల్లాలో 2025- 26 రబీ సాగులో నీటి సరఫరాకు సంబంధించి ఇరిగేషన్ సలహా బోర్డు సమావేశం జిల్లా కలెక్టర్ అధ్య క్షతన ప్రజా ప్రతినిధులు నీటి సంఘాల సభ్యుల సమక్షంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్లో జిల్లా వ్యాప్తంగా తూర్పు మధ్య పశ్చిమ డెల్టాలకు సంబంధించి 8,96,507 ఎకరాల లో సాగుకు గాను 93.22 టీఎంసీల నీటి లభ్యత అవసరమన్నారు. ఈ స్థాయిలో నీటి సరఫరా కి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. గోదావరి నదిలో ప్రవాహం ద్వారా 9 టీఎంసీలు సీలేరు నుండి 44 టీఎంసీలు పోల వరం ప్రాజెక్టు నీటి నిలవ నుండి 20 టిఎంసిలు సీలేరు బైపాస్ అనుమతితో 20 టీఎంసీలు, వెరసి 93 టీఎంసీలు సేకరించినట్లు తెలిపారు. ఫసలీ 1435 అభివృద్ధి, సాగునీటి సరఫరా విధానాలు, నీటి పంపిణీ సమయం మరియు ప్రాధాన్యతలను సభ్యుల అనుమతితో సమీక్షించారు. జిల్లాలో కాలువలు క్లోజర్ సమయంలో చేపట్టాల్సిన పనుల కార్యాచరణను సిద్ధం చేసి సకాలంలో పనులు చేపట్టాలని ఆదేశించారు. రబీ సీజన్లో నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నమయ్యే చిట్టచివరీ ఆయకట్టుకు ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. వారాబంది విధానాన్ని కాలువ చివరి ఆయకట్టు నుండి పై స్థాయి వరకు అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు సూచించిన విధంగా కాలువలో జంగిల్ క్లియ రెన్స్ పూడికతీత పనులకు మరియు షట్టర్ గేట్లు మరమ్మత్తు పనులకు ప్రాముఖ్య తనివ్వాలన్నారు .53 కోట్ల తో ప్రతిపాదించిన 400 పనులను సకాలంలో చేపట్టి పూర్తి చేయాలన్నారు. లస్కర్లు నియమాకం జల వనరుల శాఖ ఇంజనీర్లతో సాగునీటి పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూ ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకో వాలన్నారు. 2026 ఏప్రిల్ 15 తేదీ వరకు రబీ సీజన్ కు సాగునీటి సరఫరా ఉంటుందని జూన్ 1 నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుందన్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గోదావరి సీలేరు డెడ్ స్టోరేజ్ వాటర్ స్థాయిలను మరలా పునః పరిశీలించాలని కో రారు, లేని పక్షంలో సాగు నీటి ఎద్దడి సమస్యలు పునరావృతం అవుతా యని సూచించారు.



రైతాంగానికి ఎరువుల కొరత లేకుండా రబీ సీజన్లో అందజేయాలన్నారు. ఎమ్మెల్సీ పేరావత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ క్లోజర్ పనులు నిర్దేశిత కాల వ్యవధిలో చేపడుతూ ఆ యొక్క పనుల ఉపయోగాలు చిట్ట చివరి రైతు వరకు చేరేలా కృషి చేయాలన్నారు.




హడావిడిగా పనులు చేయటం వల్ల ఆశించిన ప్రయోజనాలు దక్కవని సూచించారు. ప్రభుత్వ విప్పు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఆటు పోట్లు సంబంధించిన ప్రాంతమని పం టలు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత బోర్డు సభ్యు లందరిపై ఉందన్నారు .ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ జలవనురుల శాఖ ఉన్న వనరులను సమర్థవం తంగా వినియోగం లోనికి తెస్తే రైతాంగానికి మేలు చే కూరుతుందన్నారు. ఖరీఫ్ పంటలు మునిగిపోకుండా రబీ సీజన్ పంటలు ఎండి పోకుండా ఉండేందుకు డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూ చిం చారు. తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు సునీల్ కుమార్ ప్రసంగిస్తూ శిథిలావస్థకు చేరిన 9 లాక్ లను ఆధునికరించాలని లస్కర్లు సిబ్బంది క్వార్టర్లలో కనీస వసతులు కల్పించా లన్నారు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రసంగిస్తూ లస్కర్ల వేతనాలు పెంచివారికి నెల నెల జీతంఅందేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సెంట్రల్ డెల్టా అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ మాట్లా డుతూ క్రాస్ బండ్లు వేసేందుకు నిధులు కేటా యించాలని వారా బందీ విధానం పక్కాగా నిర్వహించాలని కోరారు. అలాగే గోదావరి బ్యారేజీ నుంచి రైతులకు తగిన మోతాదు లో సాగునీటి అందుబాటు కు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా తక్కువ నీటి ప్రాంతాలలో నీటి సరఫరా పెంచేందుకు ఆధునిక నీరు పంపిణీ పద్ధతులు, క్రాస్ బండ్ల ద్వారా నీరు అందించడం మొదలైన చర్యలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ విధానాలు రబీ 2025-26 పంట సీజన్ కోసం సాగునీటి సరఫరా నియంత్రణకు అనుగుణం ఉండాలని బోర్డు సభ్యులు తీర్మానించారు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రసంగిస్తూ రబీ సీజన్లో సాగునీటి నిల్వలు, నీటి వసతులను సమగ్రంగా పర్యవేక్షిస్తూ సాగునీటి పంపిణీ ఆయకట్టు అంతటికీ సమగ్రంగా అందించాలన్నారు

గోదావరి బ్యారేజీ నుంచి సరైన నీటి విడుదలతో రబీ పంటల నీటి అవసరాలు నెరవేర్చాలన్నారు. అదేవిధంగా మురుగ కాలువలలో క్రాస్ బండ్లు వేసి తగిన మోతాదులో నీటిని సరఫరా చేయడం మరియు, ఆధునిక ఇరిగేషన్ పద్ధతులను ఉపయోగించి నీటి సద్వినియోగంచేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ కే మాధవి జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జలవనుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కే గోపినాథ్, నీటి వినియోగ దారుల సంఘాల ప్రతినిధులు రైతులు పాల్గొ న్నారు.

### నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న ఒక శాతం సెస్ నిధులు

# దోచుకోవడం ఆపండి - పథకాల అమలు చేయండి

**- తెలంగాణ రాష్ట్రం వలె ఆంధ్ర రాష్ట్రంలో కూడా నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి**

**- అడ్డాల ఆధ్వర్యంలో వద్ద నిరసనలు**




**కాకినాడ(మనసులో మాట) నవంబర్ 20..** కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించి సంక్షేమ పథకాలను అమలు చేయాలని అడ్డాల వద్ద నిరసన తెలియజేయాలని యూనియన్ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా గురువారం ఉదయం తెల్లవారుజాము నుండి కార్మికుల అడ్డాల వద్ద కిషోర్ అధ్యక్షతన బోర్డును అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని నిరసనలు తెలియ చేసారు. ఈ నిరసనలకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పున ప్రారంభించి సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కార్మికుల అడ్డాలు కొండయ్యపాలెం శాంతినగర్ గుడారిగుంట లక్ష్మీ నగర్ సర్పవరం గ్లాస్ హౌస్ సెంటర్ తదితర కార్మికులు అడ్డాల వద్ద నిరసనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. నిర్మాణ రంగంలో వసూలు చేస్తున్న ఒక్క శాతం సెస్ నిధులను దోచుకోవడం ఆపండి అనిఅ ఒక్క శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని పథకాల అమలు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు పని ప్రదేశాల్లో పనిచేస్తుండగా ప్రమాదాలు జరిగి మృతి చెందిన పనికి వెళ్లే సమయాల్లో మార్గ మధ్యంలో యాక్సిడెంట్లకు గురై మృతి చెందిన కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లిస్తున్నారని సాధారణ మరణానికి రెండు లక్షలు మంజూరు చేస్తున్నారని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేయాలని డెలివరీ మ్యారేజ్ గిఫ్ట్ పథకాలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని 1996 నుండి అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహించామని పోరాటాలు ఫలితంగా 2009 నుండి సంక్షేమ బోర్డు అమల్లోకి వచ్చిందని గత ప్రభుత్వం ఈ బోర్డును అమలు చేయలేదని కొట్లాది రూపాయల నిధులు సెస్ నిధులు వసూలు చేస్తున్న కార్మికులకి మాత్రం పథకాల అమలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం ఐదు నెలల గడుస్తున్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డుని అమలు చేయడం లేదని అనేక సార్లు ధర్నాలు ఆందోళన రాష్ట్ర రకంగా నిర్వహించిన చెవిటోడు ముందు శంఖం ఊదినట్టుగా చందంగా పట్టించు కోవడంలేదని ఆయన అన్నారు. భవననిర్మాణ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు మంజూరు చేయాలని హాస్పిటలైజేషన్ పథకాల అమలు చేయాలని అనారోగ్యానికి గురైన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రీలు కూలీలు పెయింటర్స్ వడ్రంగి పనివారు టైల్స్ గ్రానైట్ ఎలక్ట్రికల్ పి ఓ పి తదితర రంగాల కార్మికులు సిమెంట్ తో కాలం పని చేయడం ప్రమాదకరమైన కెమికల్స్ పెయింట్స్ తో పనిచేయడం మిషనరీలతో పని చేయడం తదితర రంగాలలో పనిచేయ చేసే కార్మికులు టీవీ క్యాన్సర్ ఆస్మా, ఊపిరితిత్తులు కిడ్నీ దీర్ఘకాల వ్యాధులకు గురై తీవ్రతరంగా బాధపడుతున్నారని అన్నారు. అటువంటి వారందరికీ హాస్పిటలైజేషన్ పథకాన్ని అమలు చేసి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. ఒక్క శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదాల కొరకే వసూలు చేస్తున్నారని ఆ సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేసే వరకు బోర్డు ద్వారా పథకాల అమలు చేసే వరకు ఈ కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోహెల్ ఖాన్ సూరిబాబు రమేష బాలకృష్ణ వెంకటరమణ కృష్ణ గురుమూర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**పిఠాపురం (మనసులో మాట), నవంబరు 20 :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్, పైడిరాజు, అతిథులుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శాస్త్రి, బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం అన్నపూర్ణ, వీవీఎస్ ప్రిన్సిపాల్ మనోజ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 వేణుగోపాల్ మాట్లాడుతూ సమాజంలో గ్రంథాలయాల పాత్ర చాలా చాలా ఉందని అన్నారు. రాజధాని అమరావతిలో కొత్తగా డిజిటల్ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలియజేశారు. కొత్త విషయాలు నేర్చుకోవాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలన్నారు. మన జీవితం చివరి కాలం వరకు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. మరొక ముఖ్య అతిథి ఎంఈఓ -2 పైడిరాజు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ కాదు చూడాల్సింది పుస్తకం చదవండి.. సెల్ ఫోన్ చూస్తే కంటికి హానికరం, పుస్తకం చూస్తే కంటికి హాని కాదు కావున పుస్తకాలు చదవండి అన్నారు. అతిథిగా విచ్చేసిన జడ్పీ జీహెచ్ హెచ్‌ఎం అన్నపూర్ణ మాట్లాడుతూ సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వెళ్లి వివిధ రకాల పుస్తకాలు చదవాలని అన్నారు. గ్రంథాలయ అధికారి తుమ్మలపల్లి జయకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రతి రోజు ఒక గంట పుస్తకం చదవడం అలవాటు చేసుకోమని, తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు





**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 20..** స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ వనిత, వాసవి క్లబ్ బీటెక్ యూత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జగ్గంపేట వాసవి క్లబ్ అధ్యక్షుడు మానేపల్లి రామానుజ అధ్యక్షతన క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుళ్ళ రామకృష్ణ గుడ్ విల్ విజిట్ 2025 కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మరో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్, జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడు కొత్త కొండబాబు హాజరయ్యారు. గుడ్ విల్ విజిట్ కార్యక్రమంలో పలు సేవా కార్యక్రమాల లో భాగంగా వికాస తరంగిణి కాకినాడ వారికి తొమ్మిది లక్షల విలువగల కారు వితరణ చేసిన మాజేటి సత్యనారాయణ వారి భార్య రామాదేవి జ్ఞాపకార్థం కారు అందించారు. బీపీ, షుగర్ వ్యాధి గుర్తింపు వైద్య శిబిరం నిర్వహించారు. ఎంబిబిఎస్ చదువుతున్న పేద విద్యార్థినికి 15000 ఆర్థిక సాయం అందించారు. ఇంద్రపాలెం లో గల శ్రీ గోపాల గో సంరక్షణ సంఘం కు 50,000 వితరణ, వాసవి మనో నేస్తం మనో దివ్యాంగ సహాయం కింద మానసిక దివ్యాంగులకు దుప్పట్లు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుళ్ళ రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాల గురించి ఆయన వివరించారు. ముఖ్యంగా జగ్గంపేట వాసవి క్లబ్, వాసవి క్లబ్ వనిత క్లబ్ వాసవి బిటెక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్ నాళం ఆండాళ్, క్యాబినెట్ సెక్రెటరీ మామిడిపాక సతీష్, క్యాబినెట్ ట్రెజరర్ కంచర్ల వెంకట సత్యనారాయణ, ఐపిసి బొండా వీర సత్యనారాయణమూర్తి, ఐపిసి గ్రంధి నాగబాబు, మతంశెట్టి నారాయణ, మతంశెట్టి లావణ్య, ఉద్దగిరి కామేష్, మానేపల్లి యామిని, బోండా అయ్యప్ప, నిట్టల శ్రీనివాస్, నిట్టల నాగలక్ష్మి, మతంశెట్టి కిషోర్ పాల్గొన్నారు.

## పేదలకు లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది

### పేదలకు కళ్ళజోళ్ళు దుస్తులు పంపిణీ.. - లయన్ బాదం బాలకృష్ణ



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20** కాకినాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 75 మందికి కళ్ళజోళ్ళు కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ట్రెజరర్ విజ్జపు వెంకట నూకాజీ ఆధ్వర్యంలో గురువారం లయన్స్ క్లబ్ ఆవరణలో నిర్వహించారు. పేద బలహీన వర్గాలకు సేవ చేయాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ప్రతీ వారం చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ సమాజంలో సహాయం అవసరమైన కుటుంబాలను గుర్తించి సేవలు అందించడం తమ క్లబ్ ధ్యేయమని పేర్కొన్నారు. గత 12 ఏళ్ల నుండి పేద కుటుంబాలకు దుప్పట్లు వస్తువులు అందజేశారు. పేదల సంక్షేమం కోసం లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు జిఎల్ జగన్నాధరావు దొడ్డి రామ సుబ్రహ్మణ్యం బాదం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి తోట శ్రీ రాంజీ పరామర్శ

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 20..** జగ్గంపేట మండలం కాండ్రేగుల గ్రామంలో ఇటీవల మరణించిన తుంపాల అప్పారావు కుటుంబ సభ్యులను రాష్ట్ర వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఉభయగోదావరి జిల్లాల స్టూడెంట్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అధైర్య పడవద్దని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే అదే గ్రామంలో యాళ్ల రాంబాబు కుమార్తె ఇటీవల మరణించింది.ఆమె కుటుంబ సభ్యులను తోట శ్రీ రాంజీ పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వై. ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, కాకినాడ జిల్లా వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ వరపుల సూరిబాబు, జగ్గంపేట మండలం వై.ఎస్.అర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ విభాగం అధ్యక్షుడు బొద్దిరెడ్డి రాజేష్, కాండ్రేగుల గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తుంపాల వీర రాఘవులు,జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మేంబర్ బచ్చుల ఏసుబాబు అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### సదరం స్లాట్ బుకింగ్ ఆఫ్లైన్ కూడా

## అమలు చేయాలి

### - బుడితి సుజన్ కుమార్



**తణుకు (మనసులో మాట) నవంబర్ 20..** రాష్ట్రంలో దివ్యాంగులు తమ వైకల్యం శాతం నిర్ధారణ పరీక్షలు కోసం నెలలు తరబడి వేచి చూస్తూ అనేక ఇబ్బందులకు గురౌతున్నారు అని వైసిపి పశ్చిమ గోదావరి జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు బుడితి సుజన్ కుమార్ పేర్కొన్నారు.సదరం స్లాట్ బుకింగ్ ఆన్లైన్లో మాత్రమే అమలులో ఉన్నందున బుకింగ్ సమయాల్లో సాంకేతికమైన కారణాలుతో స్లాట్ బుకింగ్ ప్రక్రియ మధ్యలోనే నిలచిపోతుందని, అందువల్ల స్లాట్ బుకింగ్ పూర్తి కాకపోవడంతో దివ్యాంగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఎన్నో వ్యయప్రయాసలుతో అనేక శ్రమలు పడుతూ మీ సేవ సంస్థలు చుట్టూ తిరిగిన అంతిమంగా సాంకేతిక సమస్యలుతో బుకింగ్ ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోవడంతో నెలలు తరబడి తీవ్ర నిరాశతో దివ్యాంగులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని సుజన్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలి అని, సదరం స్లాట్ బుకింగ్ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ లో కూడా బుకింగ్ చేసుకునే విధంగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించాలని, అదే విధంగా నూతన పింఛన్లు కోసం నిరంతరాయంగా దరఖాస్తు చేసుకునే విధంగా తగు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా ఫించన్ దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు వెరిఫికేషన్ వెనువెంటనే పూర్తి చేసి ఫించన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### రేషన్ బియ్యం ఇప్పించండి

## మహాప్రభో...

### వృద్ధ దంపతుల ఆక్రందన



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 20:** ప్రతీ నెల ఇంటికి తీసుకువచ్చి ఇచ్చే రేషన్ బియ్యం గత నెల ఇవ్వకపోవడంతో వృద్ధ దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన తాళ్ళరేవు కు చెందిన ఎల్లా సుబ్బారావుకు 75 సంవత్సరాలు. వృద్ధాప్యం కారణంగా ఆయన కనీసం లేచి నుంచోలేని పరిస్థితి. అతని భార్య కూడా వృద్ధురాలు కావడంతో రేషన్ షాపుకు వెళ్లి బియ్యం తీసుకోలేని దుస్థితిలో ఉన్నారు. స్థానిక షాపు నెంబర్ 2 కు చెందిన డీలర్ ప్రతినెల ఇంటికి పంపేవారని అక్టోబర్ నెలలో బియ్యాన్ని పంపలేదన్నారు. అడిగితే వచ్చి తీసుకు వెళ్ళమని నిర్లక్ష్యంగా చెప్పాడన్నారు. మీకు బియ్యం దానంగా ఇస్తున్నామని, అవి కూడా తెచ్చి ఇవ్వాలా అనడంపై వృద్ధులు తీవ్ర మనోవేదన గురయ్యారు. తన తమ్ముడు ఉంటే తెచ్చేవాడని అతను ఇటీవల మృతి చెందాడని సుబ్బారావు దంపతులు బోరున విలపించారు. దీనిపై డిప్యూటీ తాసిల్దార్ ఎం సూరిబాబును వివరణ కోరగా, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటికి తీసుకువెళ్లి రేషన్ ఇవ్వాల్సి ఉందని, ఎందుకు ఇవ్వలేదో విచారిస్తామన్నారు.రేషన్ డీలర్ నిర్లక్ష్యం ఉంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

### ఎంపీపై గల్లీ స్థాయి

## సిల్లీ కాంగ్రెస్ నాయకులు విమర్శలా?

- ఎంపీ పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు..
- కాంగ్రెస్ నాయకుల నిరాధార విమర్శలు హాస్యాస్పదం
- ఎంపీ అంటే రాజమండ్రికి పరిమితం కాదని తెలుసుకోండి
- జిల్లాకు ఏది అవసరమో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి తెలుసు
- ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమన్వయంతో అభివృద్ధి జరుగుతోంది
- రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి చర్యలు
- ఎంపీ చొరవతోనే రాజమండ్రి నుంచి ఢిల్లీ, ముంబై, తిరుపతికి విమానం సర్వీసులు
- ఎమ్మెల్సీ సోము వీర్రాజును దుర్భాషలాడిన మార్గాని భరత్ కారు డ్రైవరుపై పోలీసులకు ఫిర్యాదు
- మీడియాతో జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** దేశంలోను, రాష్ట్రంలోను కనుమరుగై ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిపై నిరాధార, అసత్య ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని జిల్లా బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర హితవు పలికారు. ఎంపీ అంటే ఒక్క రాజమండ్రికే పరిమితం కాదని దేశానికి రాష్ట్రానికి సంబంధించిన బాధ్యతలు ఉంటాయని అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ పురందేశ్వరి కామన్‌వెల్త్ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొని దేశ ప్రతిష్ఠను, రాజమండ్రి ప్రతిష్ఠను ప్రపంచ దేశాలకు చాటారని, ఆపరేషన్ సిందూర్ విషయంలో మన దేశ విధానాన్ని యూరప్ దేశాలకు సమర్థవంతంగా తెలియజేయగలిగారని అన్నారు. కానీ గల్లీ స్థాయి సిల్లీ కాంగ్రెస్ నాయకులు కూడా ఎంపీ పురందేశ్వరిపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత దగ్గుబాటి పురందేశ్వరి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ నిధులు తెస్తున్నారని ఆయన వివరించారు. రూ.270 కోట్లతో రాజమండ్రి రైల్వే స్టేషన్ 4, 5, 6 ప్లాట్ ఫారాల అభివృద్ధికి చర్యలు చేపట్టారని, తూర్పు స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, కుంభమేళకు దీటుగా గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారని పిక్కి నాగేంద్ర చెప్పారు. జాతీయ రహదారుల అభివృద్ధికి, కొవ్వూరు-నల్లజర్ల, దేవరపల్లి -ఖమ్మం గ్రీన్ చానల్ కు కృషి చేశారని, రాజమండ్రి నుంచి ఢిల్లీ ముంబై తిరుపతికి విమానం సర్వీసులు ప్రారంభమయ్యేలా చొరవ చూపారని ఆయన చెప్పారు. రాజమండ్రి మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాకు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. పని పూర్తిచేసి చెప్పడం బీజేపీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు అలవాటని అన్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ కారు డ్రైవరు ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై దుర్భాషలాడడం తగదని అతనిపై చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశామని పిక్కి నాగేంద్ర చెప్పారు. ఈవీఎం గోదాములను ఎంపీ పురందేశ్వరి మేనేజ్ చేస్తున్నారని ఆరోపించడం అవగాహన రాహిత్యమని, ఓటు చోర్ ప్రచారంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇలాగే దెబ్బతిన్నారని పిక్కి నాగేంద్ర గుర్తు చేశారు. ఇకపై బీజేపీ నాయకులపై తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, యెనుముల రంగబాబు, వీరా వీరాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణంరాజు, ఎస్ సూర్య కిరణ్, ఏనాపు యేసు, కందికొండ రమేష్, తగరం సురేష్, బండి ప్రసాద్, రవిశంకర్, రత్నారెడ్డి పాల్గొన్నారు.

## కందుకూరి వీరేశలింగం ఆశయాలను కాపాడతాం

- ఉమెన్స్ కాలేజీ హాస్టల్ ఎవరి పరిధి అనేది పరిష్కరిస్తాం - విద్యాశాఖ డైరెక్టర్, కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకెళ్లాం
- ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదు
- ఎస్కేఆర్ ఉమెన్స్ కాలేజీ ఎంబీఏ విద్యార్థినికి రూ.30 వేలు సాయం
- పీ 4 కింద ఇచ్చిన డాక్టర్ యాళ్ల ప్రదీప్ బృందాన్ని అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ఎంబీఏ కాలేజీ విద్యార్థిని నీలం మౌని భావానికి రూ.30 వేలను హితకారిణి సమాజం చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ , ఆయన మిత్ర బృందం సాయం చేయడం పట్ల రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఎమ్మెల్యే వాసు తన కార్యాలయంలో ఈ నగదును విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ మౌనిక విద్యావసరాల కోసం డాక్టర్ ప్రదీప్ బృందం దత్తత తీసుకుని పీ 4 కార్యక్రమం కింద ఈ సొమ్ము అందజేయడం అభినందనీయమని అన్నారు. కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయాలను కాపాడతామని ఎమ్మెల్యే వాసు అన్నారు. రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలో ఉన్న హాస్టల్ కాలేజీ పరిధిలో ఉందా, హితకారిణి సమాజం పరిధిలో ఉందా అనే విషయంపై భిన్నాభిప్రాయం వచ్చిన నేపథ్యంలో కాలేజీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, అలాగే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య వివరించినట్లు ఆయన తెలిపారు. 2022లో వచ్చిన జీవో, తదుపరి వచ్చిన ఉత్తర్వులు అన్నీ పరిశీలించి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం ఇవ్వనున్నారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. హాస్టల్ ఎవరి పరిధిలోకి వస్తుందనే విషయంలో ఎలాంటి నిర్ణయం వచ్చినా ఒకరికొకరు సమన్వయం చేసుకుని సహకరించుకుని పనిచేయాలన్నదే తమ ఉద్దేశ్యమని ఎమ్మెల్యే వాసు చెప్పారు. అందుకే ఇటు హితకారిణి సమాజం వారితో, అటు కాలేజీ ప్రిన్సిపాల్ తో మాట్లాడినట్లు ఆయన చెప్పారు. అంతిమ ధ్యేయం వీరేశలింగం ఆశయాలను నెరవేర్చడమే కావాలన్నారు. ఎందుకంటే హాస్టల్ నిర్వహణ అనేది లాభం కోసం చేసేది కాదని, అందుకే దీన్ని రాజకీయ కోణంలో చూడటం తగదని అన్నారు. ఎవరి పరిధిలో వాళ్ళు పనిచేయడం బాధ్యత అని, మంచి చెడులు ఆలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో హితకారిణి సమాజం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### భవన నిర్మాణ సంక్షేమ పథకాలు

## అమలు చేయాలని ధర్నా

- కూటమి ఎన్నికల హామీని నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తాం
- సిఐటియు కాకినాడ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషుబాబ్జి, చెక్కల రాజ్ కుమార్



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20..** ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ గెలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్ షన్మోహన్ సగిలి కి స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేయగా పరిష్కరిస్తామని తెలిపారన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషాబాబ్జి చెక్కల రాజ్ కుమార్ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిట్ల శ్రీన , రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ఎన్నికల హామీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయడానికి 18 నెలల సమయం ఎందుకు పడుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల కుటుంబాలు ఆర్థిక సహకారం కోసం ఎదురు చేస్తున్నాయని, అందుకు ప్రభుత్వం ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే కార్మికులు దాచుకున్న నిధులు 3 వేల కోట్లు సంక్షేమ బోర్డులో నిల్వ ఉన్నాయని, ప్రమాదాలు, అనారోగ్యంతో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు బోర్డు సహాయం కోసం ఎదురుచూస్తున్నాయని తక్షణం 1214 మెమో సర్కులర్ రద్దుచేసి సంక్షేమబోర్డు పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతీ భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని కలుస్తూ కూటమి ప్రభుత్వ తాత్సారాన్ని నిర్లక్ష్యాన్ని వివారిస్తామని భవన నిర్మాణ కార్మికుల ఓట్లే పంచాయితీ తీర్పును ప్రభావితం చేయనున్నామని హెచ్చరించారు. ఇసుక సిమెంట్, ఐరన్ అందుబాటు రేట్లలో ఉన్నా కూడా నిర్మాణాలు జరగక కార్మికులకు ఉపాధి కరువయ్యిందని తక్షణం ఇళ్ల నిర్మాణానికి లోన్లు మంజూరు చేయడంద్వారా కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఇప్పటికైనా కూటమి చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల హెచ్చరికను పట్టించుకోకపోతే మంత్రులను తిరగనివ్వకుండా అడ్డుకుంటామని అంతవరకు తెచ్చుకోకుండా పెండింగ్ క్లైములు బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సంఘం నాయకులు తెలగరెడ్డి జీవా ఆకుల సత్యన్నారాయణ వెల్లంకి సత్యన్నారాయణ చీకట్ల సాంబశివ సీరం సత్తిబాబు కొల్లి సత్తిబాబు బోరా సత్తిబాబు పప్పుల వీరబాబు వీసం ఆనందరావు దేగల సత్యన్నారాయణ కరణం విశ్వనాథం గడిగట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



### పోలవరం నిర్వాసితులకు

## అండగా కాంగ్రెస్

- 89 వేల మందికి పరిహారం చెల్లించాలి
- అప్పటి వరకు కాంగ్రెస్ పోరాటం ఆపేదే లేదు
- డిసెంబర్ మొదటి వారంలో వైఎస్ షర్మిల పోలవరం ప్రాజెక్టు సందర్శన
- పీసీసీ ఉపాధ్యక్షుడు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్ మార్టిన్ లూథర్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** పోలవరం ప్రాజెక్టు ముంపు వల్ల నష్టపోతున్న 89 వేల మంది నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ, నిర్వాసితుల అధ్యయన కమిటీ చైర్మన్, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ డిమాండు చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ నియమించిన తమ కమిటీ పోలవరం నిర్వాసితుల సమస్యలను తెలుసుకుంటోందని, ఈ నెల 18 న గత ఆరు నెలలకు సంబంధించిన కమిటీ ప్రగతిపై సమీక్ష చేశామని చెప్పారు. తొలుత పోలవరం ఎత్తు 45.72 మీటర్లని దీని వల్ల 89 వేల మంది నిర్వాసితులవుతున్నారని, వీరందరికీ రూ.55 వేల కోట్లు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉందని వివరించారు. కానీ ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించి 38 వేల మంది నిర్వాసితులకు రూ.30 వేల కోట్లు మాత్రమే పరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల రూ.25 వేల కోట్లు ఎగవేయడానికి ప్రభుత్వం చూస్తోందని తద్వారా సుమారు 50 వేల మంది నిర్వాసితులు నష్టపోతారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ ఆర్ ఆర్ ప్యాకేజీ అందే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుందని మార్టిన్ లూథర్ స్పష్టం చేశారు. పోలవరం ఎత్తు 41.15 మీటర్లకు తగ్గించడం వల్ల ప్రాజెక్టు ఎత్తిపోతల అవుతుంది తప్ప బహుళార్ధసాధక ప్రాజెక్టు అవ్వదని ఆయన విమర్శించారు. దీని ప్రకారం ఇంత వరకు కేవలం 25.75 శాతం మాత్రమే ఆర్.ఆర్. ప్యాకేజీలో పరిహారం అందిందని, 75 శాతం మందికి ఇంకా చెల్లించాల్సి ఉందని ఆయన చెప్పారు. డిసెంబరు మొదటి వారంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వస్తున్నారని, నిర్వాసితులతో మాట్లాడతారని మార్టిన్ లూథర్ తెలిపారు. అధ్యయన కమిటీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గిస్తే పంపులు పెట్టి నీరు తోడాలని, వైజాగ్, కృష్ణా జిల్లాలకు సహజంగా నీరువెళ్ళదని అన్నారు. ఈ ప్రాజెక్టు 2026 అక్టోబరు నాటికి పూర్తవుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోందని, అప్పటికీ కాక పోయినా గోదావరి పుష్కరాల సమయానికి పూర్తవుతుందని, ఇప్పటికే 80 శాతం పూర్తి చేశారని చెప్పారు. ప్రాజెక్టు ఎత్తు తగ్గించి రూ.25 వేల కోట్లు పరిహారాన్ని ఎగవేయాలని కేంద్రం చూస్తోందని ఆయన మండిపడ్డారు. ఎత్తు తగ్గించినా ఏపీ ఎంపీలు కనీసం ప్రశ్నించడం లేదని టీజే విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. ముంపు ప్రాంతంలోని 89 వేలమంది నిర్వాసితులకు ఆర్.ఆర్. ప్యాకేజీ ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురలీధర్, నాయకులు బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, కొవ్వూరి శ్రీనివాసరావు, కిషోర్ జైన్, నల్లా వీర్రాజు, బత్తిన చంద్రరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


## గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 20..** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభలో ముఖ్య అతిథులు గా వాడపల్లి వెంకటేశ్వర ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఎంపీడీవో, బి.కే.ఎస్.ఎస్. వెంకట రామన్, మండల విద్యాధికారి, పివి ప్రసాద్ రావు, ఆత్రేయపురం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు, ముదునూరి రామభద్ర రాజు, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ వి.ప్రసాద్ రాజు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని పుస్తక పఠనం ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఉద్యోగం సంపాదించే స్థాయి నుండి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి కి ఎదగాలని టెక్నాలజీ కొంత వరకే సాయపడుతుందని పుస్తక పటం ద్వారా సంపాదించే జ్ఞానం అన్ని విధాల ఉపయోగపడుతుందని అన్నారు. మేము గ్రంథాలయాల్లో సభ్యులుగా చేరి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని సంపాదించి ఈ ఉన్నత స్థాయికి చేరామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు రామకృష్ణ, ఉపాధ్యాయులు చిప్పాడ సత్యనారాయణ. పోటీలలో గెలుపొందిన విజేతలు అందరికీ ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. గ్రంథాలయాధికారి టి. నమశివాయ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి

### - కడియం, రూరల్ మండలాల్లో నూతనంగా పార్టీ పదవులు పొందిన పలువురు నాయకులతో చెల్లుబోయిన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** వైఎస్సార్ సీపీలో ఇటీవల నూతనంగా పదవులు పొందిన ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ సూచించారు. గురువారం ఆయనను ఇటీవల పార్టీలో పదవులు పొందిన నేతలు గజమాల, పూలబొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ మీ మీ గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర రైతు విభాగ సంయుక్త కార్యదర్శి వెలుగుబంటి అచ్యుతరామ్, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి ఈలి గోపాలం, కడియం మండల ఉపాధ్యక్షుడు సంగీత వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీలు మార్గాని బలరామ్, దాసరి శ్రీను, మండల యువజన విభాగ సెక్రటరీలు వీరపల్లి సాల్మన్, బొంతా వెంకట నాయుడు, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మౌలాలి, రూరల్ మండల సెక్రటరీ కుప్పాల రాంబాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్ము శ్రీను తదితరులు చెల్లుబోయినను సత్కరించిన వారిలో ఉన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



దేవాలయాల్లో నాయీబ్రాహ్మణులకు

## బాజా భజంత్రీ ఉద్యోగ అవకాశం

**- జీఓ విడుదల పట్ల రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు హర్షం**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవదాయ, ధర్మదాయ శాఖకు సంబంధించి రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఖాళీగా వున్న నాయీబ్రాహ్మణ వృత్తి ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రకటన విడుదల చేయడం పట్ల రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో ఆలయ ఉత్సవాలు పండుగలకు సంబంధించి సన్నాయి మేళం, భాజా భజంత్రీలు వంటి పోస్టుల భర్తీకి సంఘ పరంగా తాము అనేక పర్యాయాలు ప్రభుత్వానికి వినతులు పంపామన్నారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం.. ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకోవడం ఆనంద దాయకమన్నారు. నాయీబ్రాహ్మణులలో బాజా బజంత్రీ, సన్నాయి వంటి వృత్తి కళాకారులు ఈ సాంప్రదాయ పోస్టులకు అర్హులన్నారు. వాటితో పాటు ఇతర ధార్మిక సిబ్బంది నియామకానికి అర్హులైన నాయీబ్రాహ్మణ నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టులు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ 6(ఏ) దేవాలయాలలో ఉంటాయని, నియామకానికై అర్హులైన అభ్యర్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్యోగాల ఎంపిక విధానం లిఖిత, మౌఖిక పరీక్షలు ఆయా విభాగాలలో నిపుణులైన వారిచే పారదర్శకంగా జరుగుతాయన్నారు. సంబంధిత పోస్టుల వివరాలు, వాటికి కావలసిన అర్హతలు, వయో పరిమితి, పరీక్ష రుసుము, తదితర వివరముల కొరకు ఆన్ లైన్లో www.apendts.religiousrecruitment.in వెబ్ సైట్ లో డిసెంబరు 21లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలన్నారు. పోస్ట్ ద్వారా గాని స్వయంగా గాని సమర్పించే దరఖాస్తులు స్వీకరించబడవని దేవదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ స్పష్టం చేశారని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు దళారులను నమ్మ వద్దని, అభ్యర్థులు గతంలో వారి పరిధిలోని దేవాలయాల్లో సేవలు అందించి ఉంటే అనుభవ ధ్రువీకరణ పత్రం ఇంటర్వ్యూ సమయంలో చూపించవచ్చని బీజేపీ రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ కో కన్వీనర్, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు సూచించారు.

## వాడపల్లి ఆలయ హుండి లెక్కింపు లో రూ, 60వేలు చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

**ఆత్రేయపురం (మనసులో మాట )నవంబర్ 20,** వాడపల్లి వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు లో రామచంద్రాపురం మండలం, వేగాయమ్మపేట గ్రామానికి చెందిన వాసంసేట్టి శ్రీనివాసరావు, సిబ్బంది కళ్లుగప్పి రూ, 60వేలు అపహరించాడు , ఆలయ సహాయ కమిషనర్, నల్లం సూర్య చక్రదర్ రావు, సిబ్బంది, పోలీసులకు అప్పగించారు. రావులపాలెం రూరల్, సి.ఐ.విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై, ఎస్, రాము కేసు దర్యాప్తు చేసి ముద్దాయి ని అరెస్ట్ చేసి కొత్తపేట కోర్టుకు తరలించారు. మేజిస్ట్రేట్ జస్వంత్ యాదవ్ ముద్దాయికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించగా, ముద్దాయిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కు తరలించారు.

## ఉపాధి గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

**కాజులూరు (మనసులో మాట) నవంబర్రు 20..** ఉపాధి హామీ గ్రామసభలు శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జె రాంబాబు తెలిపారు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాంబాబు ఒక ప్రకటనలో తెలుపుతూ శనివారం మండలంలోని 26 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ గ్రామ సభలలో ఉపాధి పనులు అవసరం లేనివారిని , గ్రామానంతరం వెళ్లిన వారిని తొలగించి ఉపాధి పనులు కావలసిన వారిని గుర్తించి ఈ కేవైసీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. 2026 27 సంవత్సరానికి సంబంధించి గ్రామాలలో గుర్తించిన పనులను గ్రామసభ దృష్టికి తీసుకు రావడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలకు సంబంధించి శనివారం ఉదయం 10 గంటలకు పల్లిపాలెం , తిప్పరాజుపాలెం, శలపాక ,పెనుమల్ల ,అంద్రంగి ,కుయ్యేరు, శీల ,నామవానీపాలెం ,గొల్లపాలెం, మతుకుమిల్లి పంచాయతీల వద్ద, 11 గంటల 30 నిమిషాలకు చేదువాడ,తణుకువాడ ,తనుమళ్ళ ,దుగ్గుదురు ,అయితపూడి ,ఉప్పుమిల్లి ,బంధనపూడి ,టీ .మామిడాడ , పంచాయతీల వద్ద మధ్యాహ్నం రెండు గంటలకు కోలంక , కాజులూరు ,ఆర్యవటం ,జగన్నాథగిరి , ఒంటితాడి , పెదలంక , మంజేరు, తర్లంపూడి గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులు ఉపాధి సిబ్బంది ఆధ్వర్యంలో ఈ గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి కూలీలు ఈ గ్రామసభలకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యం




**కాజులూరు (మనసులో మాట) నవంబరు 20** సమ సమాజ నిర్మాణానికి, పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి జాన్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన కాజులూరు గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథాలయ అధికారి కాదా ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి జాన్ మాట్లాడుతూ పూర్వకాలం నుండి గ్రామాలలో సాంకేతిక విప్లవం లేని నాటి నుండి గ్రంథాలయలే కీలకంగా ఉన్నాయని నాటి పరిస్థితుల్లో పట్టణాల్లో కొన్ని గ్రామాల్లో గాని ప్రజలకు అంత సౌకర్యంగా లేని సమయంలో కూడా ప్రజలు గ్రంథాలయాలకు వెళ్లి గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధించారని తెలిపారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా సృజనాత్మకత, ఆలోచన ధోరణి పెరుగుతుందన్నారు. సహకార సంఘ అధ్యక్షులు యాళ్ల వెంకటరమణ మాట్లాడుతూనేటి ఆధునిక యుగం లో సెల్ ఫోన్లకు బానిసల య్యారని, వాటిని విడిచిపెట్టి పుస్తక పఠనంపై యువత దృష్టి సారించాలన్నారు. మాజీ ఎంపీపీ బాలకృష్ణ రావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం దొరుకుతుందన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ- లైబ్రరీలు విజ్ఞానానికి బాగా ఉపయోగపడతాయి అన్నారు. ప్రజా గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి అయ్యంగి వెంకట రమణయ్య అప్పట్లోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించి స్థాపించారన్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు దివంగత గ్రంథాలయాధికారి అన్యం గోవిందు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రవాస భారతీయుడు అన్యం శ్రీరామచంద్రమూర్తి విద్యార్థులకు పాఠశాలలో ఉపయోగపడే బహుమతులను ముఖ్య అతిథులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు కోటి పాఠశాల కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు వినాయక పాఠశాల కరస్పాండెంట్ తరగతి కిషోర్ స్థానిక నాయకులు చోడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తణుకు పురుషుల శాఖా గ్రంథాలయంలో

## ఘనంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవం





**తణుకు( మనసులో మాట)నవంబర్ 2 0** దాతల సహకారంతో తణుకు పురుషుల శాఖా గ్రంథాలయం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు చెప్పారు. గురువారం ఉదయం, గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.సభకి అతిథిగా పాల్గొన్న స్థానిక ఇంపల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కలగ నాగ వెంకట రామ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, గ్రంథాలయాలు సందర్శించి విజ్ఞానం సంపాదించాలని హితవు పలికారు.సభలో అతిథులుగా తణుకు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు గమిని రాంబాబు, తణుకు పట్టణ జనసేన అధ్యక్షుడు కొమ్మిరెడ్డి శ్రీనివాసు, తణుకు పట్టణ బి.జె.పి. అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, తారకాపురి లయన్స్ క్లబ్ డైరెక్టర్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు బెజవాడ రామ సూర్యారావు (సూరి), తణుకు మానవత సంస్థ అధ్యక్షుడు కడించర్ల రాజ రాజేశ్వరరావు, ఇంపల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కలగ నాగ వెంకట రామ్ కుమార్, మానవత జిల్లా మాజీ అధ్యక్షుడు ఎస్.వి.సతీష్ బాబు, గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు వేదికను అలంకరించారు. గ్రంథాలయంలో కుర్చీలు కొనుగోలు నిమిత్తం ఐదువేల రూపాయలు దానం చేసిన దాత జవ్వాది లక్ష్మి ని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రంథాలయాధికారి సత్కరించారు. వారం రోజులుగా, వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, చిత్రలేఖనం, నీతి కథలు, వక్తృత్వం, దేశ భక్తి గేయాల పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ లందరూ వారి చేతుల మీదుగా జ్ఞాపికలు, ధ్రువపత్రాలు, పుస్తకములు, పెన్నులు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు దేశ భక్తి గేయాలు ఆలపించారు.ఈ వారోత్సవాల ముగింపు సభలో సినీ గేయ రచయిత్రి పప్పొప్పు విజయలక్ష్మి మొత్తం నూట యాభై పుస్తకాలు గ్రంథాలయానికి బహుమతిగా అందజేశారు.కార్యక్రమంలో చివరిగా కొమ్మిరెడ్డి శ్రీనివాస్, బొల్లాడ నాగరాజులను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, అతిథులు దుశ్శాలువాలు, జ్ఞాపకాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్, వాకర్స్ క్లబ్ నాయకుడు కోడూరి ఆంజనేయులు, మానవత నాయకులు ఆలపాటి సుబ్బారావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ తెలుగు పండితులు వాడపల్లి విశ్వేశ్వరరావు, లైబ్రేరియన్ గుత్తికొండ కృష్ణారావు, గుత్తికొండ ప్రవంతి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు మునుకుట్ల ఉమా జ్యోతి, సినీ గేయ రచయిత్రి పప్పొప్పు విజయలక్ష్మి, ప్రముఖ కవి వి.ఎస్.వి. ప్రసాద్, ప్రముఖ కవయిత్రి జవ్వాది లక్ష్మి, పి యం పి డాక్టర్ ఎస్. శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ రాగాల పృథ్వీ నారాయణ ప్రభృతులు, చదువరులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బహుమతులు కొనుగోలు చేయు నిమిత్తం ఆర్థిక సహకారం అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు వావిలాల సరళాదేవి, తణుకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు గమిని రాంబాబు, ప్రముఖ న్యాయవాది గుడిమెట్ల వీర్రెడ్డి, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకుడు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ ప్రభృతులను, గ్రంథాలయానికి కుర్చీలు కొనుగోలు చేయు నిమిత్తం ఆర్థిక సాయం చేసిన జవ్వాది లక్ష్మి లను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మరియు గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు, గుత్తికొండ ప్రవంతి అభినందించారు.

సౌదీ అరేబియాలో ప్రమాద సంఘటనపై

# చెల్లుబోయిన దిగ్భ్రాంతి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** సౌదీ అరేబియాలో బస్సు ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో 42మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ అన్నారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో బొమ్మూరులోని పార్టీ కార్యాలయంలో సౌదీ అరేబియాలో ప్రమాద సంఘటనలో మృతులకు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ మక్కా నుంచి మదీనా వెళ్తున్న మార్గంలో జరిగిన ఈ దుర్ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఉమ్రా యాత్రికులు మృతిచెందడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకుశాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ అల్లాహ్‌ను రూరల్ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రార్థించామన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మీర్జా మౌలాలి, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండీ హమీద్ బాషా, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే ఇబ్రహీం బాషా, అధికార ప్రతినిధి ఎండీ కరీం బాషా, కార్యదర్శులు ఎస్.కె మౌలాలి, ఎండీ మస్తాన్ బేగ్, ఎస్ కే మీరావలి, రూరల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ఖానా రూరల్, కడియం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే మహబూబ్ (బాజీ ), ఎండీ సర్కార్ బాషా, మండల యువజన విభాగం కార్యదర్శి ఎస్‌కే నన్ను, రజా మస్జిద్ అధ్యక్షుడు హాజీ జిలాని, ఇమామ్ ఇర్షాద్, షకీలా బేగం షరీఫ్, అబ్దుల్ రెహమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ జాకీర్ హుస్సేన్, మీర్జా నిషార్ అబ్బాస్, షేక్ బాషా, షేక్ ముస్తఫా, షేక్ చిష్టి, షేక్ రెహమాన్, వివిధ విభాగాల నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో

## బాలల హక్కు దినోత్సవం ఘనంగా వేడుకలు



**అడ్డతీగల (మనసులో మాట) నవంబర్ 20..** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవం బాలల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించు కొని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కమీషన్ రంపచోడవరం నియోజకవర్గం ఇన్ ఛార్జ్ కోదండ వాసవి మరియు యాంటి కరప్షన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బాదా మోహన్ ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోదండ వాసవి మాట్లాడుతూ ఈ దేశ భవిష్యత్ కి భావి భారత పౌరులైన బాలలే పట్టుగొమ్మలని బాలల్ని కొనియాడారు.బాలలు తమ హక్కుల్ని కాపాడుకుంటూ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించాలని ఉద్బోదించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికి బాలల హక్కుల పై అవగాహన కల్పించారు.అనంతరం ప్రతీ ఒక్క విద్యార్థికి పెన్నులు పంచారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు,సిబ్బంది పాల్గొన్నారు.

# జర జాగ్రత్త... సైబర్ వల

**- విశ్రాంత ఉద్యోగులే లక్ష్యం గా సైబర్ మోసాలు**
**- డిజిటల్ అరెస్ట్ అనేదే లేదు**
**- అప్రమత్తం గా ఉండాలంటున్న పోలీసులు**

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 20:** స్వయంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'డిజిటల్ అరెస్ట్' అనేది ప్రభుత్వ విధానమే కాదని స్పష్టంగా చెప్పినా ప్రజలకు ఇంకా అవగాహన రావడంలేదు. కొంతమంది ఇంకా ఈ డిజిటల్ అరెస్ట్ భయంతో సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్నారు. తరచూ కోనసీమ జిల్లాలలో ఇటువంటి సంఘటనలే జరుగుతున్నాయి. ఇలాంటిదే భారీ మోసం వెలుగుచూసింది... డిజిటల్ అరెస్ట్ పేరిట భయపెట్టి డబ్బులు నొక్కేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. గతంలో మండపేట కి చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి నుండి ఏకంగా రూ 80 లక్షలు దోచుకున్నారు. తాజాగా డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం లో ముమ్మిడివరం విశ్రాంత మండల విద్యా శాఖాదికారి అకౌంట్ నుండి మూడు ధపాలుగా అకౌంట్ నుండి రూ. 34.60 లక్షలు కాజేశారు.

**అసలేం జరిగింది?**

ముమ్మిడివరం లో రిటైర్డ్ గవర్నమెంట్ ఉద్యోగికి ఇటీవల పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి చేస్తున్నామంటూ ఓ ఫోన్ కాల్ వచ్చింది. మహారాష్ట్ర లో ఒక ఏ టి ఎం కుంభ కోణం వ్యవహారంతో సంబంధముందని బెదిరించి సదరు ఉద్యోగిని భయపెట్టారు. మీ ఆదార్ కార్డు నంబర్ తో లింక్ అయివున్న ఫోన్ నెంబర్ ద్వారా భారీగా ఆర్థిక అవకతవకలు జరిగాయని తెలిపారు. ఈ క్రమంలో కొన్ని బ్యాంక్ అకౌంట్స్ కూడా సీజ్ చేశామని... అందులో మీ అకౌంట్ కూడా ఉందంటూ రిటైర్డ్ ఉద్యోగిని మాటలతోనే భయపెట్టారు.

ఇలా సదరు రిటైర్డ్ ఉద్యోగి భయపడ్డాడని గ్రహించిన సైబర్ నేరగాళ్లు మరింత రెచ్చిపోయారు. అతడి ఫోన్ నెంబర్ కు ఆన్లైన్ కాల్ చేసి పోలీస్ అంటూ ఓ వ్యక్తి మాట్లాడాడు... నీతో పాటు కుటుంబసభ్యులపై కూడా అరెస్ట్ వారెంట్ జారీ అయ్యిందని... అందరికీ జైలుశిక్ష తప్పదని మరింత భయపెట్టాడు. డిజిటల్ అరెస్ట్ చేశామని... ఈ విషయం ఎక్కడా బైటపెట్టవద్దని... తాము చెప్పినట్లు చేస్తే ఈ కేసునుండి బైటపడేస్తామని సూచించారు.

సైబర్ నేరగాళ్ళు చెప్పిందంతా నమ్మిన సదరు రిటైర్డ్ ఉద్యోగి భయంతో వాళ్ళు ఎలా చెబితే అలా చేశారు. ఇలా అతడి వద్ద రూ. 34.60 లక్షలు రూపాయలు లాగేశారు. అయితే తర్వాత ఇలాంటి మోసాల గురించి తెలుసుకున్న రిటైర్డ్ ఉద్యోగి తాను కూడా ఇలాగే మోసపోయానని గుర్తించాడు. అసలు పోలీసులు 'డిజిటల్ అరెస్ట్' చేయరని తెలుసుకున్న రిటైర్డ్ ఉద్యోగి తనకు జరిగిన మోసం గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా బాధితుడు చాలా ఆలస్యంగా స్పందించాడు... అయితే పోలీసులు అతడినుండి ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు ప్రారంభించారు.

సైబర్ నేరగాళ్ల ప్రస్తుతం ఎక్కువగా సీనియర్ సిటిజన్స్ ను టార్గెట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. కొందరు నిజంగా పోలీసులే ఫోన్ చేశారని నమ్మి మోసపోతున్నారు... తర్వాత సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయామని తెలిసినా పరువు పోతుందని కొందరు, భయంలోనే ఉండి మరికొందరు ఈ విషయాన్ని బైటపట్టడంలేదని పోలీసులు అంటున్నారు. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు మరింత రెచ్చిపోతున్నారని పోలీసులు అంటున్నారు. అయితే సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ముమ్మిడివరం ఎస్ ఐ జ్వాలా సాగర్ తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ అనేదే ఉండదని... పోలీసులమని ఫోన్ చేసి బెదిరిస్తే భయపడవద్దని సూచిస్తున్నారు. నిజంగా పోలీసులే ఫోన్ చేశారని అనుమానంగా ఉంటే దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి విషయం తెలుసుకోవాలి... అంతేగాని భయపడి అకౌంట్ డిటెయిల్స్ గాని, డబ్బులు గాని ఇవ్వకూడదని పోలీసులు సూచిస్తున్నారు.ఈ విషయం పై కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

జిల్లాస్థాయి ఆటల పోటీలలో సత్తా చాటిన

## రౌతులపూడి హై స్కూల్ విద్యార్థులు



**రౌతులపూడి, (మనసులో మాట )నవంబర్ 20..** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో రౌతులపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా సాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు కోళ్ల రాంబాబు తెలిపారు. పురుషుల విభాగంలో అథ్లెటిక్స్ షార్ట్ పుట్, డిస్క్ త్రో లో పైల శ్రీనివాస్, మహిళల విభాగంలో డిస్క్ నందు గాడి రమణమ్మ జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోళ్ల రాంబాబు తెలిపారు, ఈ సందర్భంగా ఈ క్రీడలకు ఎంపికైన విద్యార్థుల ను స్కూల్ చైర్మన్ షేక్ సలీమ్, స్కూలు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.ద

సమ సమాజ నిర్మాణానికి

## పురోభివృద్ధికి జ్ఞానమే మూలం

**- గ్రంథ పఠనం ద్వారానే జ్ఞాన సముపార్జన సాధ్యం**
**- సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి**



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 20..** సమ సమాజ నిర్మాణానికి పురోభివృద్ధికి జ్ఞానమే మూలమని, గ్రంథాలయాల వినియోగం ద్వారా పుస్తక పఠనం అలవర్చుకొని విజ్ఞానవంతులు కావాలని సత్యం వాసంశెట్టి పౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. స్థానిక రత్నం పేట హైస్కూల్ ఆవరణలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ గ్రంథాలయ అధికారి జి వి వి ఎన్ త్రినాధ్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రంథాలయ సందర్శన చేయడం, పుస్తక పఠనం ద్వారా మెరుగైన అభివృద్ధి సాధిస్తారని అన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా సృజనాత్మకత, ఆలోచన ధోరణి పెరుగుతుందన్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి వినియోగంలో తెచ్చేందుకు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. రత్నంపేట హైస్కూల్ హెచ్ఎం పద్మావతి విద్యార్థుల కోసం డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యుగం సెల్ ఫోన్లకు బానిసల య్యారని, వాటిని విడిచిపెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ఏ ఎం సి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు ఉపయుక్తమైన సమాచారం దొరుకుతుందన్నారు. డిజిటల్ లైబ్రరీలు, ఈ- లైబ్రరీలు విజ్ఞానానికి బాగా ఉపయోగపడతాయి అన్నారు. రత్నంపేట హై స్కూల్ హెచ్ఎం ఎన్ ఎస్ పద్మావతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి అయ్యంగి వెంకట రమణయ్య అప్పట్లోనే గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించి స్థాపించారన్నారు. అనంతరం ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించిన 58 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షుడు చందమామ వాసు, వార్డు కౌన్సిలర్ తోట అమ్మాజీ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# ఆమ్మో... గుడ్డు

## గుడ్ ఆహారం గుడ్డే

### సామాన్యులకి అందనంత గుడ్డు ధర



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 20:** గుడ్డు వెరి గుడ్ అనేవారు కానీ.. కోడిగుడ్డు ధరలు పెరుగుతున్న విధానం చూస్తుంటే వెరీ బ్యాడ్ అనుకుంటున్నారు. మాంసాహారం భుజించలేని సామాన్యులకు గుడ్లు అందుబాటులో ఉండేవి. కానీ గుడ్డు ధర ఉన్నట్టు ఉండి అమాంతంగా పెరిగి పోతుండడంతో చికెన్ ధరలకు చేరుకుంటుంది. జిల్లాలో కోడిగుడ్డు రిటైల్ ధర గత కొన్ని రోజుల కింద రూ.5 నుంచి రూ.6.50 వరకు ఉండగా ప్రస్థుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.8కి చేరిపోయింది.

**సామాన్యుల దుస్థితి..**

గత వర్షాకాలంలో కనీ విని ఎరుగని రీతిలో వర్షాలు కురిశాయి. కురిసిన అతివృష్టితో కూరగాయలు అంతంత మాత్రమే అందుబాటులోకి వస్తుండడంతో కూరగాయ ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. కిలో టమోటా రూ.50కాగా వంకాయలు కిలో రూ.120, బీరకాయలు రూ.100, దొండకాయలు కిలో రూ.80, సోరకోయలు ఒక్కోటి రూ.30 నుంచి రూ.50కి, ఆకుకూరలు ఒక కట్ట రూ.20 నుంచి రూ. 30కి విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలతో సమానంగా కోడిగుడ్డు ధర పెరగడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యఘోచరంగా మారింది. శాకాహారం తినాలన్న ఆకాంక్షను తగ్గించుకోవడంతో పాటు గుడ్డు ధర కూడా పెరిగి పోవడంతో చికెన్ కొనుక్కుంటే మేలని ప్రజలు భావిస్తున్నారు.

## ఎస్సీ బీసీ ఆశ్రమ పాఠశాలలో విద్య వైద్యం భోజన వసతులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి - జెసి



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ లోని ఎస్సీ, బీసీ,ఆశ్రమ పాఠశా లల్లో విద్య వైద్యం వసతి భోజన సౌకర్యాలపై ప్రత్యేక చర్యలు తీసుకుని 10, 9, 8 తరగతుల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొ న్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు ఇటీవల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మానవ సేవా దృక్ప థంతో అందించిన 1000 బకెట్లు, 1000 దుప్పట్లను 33 సాంఘిక సంక్షేమ 21 బీసీ సంక్షేమ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అవసరమైన విద్యా, వసతి, ఆరోగ్యం, భోజనం, సురక్షిత వాతావరణం వంటి అంశాలలో చురుకైన చర్యలు తీసుకోవాలన్నారు. వెనుకబడిన గ్రేడుల్లో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ప్రత్యేక శ్రద్ధ వహించాల న్నారు. ఇటీవల ప్రతి వసతి గృహంలో మౌలిక వస తులు కల్పన మరమ్మతు లు చేపట్టేందుకు టీములను నియమించడం జరిగిందని వారు అంచనాలు రూపొందిం చారని వాటిని ప్రభుత్వానికి నిధుల నిమిత్తం సమర్పిం చడం జరిగిందన్నారు. నిధులు మంజూరు కాగానే ఆ యొక్క వసతులను పునరుద్ధరించడం జరుగుతుందని జెసి స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, సురక్షిత త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ పక్కగా చేపట్టాల న్నారు.వసతి గృహాల్లో అగ్నిప్రమాద నియంత్రణ పరికరాలు, ప్రథమ చికిత్స సాధనాలు, శుభ్రత మెరుగైన బాత్రూం, టాయిలెట్ వసతులు ఉండాలన్నారు.విద్యార్థుల కోసం వైద్య సేవలు, హాస్పి టల్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు.వసతి గృహాల్లో ఆరోగ్యకరమైన పౌష్టికాహారం సమకూర్చడం అత్యంత ముఖ్యమన్నారు. అనంతరం డిఆర్వో కే మాధవి మాట్లా డుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆరోగ్య పరీక్షలు ఆరోగ్య పరిరక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తూ ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేయాలన్నారు.వసతి గృహాల్లో విద్యార్థుల భద్రతకు దృఢ మైన పర్యవేక్షణ అవసర మన్నారు విద్యార్థుల ఆరోగ్య సమస్యలకు వెంటనే వైద్య సహాయం అందించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి వసతి గృహ సంక్షేమ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

# పుస్తకం మనకు నిజమైన నేస్తం: చల్లా

## -ఇన్నీస్ పేట శాఖ గ్రంథాలయంలో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు నేటితో ముగిశాయి. స్థానిక ఇన్నీస్ పేట శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యాపురం కో ఆపరేటివ్ బాంక్ చైర్మన్ చల్లా శంకర రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి మనిషి ఉన్నతిని కోరుకునేది, జ్ఞానాన్ని ఇచ్చేది పుస్తకమని, అందుకే నిజమైన స్నేహితుడు పుస్తకమని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, పెద్దలకు గౌరవాన్ని ఇవ్వాలని, చదువుతోనే సంస్కారం అలవడుతుంది అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను మరువరాదన్నారు. పాఠ్య పుస్తకాలే కాకుండా మహనీయుల చరిత్ర, పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. లైబ్రరీలు విజ్ఞాన కేంద్రాలని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను చక్కగా నిర్వహించిన రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు సభ్యులు, నూతనంగా ఏర్పాటైన గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. మరో అతిథి రాజమహేంద్రవరం రూరల్ ఎంఈఓ అయ్యంకి దుర్గా తులసిదాస్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే గ్రంథాలయానికి వెళ్లి దిన పత్రికలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. చదువు జ్ఞానం కోసం, వ్యక్తిత్వ వికాసం కోసమని అన్నారు. అబ్దుల్ కలామ్, స్వామి వివేకానంద వంటి వారి జీవితాల నుండి స్ఫూర్తి పొందేందుకు వారి జీవిత చరిత్రలు చదవాలన్నారు. గ్రంథాలయాల ప్రాముఖ్యత, చరిత్రపై ఎంఈఓ వివరించిన తీరు అందరినీ అలరించింది. బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలల హక్కుల గురించి వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి బాబు సభాధ్యక్షత వహించారు. ఇన్నీస్ పేట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వాడ్రేవు అలివేలు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమ లక్ష్యాలను, ఈ వారం రోజుల్లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు వివరించి, సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

వారోత్సవాలలో నిర్వహించిన పుస్తక పఠనం, చిత్ర లేఖనం, వక్తృత్వం, క్రాఫ్ట్ వర్క్స్ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డైట్ ప్రిన్సిపాల్ కామిరెడ్డి వేంకట రమణ, పవర్స్ ఎయిడెడ్ యూపీ స్కూల్ ఉపాధ్యాయుడు పరస జగన్నాథరావు, ట్రస్ట్ సభ్యులు మతల రమేష్, పీ బాబ్జి, వానపల్లి శ్రీ రామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ( మనసులో మాట )నవంబర్ 20..** గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్, జనసేన నాయకులు కార్యకర్తలు, అధికారులతో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు, గ్రామంలో ఇళ్ల నుండి సేకరించిన తడి చెత్త పొడి చెత్త నుండి తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ విధానాన్ని అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గతవారం ఇదే గ్రామంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పర్యటించగా మాదిగల స్మశానవాటిక వద్ద డంపింగ్ యార్డ్ వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎంపీ ఉదయ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన రెండు రోజుల్లోగా డంపింగ్ యార్డ్ లో చెత్తను తరలించి పరిశుభ్రం చేసి మొక్కలు నాటాలని ఆదేశించారు.దీంతో అధికారులు హుటాహుటిన పనులు మొదలుపెట్టి డంపింగ్ యార్డ్ స్థలాన్ని సర్వంగ సుందరంగా తీర్చిదిద్దగా తాజాగా గురువారం పర్యటన లో శుభ్రపరచిన డంపింగ్ యార్డ్ ప్రాంతంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో పిఠాపురం నియోజవర్గాన్ని సొంత నియోజకవర్గంగా భావించి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తమ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు దుర్గాడ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలి

## - మొబైల్ స్క్వాడ్ అధికారి కేవీ.రావు -



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 20..** సార్వజన రవాణా వ్యవస్థను మరింత సక్రమంగా నడిపించడంలో ప్రయాణికుల సహకారం కీలకమని ఆర్టీసీ మొబైల్ స్క్వాడ్ తనిఖీ అధికారి కేవీ రావు అన్నారు. గురువారం కాజులూరు మండలం కుయ్యేరు వద్ద వివిధ మార్గాల్లో ఆర్టీసీ బస్సుల్లో గురువారం ఆయన బృందం అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా కెవి రావు టికెట్‌లను సక్రమంగా కొనుగోలు చేయడం, ప్రయాణ నిబంధనలు పాటించడం ప్రతి ప్రయాణికుడి బాధ్యత ఆయన తెలిపారు.

తనిఖీల సందర్భంగా కొన్ని బస్సుల్లో టికెట్ తీసుకోకుండా ప్రయాణిస్తున్న వారు గుర్తించబడి, వారికి జరిమానాలు విధించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితులు వలన ఆర్టీసీకి ఆదాయనష్టం కలుగుతుందని, చివరికి అదే నష్టం సేవల నాణ్యతపై ప్రభావం చూపుతుందని కేవీ రావు తెలిపారు.ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వహిస్తున్నారని, వారికి ప్రతిఒక్కరూ అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనిఖీ అధికారులు సూచించినప్పుడు సముచితంగా టికెట్ చూపించడం, అవసరమైతే సీటింగ్ అమరికలో సహకరించడం వంటి చిన్న చర్యలతోనే పెద్ద సమస్యలను నివారించవచ్చని చెప్పారు.

అదేవిధంగా, బస్సుల్లో అక్రమ రవాణా, అద్దె ప్రయాణాలు, విద్యార్థి రాయితీల దుర్వినియోగం వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని అధికారి పేర్కొన్నారు. ప్రజా రవాణా అందరికీ అందుబాటులో ఉండటానికి, పారదర్శకత పెరగటానికి ప్రతి ఒక్కరూ నియమాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు.తనిఖీలు తరచూ కొనసాగుతాయని, ప్రయాణికులు బాధ్యతగా వ్యవహరిస్తే రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు.

## మహా కుంభాభిషేకంలో హరహర మహాదేవ అంటూ

# మారుమోగిన సాగర తీరం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20..** అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో ఆ మహా శివుడికి నెల రోజులు అభిషేకాలతో భక్తులు ఆ మహాదేవుని పూజిస్తారు కార్తీకమాసం చివరి రోజు అయిన అమావాస్య తిథిలో గత 50 సంవత్సరాల నుండి కాకినాడ సాగర తీరంలో శ్రీ శ్రీ శ్రీ మంగళంబికా సమేత ఆది కుంభేశ్వర స్వామి వారికి అభిషేకం చేస్తే యావత్ ప్రపంచంలో ఉన్న జీవకోటి సుభిక్షంగా ఉంటుందని ఉద్దేశంతో ఆనాడు నామన రామచంద్రరావు ఈ మహా కుంభాభిషేకాన్ని ప్రారంభించారు అప్పటినుంచి ఇప్పటివరకు ఆయన లేకపోయినా ఆయన కుటుంబ సభ్యులు ఈ మహా కుంభాభిషేకం జరుపుతున్నారు. ఈ సంవత్సరం 50 వ మహా కుంభాభిషేకం కావడంతో భారత యజ్ఞపీఠం నిర్వాహకులు భక్తుల సహకారంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ముందుగా గణపతి పూజతో ప్రారంభించి గోపూజ ఆదికుండేశ్వరుడికి అభిషేకం అనంతరం కోటి ఎనిమిది శివలింగాలకు అభిషేకం అలాగే రసలింగానికి 108 కన్యాలతో రస లింగానికి మహాకుంభాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా తోట పుండరీకాక్షులు (బాబి) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం 50 మహా కుంభాభిషేకం కావడంతో భారత యజ్ఞం పీఠం కమిటీ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు నిర్వహించి భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలవకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే ఆలయ ప్రత్యేకతను వివరిస్తూ ఇక్కడకు వచ్చి స్వామివారికి అభిషేకం చేసుకుని వెళ్లిన వారికి వారి కోరికలు తీరుతాయని అలాగే పిల్లలు లేని వారికి ఇక్కడ అభిషేకం చేసుకోవడంతో పిల్లలు పుడతారని ఈ ఆది కుంభేశ్వర స్వామి స్వామివారు చాలా మహిమ గల వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మహా కుంభాభిషేకంలో పాల్గొని ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ మహా కుంభాభిషేకంలో తోట పుండరీకాక్షులు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ స్వామివారికి అభిషేకం చేశారు అలాగే అభిషేకం పూర్తయిన తర్వాత స్వామి అమ్మవార్లకు కళ్యాణం నిర్వహించి స్త్రీలకు పసుపు తాళ్లు పురుషులకు రుద్రాక్షలు అందజేశారు ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బార్లపూడి క్రాంతి బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాస్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య సలాది శ్రీనివాస్ తోట పృధ్వీరాజ్ గంధం పలవరాజు తదితరులు మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు.



## స్కేటింగ్ కరాటే పోటీలలో జాతీయ స్థాయికి

# ఎంపికైన విద్యార్థులను అభినందన

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్..

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20..** కాకినాడ సురేష్ నగర్ లో గల జాయ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 3 వ.తరగతి చదువుతు అతి తక్కువ సమయంలో స్కేటింగ్ నేర్చుకొని జాతీయ స్థాయికి ఎంపిక కంకటాల నిహారికను 4వ.తరగతి చదువుతున్న కారే మోక్ష ఆదిత్య 8వ.తరగతి చదువుతున్న కారే.రేవంత్ జాతీయ స్థాయి కరాటే పోటీలు (కటాస్) లో ప్రథమ బహుమతి (కుముటి) లో ద్వితీయ బహుమతులు గెలుచుకున్న సందర్భంగా గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నారులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు గెలుపొందిన టోపీలను జిల్లా కలెక్టర్ కు చూపించారు. ఇదే స్ఫూర్తితో పట్టుదలతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రతినిధులు గుత్తుల సుశీల కొవ్వాడ నాగేశ్వరావు పేరెంట్ అసోసియట్. సాపే.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పల్నాడు, నవంబర్ 20,(మనసులో మాట):** 58గ్రంథాలయ వారోత్సవాలు అమరావతి నందు ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా చిన్నారులకు ఆటల పోటీలు పాటల పోటీలు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలో, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఎంపీపీ మేకల హనుమంతరావు, ఆలోకం సుధాకర్ బాబు చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. లైబ్రరీ యన్ వెంకాయమ్మ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఎంతో శ్రద్ధగా వారోత్సవాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని ఆమె అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విజ్ఞానాన్ని పెంచేది గ్రంథాలయాలే అని ఎంపీపీ మేకల హనుమంతరావు అన్నారు. పుస్తక పఠనం ద్వారా తెలియని విషయాలను ఎన్నో తెలుసుకోవచ్చు అని బిజెపి నేత ఆలోకం సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతి, ఎంఈఓ, సిజేబి అధినేత జాజిబాబు ఎంఈఓ శివ బాబు ప్రసాదు, ప్రదీప్ వెంకయ్యమ్మ పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలంటూ నిరసన



**పల్నాడు, నవంబర్ 20,(మనసులో మాట):** వీఆర్ఏలకు పే స్కేలు జీతాలు,ప్రమోషన్లు,నామిని సమస్య పరిష్కారం చేయకపోతే ఉద్యమిస్తామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ అన్నారు. ఏపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం,59/86, సిఐటియు) పెదకూరపాడులో మండల గ్రామ రెవెన్యూ సహాయకులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు.

# ఐఎంఏ కాకినాడ చాప్టర్ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షులుగా డా .కాదా వెంకటరమణ - కార్యదర్శిగా డా .ట్రస్ట్ రామకృష్ణ





**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20..** ఎంతో చరిత్ర కలిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి గా వ్యవహరించిన డా జి ఎస్ మూర్తి గురువారం ప్రకటించారు .ప్రస్తుత కమిటీ అధ్యక్షులు డా. మోకా పవన్ కుమార్ కార్యదర్శి డా. చిట్ల కిరణ్ కుమార్ లో మాట్లాడుతూ 2025 -27 పదవి కాలానికి వచ్చిన నామినేషన్లు పరిశీలించి ఎలాంటి పోటీ లేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు .ఈ ఎన్నికలు రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘ భవనంలో జరిగింది. అధ్యక్షులుగా డా.కాదా వెంకటరమణ గౌరవ కార్యదర్శిగా డా. ట్రస్టు రామకృష్ణ, కోశాధికారిగా డాక్టర్ పైడికొండల నర్సింగరావు ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా డాక్టర్ బి విష్ణు మహేష్ బాబు ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి కృష్ణవేణి డాక్టర్ ఎస్ వీరభద్రరావు డాక్టర్ త్రిమూర్తులు రాయుడు సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ వి వరప్రసాద్ డాక్టర్ ఏ హర్షవర్ధన్ డాక్టర్ రజని దీప మమిల్లా ఐఎంఏ ఎంఎస్ చైర్మన్ గా డాక్టర్ ఆర్ గౌతమ్ ప్రవీణ్ కార్యదర్శిగా డాక్టర్ పి వి నిశాంత్ ఐఎంఏ సి జి పి చైర్మన్ గా డాక్టర్ కె శైలజ కార్యదర్శిగా డాక్టర్ పి జానకి ఐ ఎం ఏ మహిళ విభాగ చైర్మన్ గా డాక్టర్ జి సత్యవతి కార్యదర్శిగా డాక్టర్ ఏ మాధవి జే డి ఎన్ చైర్మన్ గా డాక్టర్ డి అభిలాష ఎం ఎస్ ఎన్ చైర్మన్గా డాక్టర్ ఎం రాజేష్ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ జి భానుమతి డాక్టర్ కే వాణి మాధవి డాక్టర్ పి ఎస్ సుభాష్ డాక్టర్ ఎల్ చందు డాక్టర్ ప్రశోభ్ కుమార్ డాక్టర్ నికిత రెడ్డి డాక్టర్ వి వెంకటేశ్వరరావు. ప్రబుతులు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ ) కాకినాడ శాఖ 2025-27 పదవీకాలానికి వచ్చిన నామినేషన్లను పరిశీలించి 19 న తేది రాంకాసా లో జరిగిన సమావేశంలో ఎలాంటి పోటీ లేకుండా క్రింది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక





## వీరేశ్వరునికి వైభవంగా లక్షపత్రి
# పూజా మహోత్సవం
### కన్నులపండువగా లక్ష రుద్రాభిషేకం

**తాళ్లరేవు (మనసులో మాట) నవంబరు 20:** మండల కేంద్రమైన తాళ్లరేవు కేశవపురం గ్రామంలో వేంచేసియున్న పురాతన శివాలయంలో లక్షపత్రి, లక్ష రుద్రాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ కొండవీటి శివరామకృష్ణ నేతృత్వంలో ఆయన కుమారుడు సుబ్రహ్మణ్యం బ్రహ్మత్వంలో శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వరస్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్థుల సహాయ సహకారాలతో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష రుద్రాక్షలపూజ, బిల్వదళ పూజ, మహిళలచే సామూహిక కుంకుమార్చన, రుద్రహోమం, స్వామివారి శాంతికల్యాణం తదితర పూజాకార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేసారు. ఆయా కార్యక్రమాలలో వేద పండితులు కందికొండ బాబీ, ఈమని పురుషోత్తం. కొండవీటి సాయి. శ్రీరామ్. శివరామకృష్ణ, నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, గాదిరాజు సతీశ్రాజు, నందికోళ్ల శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## నిబంధనలు పాటించని
# స్కూల్ బస్ సీజ్





**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 20..** మోటారు వాహనాల చట్ట నిబంధనలు ప్రకారం ప్రతి బడి బస్సు ఉండాలని లేదంటే చర్యలు తప్పవని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న స్థానిక సన్ షైన్ స్కూల్ కి చెందిన బస్ ని సీజ్ చేశామని డీ.టీ.ఓ తెలిపారు. ప్రతి బడి బస్సుకి విధిగా ఫిట్ నెస్, పర్మిట్,ఇన్సూరెన్స్, పొల్యూషన్ డ్రైవర్ కి వాలీడ్ లైసెన్స్ ఉండాలని, భద్రతా ప్రమాణాలు పాటించాలని డీ.టీ.ఓ పేర్కొన్నారు. వేగ నియంత్రణ పాటిస్తూ విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. డ్రైవింగ్ లో ఎటువంటి పొరపాటు చేసినా ఉపేక్షించేది లేదని ఆ డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేస్తామన్నారు. విధిగా ప్రతి బడి బస్సు రోడ్డు టాక్స్ చెల్లించి అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని డీ.టీ.ఓ పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు వృద్ధాశ్రమం లో
# భోజనాలు పంపిణి




**అనపర్తి ( మనసులో మాట) నవంబర్ 20:** రంగంపేట మండలం పి.వీరంపాలెం గ్రామానికి చెందిన, వెలుగుబంటి గణేష్ కుమార్, సుష్మ సాయి కుమారి కుమార్తె కిరన్విక పుట్టినరోజు సందర్భంగా, రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, అనపర్తి పాత ఊరిలో నిరుపేద కుటుంబానికి 25 కేజీలా బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణి చేయడం మరియు శ్రీ తెతలి రామి రెడ్డి మంగయమ్మ మహిళా వృద్ధాశ్రమం లో, ఉన్న వృద్దలకు సాయంత్రం భోజనాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి, కృష్ణ వంశీ తదితరులు పాలుగున్నారు.

## ఎన్టీఆర్ వైద్యసేవలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించినా
# శాఖాపరమైన చర్యలు తప్పవు





**ఏలూరు, నవంబరు 20(మనసులో మాట)..** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో గురువారం "యన్టీఆర్ వైద్య సేవలు- జిల్లా క్రమశిక్షణా కమిటీ" సమావేశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికార్లు, ప్రభుత్వ, ప్రవేటు వైద్యులుతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ, ప్రవేటు హాస్పిటల్స్ పై వచ్చిన ఫిర్యాదులపై కలెక్టర్ సమీక్షించారు.ఐవిఆర్ యస్ కాల్స్ ద్వారా 96, గుర్తించబడిన కేసులు 22, ఇందుకు సంబంధించిన 18, హాస్పిటల్స్ వారీగా వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవను సక్రమంగా అమలు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలు వారు ఆపద, అత్యవసర సమయంలో వైద్యం పొందేందుకు డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవ ఆశ్రయిస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మన ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందించటలో ముందు ఉన్నామని అయితే భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టరు ఎన్టీఆర్ వైద్యసేవలపై ఎక్కడైనా ఒక చిన్న ఫిర్యాదు రాకుండా ఉన్నతమైన సేవలందించాలని అన్నారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి రెండు ప్రైవేటు హాస్పిటల్ పై మొదటి తప్పుగా భావించి పెనాల్టీ విధించడం జరిగిందని, ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా చూడాలని ఆదేశించామని తెలిపారు. గుర్తింపు పొందిన ప్రతి హాస్పటల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు నగదు రహిత సేవలు అందరికీ అర్థమయ్యే రీతిలో ప్లెక్సీ బోర్డులు పెట్టాలని, వచ్చిన పేషెంటుకు స్నేహభావంతో అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించాలని అన్నారు. హాస్పిటల్ కి వచ్చిన పేషెంటును చిరునవ్వుతో పలకరిస్తే సగం రోగం తగ్గుతుందని, వైద్యాన్ని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో చూడాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఓపి కేసులు నమోదు చేసుకున్న వారికి నగదు రహిత సేవలు అందించబడతాయని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత మందులు మరియు రవాణా ఛార్జీలు అందించాలని అన్నారు. వైద్య సేవలు, చికిత్సలు నిరాకరణ, డబ్బులు వసూలు, తదితర సమస్యలు ఉన్నాయా అని పేషెంట్లను విచారించడం జరుగుతుందని అన్నారు. వారి నుండి సంతృప్తి గా సమాధానం ఉంటే అభినందిస్తామని, లోటుపాట్లు ఉన్నాయని చెబితే విచారణ చేసి ఆయా హాస్పిటల్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పథకం కింద చేరిన రోగులు పట్ల వైద్యసేవలో నిర్లక్ష్యం వహించవద్దని, డబ్బులు వసూలు చేయకూడదని, రోగులు ప్రాథమిక అవసరాలు మంచి ఆహారం మరియు మంచి పారిశుధ్యం తప్పక ఉండేలా చూడాలన్నారు. హాస్పిటల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే తక్షణ చర్యలు తప్పవని అన్నారు. అన్ని నెట్‌వర్క్ హాస్పటల్లో వైద్య నిపుణులు, వైద్యులు మరియు సిబ్బంది పేర్లు, ఫోను నెంబర్లుతో సహా వివరాలను ప్రదర్శించాలని, ఏమైనా మార్పులు జరిగినా సకాలంలో తెలియ జెయ్యాలని ఆదేశించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు..



**పిఠాపురం (మనసులో మాట), నవంబరు 20:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తకం ద్వారా సంపాదించిన జ్ఞానం జీవితంలో అభ్యున్నతికి ఉపయోగపడుతుందని పిఠాపురం పురపాలక సంఘం కమిషనర్ పి రాజు తెలియజేశారు. పిఠాపురం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో ముఖ్యఅతిథిగా కమిషనర్ పి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పాఠశాల పుస్తకాలతో పాటుగా గ్రంథాలను చదవడం ద్వారా విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదిగేందుకు పుస్తకాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఒక మంచి పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమని పుస్తకం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఉప విద్యాశాఖ అధికారి ప్రభాకరశర్మ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే గ్రంథ పఠనం అలవాటు చేసుకోవాలని నేటి సమాజంలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినప్పటికీ కూడా పుస్తకానికి గల ఆదరణ తగ్గలేదని విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా గ్రంథాలయాలు సందర్శించి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రంథాలయాలో ప్రతి ఆదివారం పాఠకులకు 'మేము చదవడానికి ఇష్టపడతాం' అనే ప్రత్యేక రీడింగ్ కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, చిన్నారులు గ్రంథాలయాలకు వెళ్లి నీతి కథలు పుస్తకాలు చదవడం,చదివిన పుస్తకం పై విశ్లేషణ పుస్తక సమీక్ష తదితర కార్యక్రమాల్లో భాగ్యస్వామి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈనెల 14 నుండి 19వ తేదీ వరకు పిఠాపురం శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన పోటీలలో విజేతలైన వివిధ పాఠశాలల విద్యార్థులకు వీరు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం కార్యదర్శి కొండేపూడి శంకర్రావు, రిటైర్డ్ ఉప గ్రంథాలయ అధికారి సలాది సాయి సత్యనారాయణ, భారత్ హై స్కూల్ ప్రిన్సిపల్ గట్టి శ్రీకృష్ణదేవరాయలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకలు పాల్గొన్నారు. చివరగా గ్రంథాలయాధికారి రేపాక వెంకట రాము వందన సమర్పణ చేసి గ్రంథాలయ ఉత్సవాలను ముగించారు.

## విద్యార్థుల మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు
# కంబాల 20 వేలు విరాళం



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 20:** గోకవరం మండలం గుమ్మళ్ళ దొడ్డి గ్రామంలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు బుధవారం రాత్రి 20 వేలు విరాళం అందజేశారు. పాఠశాలలో 70 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు త్రాగునీటి సమస్య ఉందని, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహాయం అందించాలని పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుని గతంలో కోరారు. స్పందించిన ఆయన సహకారం అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా స్థానిక సీఎండీ కార్యాలయం వద్ద పాఠశాల టీచర్ సిద్ధాబత్తుల సునీల్ కుమార్ కు వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు 20,000 రూపాయలు విరాళం అందజేశారు.

**వైద్య ఖర్చులకు పదివేలు ఆర్థిక సహాయం**

అలాగే అదే గ్రామానికి చెందిన దొడ్డ శ్రీనివాసరావు భార్య సత్యవతి అనారోగ్యతో బాధపడుతుంది. ఆమె వైద్య ఖర్చులు సహాయం చేయాలని, ఆమె భర్త కంబాల శ్రీనివాసరావుని కోరగా స్పందించిన ఆయన పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డుకొండ భూములను పేదలకు ఉపాధి నిమిత్తం పంచాలి
### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల డిమాండ్




**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 20..** కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం ,మల్లిసాల రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న 583 ఎకరాల అడ్డుకొండ భూమిని దశాబ్దాలు కాలంగా పోరాడుతున్న ప్రజలకు కాకుండా ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలన్న ఆలోచనలను విరమించుకోవాలని , మల్లిసాల గోపాలపురం గ్రామానికి చెందిన నిరుపేద ప్రజలకే పంచి పెట్టాలని డిమాండ్ చేస్తూ గండేపల్లి మండలం, గోపాలపురం గ్రామంలో గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతు కూలీలు సమావేశమయ్యారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా మల్లిశాల, గోపాలపురం గ్రామాలకు చెందిన దళిత, బీ.సీ , ఎస్టి,ఇతర పేదలు అక్రమ కేసులు, నిర్బంధాలు, భూస్వాములు దాడులను ఎదుర్కొని తమ రక్తాన్ని చిందించి పోరాడారన్నారు. తుప్పలు ,డొంకలు, రాళ్లు ,రప్పలు కొట్టి, ఆ భూములను సాగులోనికి తీసుకొచ్చారని అన్నారు. ఆ భూమి తమకు ఉపాధి కలుగజేస్తుందని, ఆశపడి భూస్వాముల గుండాల దాడిని ఎత్తుకొని రక్తాన్ని చూపించే, అక్రమ కేసులు ఎదుర్కొని పోరాడుతున్నారన్నారు. ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రతి సంవత్సరం మామిడికాయలు కాపలా కాస్తున్నారు,కోస్తున్నారు కూడా. గతంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారుల చుట్టూ, రాజకీయ నాయకులు చుట్టూ తిరుగుతూనే ఉన్నారన్నారు. ధర్మిల భూస్వాములకు వ్యతిరేకంగా సీ.సీ.ఎల్ .ఏ కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆ భూమిలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తామనే ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు చెందవలసిన భూమిలో ఇండస్ట్రియల్ కంపెనీలు తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే ప్రభుత్వం పునరాలోచించి గత దశాబ్దాలు కాలంగా పోరాడుతున్న మల్లిసాల, గోపాలపురం గ్రామాల నిరుపేదలకు ఉపాధి నిమిత్తం పంచాలని డిమాండ్ చేశారు. మల్లిసాల అడ్డుకొండ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కు అనే ఆలోచనను విరమించుకొని, పేద ప్రజలకు పంచి పెట్టాలని, లేనిపక్షంలో రెండు గ్రామాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి రమేష్,వల్లూరి రాజబాబు, సహాయ కార్యదర్శి కడితి సతీష్, ఏఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు,మల్లిశాల గ్రామ నాయకుడు బోడకుర్తి అబ్బులు, గోపాలపురం నాయకులు వెంకటేశు, కృష్ణ, పోచమ్మ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్రికెట్ కు ఎంపికైన బొమ్మూరుకు చెందిన వర్షా మాలినీదేవి జతిన్ రెడ్డి

**అనపర్తి అనపర్తి (మనసులో మా నవంబరు 20:** ఇటీవల విశాఖ వేదికగా జరిగిన క్రికెట్ పోటీల్లో వర్ష మాలిని దేవి ఒక మ్యాచ్లో ఆఫ్ సెంచరీ చేయగా,ఈమె బ్యాటింగ్లో నాలుగో బ్యాట్స్ ఉమెన్ గా గుర్తింపు పొందారు. వర్ష కేంద్ర విద్యాలయం ఓఎన్జిసిలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. స్కూల్ గేమ్ నుండి నేషనల్ కి ఎంపికకావడం జరిగింది. వర్షామాలిని దేవి సోదరుడు జతిన్ రెడ్డి కూడా, క్రీడా రంగంలో తనదైన శైలిలో కేవీ స్కూల్ ఓ ఎన్ జి సి తెలంగాణా మరియు ఆంధ్ర రీజినల్ హైదరాబాద్ టీం తరపున నేషనల్ క్రికెట్ టీం కి సెలెక్ట్ కావడం జరిగింది. వీరిరువూరూ టీమ్ తొ కలిసి అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ని కలువగా ఇరువురిని సత్కరించి, అభినందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

## ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో
# రైతు ఖాతాకు డబ్బులు జమ
### - ఎమ్మెల్యే గిడ్డి



**అయినవిల్లి (మనసులో మాట) నవంబరు 20:** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకున్న 48 గంటల్లో రైతు ఖాతాకు డబ్బులు జమ అవుతాయని పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం అయినవిల్లి మండలం సిరిపల్లి సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుంటే పూర్తి మద్దతు ధర లభిస్తుందన్నారు. దళారులను నమ్మి ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకునే క్రమంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే అయినవిల్లి, నేదునూరు సొసైటీల వద్ద పాడి రైతులకు పశుదానాలు అందజేశారు. వ్యవసాయ రైతులకే కాకుండా పాటి రైతులకు కూటమి ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని దీనిలో భాగంగా ఇటీవల పాడి రైతులకు గోశాలలను మంజూరు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాల సత్యనారాయణ కుటుంబానికి
# రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పరామర్శ



**గండేపల్లి (మనసులోమాట) నవంబరు 20..** గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు ముత్యాల సత్యనారాయణ తల్లి ముత్యాల సరస్వతి ఇటీవల మరణించారు. విషయం తెలిసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షుడు పోతుల మోహన్ రావు గురువారం యర్రంపాలెం గ్రామంలోని ముత్యాల సత్యనారాయణ ని వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముత్యాల దుర్గారావు, ముత్యాల భాస్కరరావు, బిక్కిన వెంకటరమణ, బిక్కిన వీరభద్రరావు, ముత్యాల రాంబాబు, ముత్యాల వీరభద్రరావు, ముత్యాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన మార్గం శరణ్యం



**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 20..** ప్రస్తుత యంత్రిక జీవన విధానం లో మానవులు అనేక ఒడిదుకులకు ఒత్తిడులకు గురి ఆవుతున్నారానీ దీనివల్ల అనేక రోగాలా బారిన పడి, ఆసుపత్రి పాలవుతున్నారన్నారు. మండలం అంగర పడమర ఖండ్రిక గ్రామాల సమీపాన కన్వనది తీరాన పచ్చని పొలాలు మధ్య ఉయ్యాల జంపాల క్షేత్రం వద్ద నిర్మించబడిన శ్రీ కణ్వమహర్షి పిరమిడ్ ధ్యాన మందిరం నందు ప్రతీ నెల అమావాస్య రోజున శ్వాస పై ద్యాస పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ శిక్షణ శిబిరంలో సంగిశెట్టి శ్రీనివాస్ ద్యాన మాస్టారు మాట్లాడుతూ... ద్యానం ద్వారా ఆరోగ్య, మానసిక రుగ్మతల నుండి బయట పడవచ్చు అని వివరించారు. ప్రతీ ఒక్కరూ ద్యానం ఆచరించి, నిత్యం ఎదురయ్యే మానసిక సమస్యలు నుండి ఉపశమనం పొందాలని సూచించారు. అలాగే సృష్టిలో ప్రతీ జీవిలో దైవత్వం ఉందన్నారు.కావున మానవుడు మాంసాహారం పూర్తిగా విసర్జించి, శాఖాహారం పై మొగ్గ చూపాలన్నారు. దివంగత ధ్యాన మాస్టారు బ్రహ్మర్షి పత్రిజీ ఆశయం మేరకు గ్రామ గ్రామాన పిరమిడ్ మందిరం నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ రోజు వనుం సత్యనారాయణ భాగ్యవతి ద్యానం ఆచరణకు విచ్చేసిన వారికి బోజన వసతి కల్పించారు. వల్లూరి వి వి వి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



## పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్ ను కలిసిన యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి


**యానాం (మనసులో మాట), నవంబరు 20:** యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ గురువారం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్ కలిసి పలు అంశాలపై చర్చించారు. దరియాలతిప్ప ఐలాండ్ నెంబర్ 3 సమీపంలో ఆగస్టు నెలలో జరిగిన గ్యాస్ లీకేజీ జరిగి భారీ ఎత్తున మంటలు వ్యాపించడం జరిగిన ఘటన కి సంబందించి దరియాలతిప్ప గ్రామ ప్రజలు సుమారు 38 రోజుల పాటు రాజకీయాలకి అతీతంగా శాంతియుతంగా ధర్నా చేశారు. ప్రభుత్వం ప్రజలు సహనాన్ని పరీక్షించడం తగదని సమస్య యానంలో జరిగింది కాబట్టి యానాం ప్రజలకు ముందుగా న్యాయం చేయాలని కోరారు. గవర్నర్ స్పందించి పుదుచ్చేరి కలెక్టర్ కులోత్తుంగన్ కి ఫోన్ ద్వారా యానం వెళ్ళి గ్యాస్ లీకేజీ ఘటన కి సంబందించి ఓఎన్జీసీ సంస్థ వారితో పాటు లోకల్ ఎమ్మెల్యే సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్తాయి దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. అతి త్వరలోనే కలెక్టర్ యానాం వచ్చి దర్యాప్తు చేయనున్నారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. అదేవిదంగా మాస్టర్ ప్లాన్ కి సంబంధించి వివరాలు కోరగా మరో మూడు రెండు, మూడు నెలలలో పూర్తవుతుందని గవర్నర్ తెలిపినట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

### రాజ్యలక్ష్మి తన తల్లి మరణం పై
## నాయు పోరాటం




**గోకవరం (మనసులో మాట), నవంబర్ 20:** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కోప్పుల నూక రత్నం(62) గోకవరం కేర్ హాస్పిటల్ లో 2025 ఏప్రిల్ 18వ తేది మరణించారని ఈ విషయం పై మృతురాలు కుమార్తె టిడిపి కూటమీ నాయకురాలు చల్లారాజ్యలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ తన తల్లి మృతికి కేర్ ఆస్పత్రి యాజమాన్యం కారణమని ఇటీవల పి జి ఆర్ ఎస్ లో కేర్ హాస్పటల్ డాక్టర్ పైన వారి యజమాన్యం పైన ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయం పై కేర్ ఆసుపత్రి పై ఎంక్వైరీ కి ఇద్దరు డాక్టర్లని ఎంక్వైరీ కి పంపించడం జరిగింది అన్నారు. స్పెషల్గా అపాయింట్ చేయడం జరిగిందన్నారు. మంగళవారం డాక్టర్లు ఎంక్వయిరీ కి రావడం జరిగిందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తాము అని తమకు చెప్పడం జరిగిందన్నారు. తన తల్లి మరణం మిస్టరీ తెలిసే వరకు తాను కేసు వదిలిపెట్టే ప్రసక్తి లేదు అంటూ చల్లా రాజ్యలక్ష్మి మీడియాకు వివరించారు

### సిద్ధి వినాయక గుడి వద్ద
## కోటి దీపోత్సవం



**గండేపల్లి (మనసులో మాట) నవంబరు 20..** జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకొని తూర్పు కాపుల సిద్ధి వినాయక గుడివద్ద కోటి దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోటి దీప కాంతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోంది. అనేక రకాల చిత్రపటాలను సుందరంగా తీర్చిదిద్ది అందులో ప్రమిదలు పెట్టి అత్యంత సుందరంగా జ్యోతులను వెలిగించడం జరిగింది. ఈ కోటి దీపాలు వెలిగించిన వారికి దర్శించిన వారికి సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కోటి దీపోత్సవం జయప్రదం చేయడం జరిగింది.

### వాటర్ జాబితా పోలింగ్ చేసిన రేషనలైజేషన్ కార్యక్రమాల పై
## వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 20..** జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలకు సహాయ సహకారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా కార్యక్రమాలు పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన ఫారం-6, 7, 8 పరిష్కారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్ - ఎస్ఐఆర్) వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,43,161 మంది ఓటర్లుగా నమోదైయ్యారన్నారు. ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. హేతుబద్ధీకరణ ప్రకారం జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలు రానున్నాయని డీఆర్వో తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాలను తప్పనిసరిగా తెలియ జేయాలని డీఆర్వో కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి) రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ) ఎవీవీ. సత్యన్నారాయణ (జనసేన) సిహెచ్ రమేష్ బాబు (బిజెపి), సబ్బారపు అప్పారావు (బిఎస్పి) పోలిశెట్టి శ్రీనివాసు (ఐ.ఎన్.సీ) కరణం ప్రసాదరావు (సీపీఎం) ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ళకు చిక్కిన విశ్రాంత ఎంఈఓ

### డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ. 34.60 లక్షలు కొట్టేసారు - అప్రమత్తం గా ఉండాలంటున్నా పోలీసులు



**ముమ్మిడివరం (మనసులో మాట ) నవంబరు 20:** డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరానికి చెందిన విశ్రాంత మండల విద్యాశాఖాధికారి బొజ్జ రమణ శ్రీ సైబర్ మోసగాళ్ల బారిన పడి రూ 34.60 లక్షలు పోగొట్టుకున్నారు. పోలీసులు చెప్పిన వివరాలు ప్రకారం ఈ నెల 8 వ తేదీన టెలి ఫోన్ డిపార్ట్మెంట్ పేరిట ఒక ఫోన్ కాల్ వొచ్చింది. ఒక ఫోన్ చెప్పి ఇది మీదేనా అని అడిగారు. ఆ నెంబర్ నాది కాదని తాను ఆ నెంబర్ వాడటం లేదని చెప్పగా ఆ నెంబర్ కి మీ ఆధార్ లింక్ ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆ నెంబర్ పై బెంగళూరు లో ఒక సీరియస్ కేసు నమోదు అయ్యిందని ఆ కేసు ను మేము పరిశీలిస్తున్నామని అదే గనుక నిజమైతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సివస్తుందని హెచ్చరించారు. దీని కి రమణ శ్రీ కావాలంటే మీరు వెరిఫికేషన్ చేసుకోమని నాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. వాళ్ళు మళ్ళీ కాల్ చేసి ఈ కేసుకు మీకు ఎటువంటి సంబంధం లేదు మీ తప్పు కాదని తేలింది అని చెప్పి ఆ కేసు మీ పేరున ఉంటుంది కాబట్టి మీరు అది పోవాలంటే బెంగళూరు పోలీస్ స్టేషన్ నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని చెప్పి మీకొక నెంబర్ నుండి కాల్ వస్తుంది. ఆ నెంబర్ ఇచ్చారు. వాళ్ళని కాంటాక్ట్ చేసిన రమణ శ్రీ కి ఇది చాలా హై ప్రొఫైల్ కేసు అని ఈ విషయం చాలా రహస్యం గా ఉంచాలని చెప్పారు. మీరు హెూమ్ క్వారంటైన్ కి వెళ్లి మమ్మల్ని కాంటాక్ట్ చేయండి అని చెప్పారు. మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పండి మీ ఆధార్ పై ఇంకా ఏమైనా కేసులు ఉంటే పరిశీలించి చెప్తామని ఆధార్ కార్డు నెంబర్ తెలుసుకుని మీ పై మహారాష్ట్ర కెనరా బ్యాంకు ఏ టి ఏం కుంభ కోణం ఒకటుందని 3 కోట్ల కుంభ కోణం లో 75 లక్షలు మీకు కమిషన్ అందుకున్నారని తేలిందని ఆ సొమ్ము మీ ఖాతా లో జమ అయ్యిందని చెప్పగా నేను రిటైర్డ్ ఎం ఈ ఓ ను నా అకౌంట్ లో అంత సొమ్ము ఏమి లేదు. ఆ విషయాలు కూడా నాకు ఏమి తెలియదు అని చెప్పడం తో ఆ వ్యక్తి మరొకరికి వాట్సాప్ కాల్ చేయగా అక్కడ స్క్రీన్ పై పోలీస్ యూనిఫామ్ లో కొంతమంది ఉండగా అక్కడ యూనిఫామ్ లో ఉన్న ఒక వ్యక్తి అతనితో ఎందుకు వాట్సాప్ కాల్ లో మాట్లాడుతున్నావ్ ఇంటికి వెళ్లి చెయ్యాలి కదా ఇంతవరకూ ఎందుకు అరెస్ట్ చెయ్యలేదంటూ చాలా కోపం గా మాట్లాడు తుంటే రిటైర్డ్ ఎం ఈ ఓ భయభ్రాంతులు చెంది నా అకౌంట్ లో రిటైర్ అయిన సొమ్ము 15 లక్షలు మాత్రమే ఉన్నాయి అని తెలపగా నువ్వు నిజంగానే విశ్రాంత ఉద్యోగివైతే నీ అకౌంట్ ఎక్కడ ఉంటే అక్కడ నుండి డబ్బులు విత్ డ్రా చేసి మాకు ఆర్ టి జి యస్ చేస్తే రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా కి పంపించి నోట్ల సీరియల్ ఐ ఎన్ ఆర్ నెంబర్ పరిశీలిస్తామన్నారు. దీంతో ఈ నెల 10 వ తేదీన 15 లక్షలు ఆర్ టి జి యస్ చేయగా 75 లక్షలలో కనీసం సగం డబ్బు అయినా ఆర్ టి జి యస్ చేస్తేనే కానీ తెలియదు అని చెప్పడం తో అంత డబ్బు నా దగ్గర లేదంటే నీ పి. ఫ్ సొమ్ము ఉంటుంది కదా ఆ అమౌంట్ పై లోన్ తీసుకొని చెప్పడం తో రమణ శ్రీ లోన్ తీసుకొని మరీ మళ్ళీ 12 వ తేదీన రూ. 9.80 వేలు, మళ్ళీ 15 వ తేది న మరో రూ. 9.80 వేలు మొత్తం మూడు సార్లు మొత్తం రూ 34.60 లక్షలు ఆర్ టి జి యస్ చేశారు. అయితే 15 వ తేది న మీరు పంపిన డబ్బులు తమకు చేరినట్టు ఆ అమౌంట్ పరిశీలించి తిరిగి మీకు జమ చేస్తున్నామని చెప్పి యూ టి ఆర్ నెంబర్ ను మెసేజ్ పెట్టి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. దీంతో రమణ శ్రీ బ్యాంకు కి వెళ్లి అకౌంట్ ను చెక్ చేయగా ఎటువంటి డబ్బులు జమ కాలేదని గ్రహించి తాను మోసపోయినట్టు గుర్తించి బుధవారం స్థానిక పోలీసులను ఆశ్రయించి నట్టు ముమ్మిడివరం ఎస్ ఐ జ్వాలా సాగర్ తెలిపారు. దీనిపై ముమ్మిడివరం సి ఐ ఎం. మోహన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎస్ ఐ జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి, అమలాపురం డీయస్పి టి. యస్ ఆర్ ప్రసాద్ పర్యవేక్షణ లో కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో మూడు ఫోన్ నెంబర్ లు ఉన్నాయని అవి తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక అని చూపిస్తున్నాయని ఎస్. ఐ తెలిపారు. ఇలాంటి సంఘటన లు జరిగినప్పుడు వెంటనే పోలీసులకు పిర్యాదు చెయ్యాలని టోల్ ఫ్రీ నెంబర్ 1930 గాని సంప్రదించాలని కోరారు

## ఆదిత్యలో ఘనంగా ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**గండేపల్లి (మనసులోమాట) నవంబరు 20..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ అఫ్ ఫార్మసీ కళాశాలలో గల గ్రంధాలయ విభాగం ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సెల్ఫోన్లకు బానిసలు కాకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పొంది,ఉన్నతస్థాయికి చేరు కోవాలని అన్నారు. ప్రస్తుతం పుస్తకాలు చదువుతున్న వారి సంఖ్య తగ్గిందని ఇది మరింత పెరగాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు అందుబాటులో వున్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ టైటిల్ హంట్, చిత్రలేఖనం, వ్యాసరచన వంటి తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు బహుమతులు ప్రిన్సిపాల్ డాక్టర్ కె .రవిశంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది డా ఎన్.దివ్య, డా జి.వేదప్రియ, శేషసాయిదుర్గ, అమల, శ్రీగీత, శ్వేత, సాయి ప్రియాంక, అను ప్రవల్లిక గ్రంథపాలకులువి.వి.సత్యనారాయణ, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో
## 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు

### ముఖ్యఅతిథి సానా సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షుడు తలాటం హరీష్ - డివిజనల్ పంచాయతీ అధికారి టి. అన్నామణి



**కాకినాడ మనసులో మాట నవంబర్ 20..** కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గత వారం రోజులుగా నిర్వహించుచున్న 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా డివిజనల్ పంచాయతీ అధికారి టీ. అన్నమణి , సానా సతీష్ బాబు ఫౌండేషన్ అధ్యక్షులు తలాటం హరీష్ (హరీష్ స్పోర్ట్స్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి (ఫెఫ్ ఏ .సి ) ఆర్ సి హెచ్ వెంకట్రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు బి. సూర్యనారాయణ ప్రముఖ చిత్రకారులు ఉపాధ్యాయులు ఎం. చిన్న బాబు డిఆర్డిఏ శిక్షణ నిపుణులు ఎం సత్య బాల రామ శేషాద్రి పాల్గొనడం జరిగినది.

ఈ సందర్భంగా హరీష్ స్పోర్ట్స్ అధినేత తలాటం హరీష్ గారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందించే విజ్ఞాన గనులని పుస్తకపఠనం ఎంతో ప్రాధాన్యత కలదని ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తక పఠనానికి విద్యార్థులు కేటాయిస్తే తమ మేధో సంపత్తిని పెంపొందించుకొవచ్చునని. సానా సతీష్ బాబు ఫౌండేషన్ తరపున గ్రంథాలయాలకు అనేక సేవలు అందించడం జరిగిందని ముందు ముందు కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు మా సంస్థ ద్వారా జరుపుతామని తెలియజేయడం జరిగినది.

సంస్థ కార్యదర్శి(ఎఫ్ .ఏ .సి ) ఆర్ సి హెచ్ వెంకట్రావు మాట్లాడుతూ గత వారం రోజులుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. జాతీయ నాయకుల పై, స్వాతంత్ర్య ఉద్యమం పై విద్యార్థుల్లోని ఉన్న సృజనాత్మకత ఎంతో గొప్ప విషయమన్నారు.

ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయాధికారి ఇన్ చార్జ్ కె. కిషోర్ పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారిలో 54 మందికి బహుమతులు అందచేస్తున్నామన్నారు. పోటీల్లో పాల్గొనడమే ప్రతి ఒక్క విద్యార్థి గెలుపుగా పేర్కొంటూ పిల్లల్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం శ్రావ్య గ్రంథాలయ సిబ్బంది ఏ వి ఎస్ నాగేంద్ర కుమార్ ఎన్ వి .ఎస్ ఫణీంద్ర కుమార్ టీ .వీర్రాజు, జి . దుర్గా ప్రసాద్, వి అరుణ కార్యాలయ సిబ్బంది ఎస్ రాజు టీ సాయి వెంకట్రావు మరియు అధిక సంఖ్యలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.



### ఇంటర్ నెట్ వదిలి..
## పుస్తక పఠనం అలవార్చుకోవాలి

**కపిలేశ్వరపురం (మనసులో మాట ) నవంబర్ 20..** విద్యార్థులు ఇంటర్నెట్ వదిలి పుస్తక పఠనం అలవార్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ నెల 14వ, తేదీ నుండి ప్రారంభమైన 58 వ,జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలు నేడు 20వ, తేదీ తో ముగిసాయి. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో గల శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ శివకుమారి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారం రోజులుగా విద్యార్దులు చే వ్యాసరచన, క్విజ్, ప్రసంగాలు వంటి అంశాలపై పోటీలు నిర్వహించటం జరిగింది. జూనియర్స్, సీనియర్స్ విద్యార్థిల చే రెండు విభాగాలు గా పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ రోజు పోటీ పరీక్షలు లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్దులకు బహుమతులు, జ్ఞాపికలు ప్రదానం చెయ్యడం జరిగింది. గ్రంథాలయాలుకు వెళ్ళి పుస్తక పఠనం అలవర్చుకొని,తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ నెక్కంటి రామ్ జీ లు విద్యార్దులకు సూచించారు. గ్రంథాలయాలును విద్యార్దులకు పరిచయం చేయాలనే సదుద్దేశంతోనే గ్రంథాలయ వారోత్సవాలు, వేసవి శిక్షణ శిబిరాలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించి, వారిని భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకొన్ననాడే పోటీ పరీక్షలు లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత ఉద్యోగాలు అలంకరించవచ్చని విద్యార్దులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాకా శ్రీనివాస్,ఎంపిడిఓ భానూజీ, ఎంపిటిసి శీలం భాస్కరరావు, వి ఆర్ ఓ శాకా సత్య నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవం

### భద్రతా చర్యలు, భక్తులకు వసతుల కల్పన ఏర్పాట్లు గురించి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




**అనపర్తి (మనసులో మాట ) నవంబర్ 20..** బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం వద్ద, నవంబర్ 25 - డిసెంబర్ 2 వరకు జరగబోయే ప్రసిద్ధ బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి "షష్ఠి మహోత్సవం" సందర్భంగా, భద్రత చర్యలు, భక్తులకు వసతుల కల్పన ఏర్పాట్లు గురించి అధికారులు, కూటమి నాయకులతో సమీక్షా నిర్వహించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల తహసీల్దార్, ఎంపీడీఓ, మండల స్థాయి అధికారులు,బిక్కవోలు మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పిఠాపురంలో పశువులకు
## ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం



**పిఠాపురం, ( మనసులో మాట )నవంబరు 20..** పట్టణంలోని జగ్గయ్య చెరువు పశు వైద్యశాలలో గురువారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంయుక్త సంచాలకులు కోల కృష్ణమూర్తి,ఉపసంచాలకులు బి అంబేద్కర్ స్థానిక వార్డు కౌన్సిలర్లు చింతాడ నేలవేణి, బండి ఉమామహేశ్వరి, ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పాల ఉత్పత్తి పెంపునకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పశుపోషణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. శిబిరంలో డాక్టర్ తోట నవీన్ పిఠాపురం ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ టిఎస్ రమేష్ చంద్ర పర్యవేక్షణలో 56 పశువులకు చికిత్సలు అందించారు. గర్భ కోశ వ్యాధులు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. చికిత్సలో భాగంగా పశువులకు మినరల్ మిక్సర్లు,ఎదకు రావడానికి మందులు,డి వార్మింగ్ మాత్రలు, గర్భం ధరించిన వాటికి ప్రత్యేక ఇంజక్షన్లు అలాగే దూడల కోసం వివిధ రకాల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉందని దీనివల్ల పశువుల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని శిబిరానికి వచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పశు వైద్యశాల సిబ్బంది గోపాల మిత్రాలు, పశు వైద్య శాఖ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. రైతులుకు అవగాహన కల్పించి పశువుల సంరక్షణ పై సూచనలు ఇచ్చారు.

## సాటి జర్నలిస్టుకు అండగా...



**పిఠాపురం ( మనసులో మాట), నవంబరు 20:** పిఠాపురం మండలం జగ్గన్నలగొండవ గ్రామనివాసి జర్నలిస్ట సత్తిబాబు అనారోగ్యంతో బాధపడుతున్న పరిస్థితులను తెలుసుకునే పిఠాపురం జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు సత్తిబాబు కు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. అధ్యక్షుడు రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టు సోదరుడు దడాల సత్తిబాబు అనారోగ్య వార్త బాధించిందని తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వారికి జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి చిన్ని, ఉపాధ్యక్షుడు బి సురేష్,సభ్యులు టీ కామేశ్వరరావు, వై అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



అక్రమ మద్యం తరలిస్తూ సీజ్ చేయబడిన

## కారు బహిరంగ వేలం


**తణుకు (మనసులో మాట) నవంబర్ 20..** అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన 2020 మోడల్ కు స్కోడా ఆటో వోక్స్ వేగన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్లూ మెటాలిక్ కలర్ పెట్రోల్ కారును డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్,ఏలూరు ఉత్తర్వులు మేరకు ఈ నెల 25 వ తారీకు ఉదయము 11.00 గంటలకు తణుకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి సంక్షములో బహిరంగ వేలం నిర్వహించబడును.మరిన్ని వివరములకు తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారిని 9490874538 నెంబర్ నందు సంప్రదించగలరు. ఎవరైతే 4 లక్షలు పైన అధిక ధరకు పాడతారో వారికి వాహనము కేటాయించబడుతుంది. పాడిన మొత్తముతో పాటు దానిపై 18 శాతము జిఎస్టి కూడా అదేరోజు వెంటనే చెల్లించవలిసిఉంటుంది.

## వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 20..**పిఠాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నందు గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాస ముగింపు ఉత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగ రూపకార దీపాలంకరణ సేవ భక్తులను ఆకర్షించింది. ఆలయంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను 11 సార్లు ప్రదక్షణం జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి నున్న శ్రీరాములు, సేవా సమితి ప్రెసిడెంట్ చెరుకుపల్లి శ్రీనివాసు, అప్పలరాజు, రామ భాస్కరరావు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష పత్రి పూజ



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 20:** ముమ్మడివరం మండలం కొత్తలంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పార్వతి బ్రహ్మేశ్వర స్వామి వారికి అర్చకులు శ్రీకంఠ ప్రభాకరం చింత రాము శర్మ ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజ తదుపరి శాంతి కల్యాణం జ్యోతిర్లింగార్చన అంగ రంగ వైభవంగా జరిగింది. సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 20:** 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలు లో భాగంగా ముమ్మిడివరం గ్రంథాలయం ఆధ్వర్యంలో పభుత్వ బాలురు పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయం అభివృధి కమిటీ సభ్యులు విళ్ళవీరాస్వామి నాయుడు అన్నపూర్ణ ఫైనాన్స్ అధినేత గుడిమెట్ల సుబ్బారెడ్డి , ఆ పాఠశాల హెచ్ఎం బి. హనుమంతురావు చేతులమీదుగా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల సుబ్బారెడ్డి 10 కుర్చీలను లైబ్రరీకి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జాగు రాంబాబు. శీలంవెంకటరమణ. జాగు సత్తిబాబు. డ్రాయింగ్ టీచర్ చంద్రశేఖర్. ఎన్.విషు. పి.కృష్ణ,లైబ్రేరియన్ శీలం నాగరాజు ల తో పాటు పలువురు పాల్గొన్నారు .

# చంద్రబాబు నిరంకుశ పాలనపై తిరుగుబాటు తప్పదు

**- వైసీపీ జిల్లా కార్యాలయంలో దళిత నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం హెచ్చరిక**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** చంద్రబాబు నిరంకుశ పాలనపై తిరుగుబాటు తప్పదని వైఎస్సార్ సీపీ దళిత నాయకులు హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాలి వేణు నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు గోదావరి అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ అధ్యక్షతన గురువారం దళిత నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ప్రజా పరిషత్ ఛైర్మెన్ విప్పర్తి వేణు, మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి తలారి వెంకట్రావు సారథ్యంలో స్థానిక రాజమండ్రి రూరల్ వైసీపీ జిల్లా కార్యాలయంలో 'బాబు షూరిటీ – మోసం గ్యారంటీ', ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ, కోటి సంతకాల సేకరణ, విద్యను, వైద్యాన్ని పేదలకు దూరం చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం, చంద్రబాబు నిరంకుశ విధానాలను తీవ్రంగా నిరసిస్తూ ఎస్సీ సెల్ విభాగం కోటి సంతకాల సేకరణలో రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా భాగస్వాములు అయ్యారు. సంక్షేమం పక్కన పెట్టి వేల కోట్ల రూపాయలు అప్పులు చేసి వాటిని దేనికి ఎంత ఖర్చు చేశారు అన్నది కూడా జవాబు లేకుండా వ్యవహరిస్తూ, వాటిలో కొంత మొత్తాన్ని అమరావతి నిర్మాణం పేరున నీరు తొడడానికి మాత్రమే నిధులు ఉపయోగిస్తున్నట్టు ఉన్నది అన్నట్టు చేస్తున్నారన్నారు. 18 నెలలు కావస్తున్న ఒక్క పింఛను కూడా మంజూరు చేయలేదు, ఎస్సీ బీసీలకు 50 సంవత్సరాలు దాటితే పింఛన్ అందిస్తాను.. ఇంట్లో ఉన్న ప్రతి ఆడ బిడ్డకు నెలకు రూ.1500లు అందిస్తాను.., నిరుద్యోగ భృతి నిరుద్యోగ యువకులకు అందిస్తానని చేసిన వాగ్దానాలన్నీ గాల్లో వదిలేశారని సమావేశంలో వక్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపు నేస్తం జాడే లేదని, విజనరీ విధానంలో సందు సందుకు బెల్టు షాపులు పెట్టించి అక్రమ మద్యాన్ని అమ్మించి మద్యం మత్తులో యువత పాడై పోవడానికి మాత్రం కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉన్నదని ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. ఎస్సీల పట్ల చులకన భావంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తూర్పారబట్టారు. ఈ కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల అధ్యక్షులు, ఏడు నియోజకవర్గాల ముఖ్య నాయకులు, నక్కా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శాఖ పనితీరుపై రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ

**గ్రేడింగ్ లో ర్యాంకు పెంచుకోవటంపై దృష్టి సారించాలి - వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష**






**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** ప్రతి శాఖ పని తీరును రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, శాఖల వారీగా గ్రేడింగ్‌లో ర్యాంకు పెంచుకోవడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. కలెక్టరేట్ లో గురువారం సాయంత్రం ప్రభుత్వ శాఖల పనితీరు, సేవల నాణ్యత, లక్ష్యాల సాధన, ప్రజా సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామీణ నీటి సరఫరా, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ వంటి శాఖల ప్రాధాన్యత అంశాలను పరిశీలిస్తూ, అన్ని శాఖలు మెరుగైన గ్రేడ్ సాధించే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న అన్ని సేవల్లో పారదర్శకత, వేగం, నాణ్యత పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో ప్రతి కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను రూ.3 లక్షల యూనిట్ కాస్ట్‌తో నిర్మిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రాంట్ ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్లేసుల్లో ప్రజల సౌకర్యార్థం ఈ కాంప్లెక్స్‌లు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు.

ఈ కాంప్లెక్స్‌లలో 2 టాయిలెట్లు, 2 యూరినల్స్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐ సి డి ఎస్ , మెడికల్ ఆఫీసర్లు కలిసి ప్రతి మంగళవారం సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మెడికల్ ఆఫీసర్లు అంగన్ వాడీ కేంద్రాలను పర్యటించి, పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఎంతమంది శ్యాం , మ్యామ్ లోపాలు గల పిల్లలు ఉన్నారో గుర్తించి, సంబంధిత ఆరోగ్య పరిస్థితికి చెందిన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో డెలివరీలు అధికంగా జరిగే ప్రైవేట్ హాస్పిటల్స్ వివరాలు, మాతృ మరణాలు చోటు చేసుకున్న ఆసుపత్రుల వివరాలు తప్పని సరిగా సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ.34.31 కోట్ల వార్షిక లక్ష్యం ఉండగా, అక్టోబర్ నాటికి కేవలం రూ.13.13 కోట్లు మాత్రమే వసూలైనట్టు కలెక్టర్ తెలిపారు. వసూళ్లను వేగవంతం చేయాలని, మార్కెట్ కమిటీ గోపాలపురం మార్కెట్లో ఈ-నామ్ పథకం అమలు చేయాలని ఏడీ మార్కెటింగ్‌ను ఆదేశించారు. నిత్యావసర సరుకులు, వినియోగదారులు వినియోగించే ఉత్పత్తులు మార్కెట్లకు తీసుకు రావడంలో సిబ్బంది చొరవ చూపాలని, ఆ మేరకు రైతులకు తగిన విధంగా ప్రోత్సాహం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డీఆర్వో టీ సీతారామమూర్తి, ఆర్డీవో ఆర్ కృష్ణనాయక్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, సీపీఓ ఎల్ అప్పలకొండ, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వీ శాంతామణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కేఎన్ జ్యోతి, ఐసీడీఎస్ పీడీటీ శ్రీదేవి పాల్గొన్నారు.

# పుష్కరాల నాటికి సిటీ, రూరల్ రూపు రేఖలు మారుస్తాం

**-ప్రత్యేక ప్రణాళికతో డ్రెయినేజీ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్న ఎమ్మెల్యే గోరంట్ల**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 20:** రాబోయే పుష్కరాల నాటికి సిటీ, రూరల్ రూపు రేఖలు మారుస్తామని, అనేక నూతన విధానాలతో ముందుకు వెళతామని రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన అనేక విషయాలపై చర్చించారు. వీటిలో భాగంగా నూతనంగా 5 ఎంఎల్టీ ప్లాంట్లు నిర్మించాలని, మెయిన్ రైల్వే స్టేషన్ రోడ్డు, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్లను విస్తరణ చేయాలని, ప్రధాన డ్రెయినేజీ నిర్మించాల్సిన అవసరం ఉందని, హుకుంపేట మెయిన్ డ్రెయినేజీని చివరి వరకు నిర్మించాలని, క్వారీ సెంటర్ నుండి మల్లయ్య పేట వరకు రోడ్డును విస్తరణ చేసి సీసీ రోడ్డు నిర్మించాలని, ఎస్వీజీ మార్కెట్ నుండి 100 ఫీట్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ చేసి డ్రెయినేజీ నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, వార్డులన్నిటిని జీరో వర్క్ వార్డులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శేషగిరిరావు, రిట, మున్సిపల్ ఈఈలు మాధవి, అలీ, డీఈలు సత్యనారాయణ, లోవరాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగబోయే సమావేశంపై సర్వత్ర ఆసక్తి

**పిఠాపురంలో జనసేన నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశం**

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 20:** పిఠాపురం పట్టణంలో గల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో శుక్రవారం పిఠాపురం పట్టణ జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరుగుతుందని జనసేన పార్టీ కార్యాలయం ద్వారా ఒక ప్రకటన వెలువడింది. ఈ ఆత్మీయ సమావేశంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు 1నుండి 15 వార్డుల నాయకులు కార్యకర్తలు, అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 16 నుండి 30 వార్డు ల కార్యకర్తలు నాయకులు పాల్గొనానున్నారు. కార్యక్రమంలో ఐదుగురు సభ్యులు కమిటీ నేతలు ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ , ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదురి కిషోర్, జ్యోతుల శ్రీనివాస్ పాల్గొని కార్యకర్తలతో భవిష్యత్తు ప్రణాళికపై చర్చలు జరుపుతారని సమాచారం. అయితే పిఠాపురం జనసేన లో పాత కొత్త తరం జనసైనికులు, నాయకులు అనే వాదన ఇప్పటికే పలు మార్లు ప్రస్తావనకు వచ్చింది , వేరే పార్టీలో అధికారం అనుభవించి మరల జనసేన గెలిచిన తర్వాత వచ్చి ఇప్పుడు మేము నాయకులు అంటూ కొందరు వ్యక్తులు తమపై అధికారం చలాయించడం పట్ల పాత జనసైనికులు అసహనం వ్యక్తం చేస్తూ ఇప్పటికే సామాజిక మాధ్యమాలలో తీవ్రంగా చర్చించుకుంటున్నరు. ఈ తరుణంలో ఈ సమావేశం లో వర్గ విభేదాలు బయటపడేందుకు అవకాశం ఉంది. నేడు జరగబోయే సమావేశంలో పట్టణంలో గల ప్రతి వార్డుకు ఐదుగురు సభ్యులు కమిటీ నియమకం పాత జనసైనికులు కొత్త జనసైనికులు కలుపుకుని వేస్తారా లేదా అనే అంశంపై పట్టణ పార్టీ శ్రేణులలో, జన సైనికుల్లోనూ తీవ్రంగా చర్చలు సాగుతున్నాయి. సమావేశం పూర్తయిన తరువాత జరిగే పరిణామాలు ఏ విధంగా ఉంటాయి అన్నది వేచి చూడాలి...

# వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు




**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 20..** పిఠాపురం లో విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురయ్యే లోపాలను పరిష్కరించాలని ఉద్దేశంతో పిఠాపురం పట్టణంలో ఉన్న ఉప విద్యుత్ కార్యాలయం నందు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విశాఖపట్నం సిజిఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంతి జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారాయణ సమక్షంలో సమస్యలు పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కార న్యాయ స్థానం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ , కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరమ్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక వినియోగదారులు తమ సమస్యలను ముందుగా మీ ప్రాంత పరిధిలోని విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి గల సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. సంస్థ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి అవలంబించిన సందర్భాలలో వినియోగదారులు సమస్యలను న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని తెలియ జేశారు. విద్యుత్ మీటర్లు లోపాలు, కొత్త విద్యుత్ సర్వీసులు, మీటర్లు కాలిపోవుట, అదనపు లోడు మంజూరు, లోపల సరి చేయుట విద్యుత్ వినియోగదారుల బిల్లులలో లోపాలు సరి చేయుట వంటి ఫిర్యాదులుపై వెంటనే విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక,స్వతంత్ర సభ్యులు ఎస్.సుబ్బారావు, ఎన్.మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్, జె.ఇ, ఏఇ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



# చేబ్రోలులో కీలక సమీక్ష

**నియోజకవర్గ ప్రగతిపై ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దిశానిర్దేశం**

**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 20:** గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు గ్రామంలో జనసేన పార్టీ కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అధికారులు, శాఖల వారీగా గురువారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పునాదిస్థాయి సమస్యలను గుర్తించి, ప్రజలకు తక్షణం ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. విద్య, నీటి వనరులు, రహదారులు, ఆరోగ్య సేవలు, గ్రామీణ మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టితో అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన జనసేన పార్టీ బలోపేతంపై, ప్రజలతో అనుసంధానం పెంచుకోవాలని, ప్రతి గ్రామానికి చేరుకుని కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి చర్యలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పార్టీ విస్తరణ కోసం గ్రామ కమిటీ నాయకులు మరింత చురుకుగా పనిచేయాలని సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మరియు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, పెండెం దొరబాబు, జ్యోతుల శ్రీనివాస్, నియోజవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**ఎంఈఓ డేవిడ్**




**కాజులూరు (మనసులో మాట) నవంబరు 20..** ప్రస్తుత యుగం విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతికతకు ఆధారం కావడంతో ప్రతి విద్యార్థి తప్పనిసరిగా సైన్స్‌పై పటిష్టమైన అవగాహన సంపాదించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి డేవిడ్ అన్నారు. గురువారం మండలంలోని మంజూరు జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జీవక్రియలు పాఠ్యాంశం వివరించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఎంఈఓ డేవిడ్ మాట్లాడుతూ సైన్స్ కేవలం పాఠ్యాంశం మాత్రమే కాకుండా, జీవన విధానంలో అంతర్భాగం అని డేవిడ్ పేర్కొన్నారు. రోజువారీగా మనం ఉపయోగించే విద్యుత్ నుంచి మొబైల్ ఫోన్ల వరకు, ఇంటర్నెట్ నుంచి వైద్య సేవల వరకు ప్రతిదీ విజ్ఞాన శాస్త్రానికి అనుబంధమైందన్నారు. అందుకే విద్యార్థులు పుస్తకాలు చదవడం, ప్రయోగాలను అర్థం చేసుకోవడం, ప్రశ్నలు అడగడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలన్నారు. విద్యా ప్రగతికి సైన్స్ విషయాల్లో అర్థం చేసుకోవడమే కాకుండా, ఆలోచన విధానాన్ని మార్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. సైన్స్ బోధించే ఉపాధ్యాయులు కూడా పాఠ్యాంశాన్ని ప్రాక్టికల్ పద్ధతిలో, ప్రయోగాలతో, ప్రదర్శనలతో బోధిస్తే విద్యార్థుల్లో ఆసక్తి మరింత పెరుగుతుందని అన్నారు.ఇక ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ప్రయోగశాలలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని డేవిడ్ వెల్లడించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు, క్విజ్‌లు, సైన్స్ ఫెయిర్‌లు, మోడల్ తయారీ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటే వారి ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అవకాశాలు మరింతగా అందుబాటులో ఉంటాయని తెలిపారు.సైన్స్ అంటే కఠినమైనది అనే భావనను మార్చి, ఆసక్తితో నేర్చుకున్నప్పుడు అది అత్యంత ఆనందదాయకమైన విషయం అవుతుందని ఆయన సూచించారు. విద్యార్థులు చిన్న ప్రయోగాలనైనా చేసేందుకు ప్రయత్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయదుర్గ , ఉపాధ్యాయులు నున్న వాసుదేవరావు , బచ్చు సాయి , కందుకూరి రామకృష్ణమూర్తి , మీసాల శ్రీనివాస్, సిహెచ్ సత్యనారాయణ , ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పంచారామ క్షేత్రంలో వైభవంగా దీపోత్సవం



**పెద్దాపురం, మనసులో మాట అక్టోబర్ 20..** యావత్ భారతదేశం లోనే పంచరామ క్షేత్రముగా ప్రసిద్ధి చెందిన సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం కోటి దీపోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, చైర్మన్ కంటే జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ సత్యనారాయణమూర్తి దత్త శర్మ వినయ్ శర్మ వేద పండితులు సోమేశ్వర శర్మ అల్లకి రాజగోపాల్ శర్మ తదితర పండితులు శైవ సాంప్రదాయ పద్ధతిలో బాల త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ, దీపోత్సవ కమిటీ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహించారు. వేలాది మంది మహిళలు ఆలయంలో దీప సమర్పణ, జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో ఆలయ ప్రయాణం మారుమోగింది. దీపోత్సవం కమిటీ ఆధ్వర్యంలో 5000 మందికి అన్నప్రసాద వితరణ కూడా చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, దీపోత్సవం కమిటీ సభ్యులు, దేశ నలుమూలల నుండి తరలివచ్చిన వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగా రావు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

## శెట్టిబలిజ లు అంతా సుభాష్ కు అండగా ఉండాలి



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 20:** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో ఈ నెల 16న అమలాపురంలో నిర్వహించిన ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టి బలిజ వన సమారాధనకు లక్షా 50 వేల మందికి పైగా తరలివచ్చి వన సమారాధనను విజయవంతం చేసిన సంఘీయులందరికీ శెట్టిబలిజ రాష్ట్ర నాయకుడు, గుత్తుల సాయి గురువారం ఒక ప్రకటనలో అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. 1991లో ప్రస్తుత ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు ఆధ్వర్యంలో రావులపాలెంలో శెట్టిబలిజ మహానాడు నిర్వహించి శెట్టిబలిజల కీర్తి ప్రతిష్టలను నలు దిశలా వ్యాపింపచేశారన్నారు. గత మూడేళ్లనుండి మంత్రి సుభాష్ వన సమారాధన నిర్వహిస్తూ శెట్టిబలిజల ఐక్యతకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సంఘీయుల కష్టసుఖాల్లో పాల్పంచుకునేందుకు సుభాష్ చొరవ వెలకట్టలేనిది అన్నారు. సుభాష్ నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాయి పేర్కొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



## జాతీయ రహదారుల

# అభివృద్ధిపై కీలక సమీక్ష

**పుట్టపర్తిలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం - జాతీయ రహదారుల పురోగతిపై సమగ్ర సమీక్ష**

**జిల్లాలో మౌలిక సదుపాయాలకు ఊతం - జిల్లా కనెక్టివిటీ పెంపుకు కేంద్రం కట్టుబాటు - నితిన్ గడ్కరీ భరోసా**



పుట్టపర్తి, నవంబర్ 20:(మనసులో మాట) శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర రోడ్లు, రవాణా %ఎ% జాతీయ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం పుట్టపర్తికి విచ్చేశారు. ఆయన రాక సందర్భంగా పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. తరువాత కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భనలో రాష్ట్ర మంత్రులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు.కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు. తరువాత శ్రీనివాస గెస్ట్ హౌస్‌లో, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారులు మరియు రాష్ట్ర రహదారుల అభివృద్ధి పనులపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎన్‌ఎచ్‌ఏఐ ఉన్నతాధికారులు, ఆర్‌అండ్‌బీ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో అధికారులు:- ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతి, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లాలో కొత్తగా గుర్తించిన కనెక్టివిటీ అవసరాలు, రహదారి విస్తరణ, భద్రతా చర్యల బలోపేతం, భవిష్యత్ రహదారి అభివృద్ధి ప్రణాళికలపై పూర్తి వివరాలు అందించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సత్యసాయి జిల్లాలో రోడ్ల నాణ్యత, కనెక్టివిటీ, హైవే సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేసారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని జాతీయ రహదారి ప్రాజెక్టులకు అవసరమైన మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.



## విజయవంతంగా జరిగిన సందా రాఘవ జన్మదిన వేడుకలు

ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట) పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకుడు సందారాఘవ జన్మదిన వేడుకలు పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ముందు అత్యంత వైభవంగా టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కోలా ఫలంగా ఘనంగా విజయవంతంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు గజమాలతో సందా రాఘవా ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 33 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం 50 మంది రక్తదానం కూడా ఇవ్వడం జరిగింది. దాదాపు 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని పుట్టినరోజు సందర్భంగా నిర్వహించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ సందా రాఘవ కొన్ని సంవత్సరాలుగా టిడిపి పార్టీ ఎనలేని సేవలను చేసి మంచి గుర్తింపు పొందడం జరిగిందన్నారు. అంతేకాకుండా సమాజ సేవకుడిగా, ఎంతోమంది పేదలు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న గొప్ప వ్యక్తి తెలిపారు. టిడిపి పార్టీ ఏ కార్యక్రమాలు జరిగినా పాల్గొని తనదైన శైలిలో సేవలను అందించే గొప్ప మనసు అని వారు తెలిపారు. అనంతరం చందా రాఘవ మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలను ఇంత విజయవంతంగా చేసి, పాల్గొని విజయవంతం చేసిన నా మిత్రులకు, టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం పట్టణంలో టిడిపి పార్టీకి ఎల్లప్పుడు తన సేవలను అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా పేద ప్రజలను ఆదుకొనుట, ఆర్థిక సహాయాన్ని అందించుట నా కర్తవ్యం గా భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగూర్ హుస్సేన్, సాయినాథ్, అశోక్, ఓం ప్రకాష్ ,బిబి, జీలకర శ్రీనివాసులు, జింకా పురుషోత్తం, బొట్టు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### కాలభైరవుని చెంత భక్తి శ్రద్ధలతో

## కూష్మాండ దీపోత్సవం

**అమావాస్య గడియల్లో భక్తులచే అభిషేకం, దీపోత్సవం**

**ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట)..** పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో కూష్మాండ దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్నకాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య పూజలు రెండు రోజుల పాటు విజయవంతంగా నిర్వహించారు. ధర్మవరం నుంచే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి భక్తులచే అభిషేకాలు నిర్వహించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం హిందూపురంకి చెందిన లోకనాథ్, లావణ్య దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి, అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం అని పూజారి తెలిపారు. అనంతరం కంకణదారణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూర్వపు పూజారి శ్రీరాములు ఆచారి శివైక్యం చెందిన రోజు కావడంతో కుంటిమద్ది వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.

### మండల అధికారులతో

# సమీక్ష సమావేశం

పలమనేరు నవంబర్ 21( మనసులో మాట): పలమనేరు పురపాలక సంఘంలోని నీలం సంజీవరెడ్డి సమావేశం హాల్ నందు మండల అధికారులతో సమీక్ష సమావేశం అర్బన్ స్పెషల్ ఆఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా ఆధ్వర్యంలో డాక్టర్ డి. రవీంద్ర నిర్వహించడం జరిగింది. పట్టణంలోని బీసీ, ఎస్సీ హాస్టల్ యొక్క అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్( ఏ ఎస్ డబ్ల్యూ ఓ) ల తో సమీక్ష చేస్తూ హాస్టల్ యందు శానిటేషన్ సక్రమంగా ఉండునట్లు తగిన చర్యలు తీసుకొన వలనని విద్యార్థులకు విద్యతోపాటు యోగ, ధ్యానం ప్రతిరోజు చేయించాలని ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా భోజన మెనూ అమలు చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారితో సమీక్ష చేస్తూ మధ్యాహ్నం భోజన పథకమును సమర్థవంతంగా అమలు చేయాలని విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచాలని ఉత్తమ ఫలితాలు తీసుకురావాలని సూచించారు. పురపాలక సంఘం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సానటరి ఇన్స్పెక్టర్ వారితో సమీక్ష నిర్వహిస్తూ పట్టణమునందు శానిటేషన్ ను సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలని ప్రతిరోజు మంచినీటి సరఫరా చేయు వాటర్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ నీటి సరఫరా చేయాలని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సమర్థవంతంగా పనిచేసే మంచి పురోగతిని తీసుకురావాలని కోరారు. అనంతరం అర్బన్ స్పెషలాఫీసర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా డి రవీంద్ర లక్ష్మీ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలోని మున్సిపల్ ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంకులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఫై ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, ఎస్సై లోకేష్ రెడ్డి, సిడిపిఓ, ఐసిడిఎస్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ, బిసి, ఎస్సీ హాస్టల్ విద్యా వైద్య అధికారులు మెప్మా సిబ్బంది, మెప్మా సీఎం ఎం బాబా,శ్రీరాములు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, తదితరులు తదితరులు.



## అయ్యప్ప మాలధారణ భక్తాదులకు అన్న వితరణ చేయడం దైవ సేవతో సమానం

**ముఖ్య అతిథులు గురుస్వామి విజయకుమార్**

**ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట)** అయ్యప్ప మాలధారణ భక్తాదులకు అన్న వితరణ (బిక్ష) నిర్వహించడం దైవ సేవతో సమానమని గురుస్వామి విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్న వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి విజయకుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు డోలా రాజారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఈ సేవ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అనంతరం డోలా రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు గురుస్వామి కూడా అభినందనలు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు ఈ అన్న వితరణ కార్యక్రమం ఉంటుందని మాలాధారణ వేసిన భక్తాదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటిరోజు అన్న వితరణ కార్యక్రమానికి దాదాపు 600 మందికి పైగా అయ్యప్ప భక్తుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సూర్య ప్రకాష్, వీరనారాయణ, నారాయణరెడ్డి, రామలింగయ్య, నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరమునకు విశేష స్పందన

**రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకులు కన్నా వెంకటేష్**

**ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట)..** పట్టణంలోని కొత్తపేట హైస్కూల్ ఎదురుగా టిడిపి పట్టణ నాయకుడు సందా రాఘవ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని రక్త బంధం ఆర్గనైజేషన్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఈ శిబిరానికి 50 మంది రక్తదానం చేయడం జరిగిందని వారు తెలిపారు. సందా రాఘవ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల్లో పాల్గొని తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మంచి వ్యక్తిగా గుర్తింపు పొందడం జరిగిందన్నారు. సందా రాఘవ మాట్లాడుతూ కన్నా వెంకటేష్ చేస్తున్న రక్తదాన శిబిరాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నాయని, ఎంతోమందికి పునర్జన్మను ఇస్తున్నాయని తెలుపుతూ ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొనే అండర్ బి17 స్కూల్ గేమ్స్

**ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ధర్మవరం బాల, బాలికలు ఎంపిక**

**ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట)..** రాష్ట్ర స్థాయిలో ఈ నెల 21 తేదీ నుండి 23 తేదీ వరకు జరిగే 69 వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ అండర్ బి17 ఇంటర్ డిస్టిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలుర విభాగంలో ధర్మవరం పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ, కార్తిక్ , యేసు , ముగ్గురు బాలురు,బాలికల విభాగంలో శరణ్య , అలాగే అండర్ 14 విభాగంలో ప్రియా దీప్తి ధర్మవరం పట్టణానికి చెందిన 05 మంది మంది బాస్కెట్బాల్ క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి అనంతపురం జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్టోబర్ నెల నందు అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల , ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి తో పాటు ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు. ఎంపికైన క్రీడాకారులు గురువారం రోజున బయలుదేరి ఏలూరు జిల్లా నూజివీడు కి వెళ్లారు.



## మంగళగిరిటిడిపి ఆఫీసుకులో పలమనేరు నాయకులు



పలమనేరు నవంబర్ 21 (మనసులో మాట) : గురువారం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీకార్యాలయంలో టిడిపి రాష్ట్ర బీసీ మేదర సాధికార సమితి కన్వీనర్ రిటైర్డ్ ఎమ్మార్వో దూళిపాల ఏసుబాబు, రాష్ట్ర టిడిపి బీసీ మేదరసాధికార సమితి సభ్యులు కొండా శంకర్, వూటు కోట వెంకటరమణ, వెళ్లడం జరిగింది. టిడిపి ప్రధాన ఆఫీసులో వారు కొద్దిసేపు అక్కడ జరిగే కార్యక్రమాలను చూడడం జరిగింది.

### ప్రకృతి వ్యవసాయంపై

## మూడు రోజులు శిక్షణా కార్యక్రమం



పలమనేరు నవంబర్ 21 ( మనసులో మాట):ఆర్డీవో కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయం పైన మూడు రోజులు శిక్షణ కార్యక్రమము ఆర్ ఎస్ కె సిబ్బంది లకు జెడిఏ మురళి కృష్ణ ద్వారా గురువారంశిక్షణ కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణకు పలమనేరు డివిజన్, ఆర్ ఎస్ కె సిబ్బంది హాజరు కావడం జరిగింది. పలమనేరు ఏ డి ఏ సావిత్రి ఎంఏఓ సంధ్య ,పలమనేరు ,బైరెడ్డి పల్లె, వి. కోట, గంగవరం, పెద్ద పంజాణి మండలంలో పనిచేసే ఆర్ ఎస్ కె సిబ్బంది హాజరు కావడం జరిగింది. శిక్షణ అంశాలు ప్రకృతి వ్యవసాయం అనగానేమి ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలు గురించి,365 డీజీసీ, పీఎండీఎస్ మోడల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కు హాజరు అయిన వారు డి పి ఎం యు నుండి గురు ప్రసాద్, ఆషా జూనియర్ డీపీపీ ,విజయ, డి టి టి, రాజమ్మ డి ఎంఎంటి,వెంకటేష్ ,చంద్ర శేఖర్ ఎఫ్ఎం టి, నాగరమేష్ ఎఫ్ఎం టి,రమేష్ ఐ సి ఆర్ పి ,వెంకటరామిరెడ్డి ఐ సి ఆర్ పి హాజరు కావడం జరిగిందన్నారు.

# ప్రతి వ్యక్తి దైవ భక్తిని పెంపొందించుకోవాలి..

**శ్రీ సాయినాథ్ ట్రస్ట్ బృందం నిర్వాహకులు.**



ధర్మవరం నవంబర్ 20 (మనసులో మాట ) ప్రతి వ్యక్తి దైవభక్తిని పెంపొందించుకోవాలని శ్రీ సాయినాథ ట్రస్ట్ బృందం నిర్వాహకులు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గణేష్ విగ్రహానికి శత వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కమిటీ బండి వేణుగోపాల్, శ్రీ సాయినాథ్ ట్రస్ట్ బృందం మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దైవభక్తిని పెంపొందించుకున్నప్పుడు మంచి నడిబడక, మంచి మార్గంతో పాటు మంచి చదువు లభిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో యూత్ సంస్కృతి సాంప్రదాయాలను మరిచి, దురాలవాట్లకు అలవాటు పడడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను దైవభక్తిని ఆచరింప చేస్తే చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి అలవాట్లతో, మంచి మార్గముతో ముందుకు వెళతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనిత వాణి అధ్యాపకులు వనిత, సునీత, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
శుక్రవారం 21 నవంబర్ 2025


# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్ సూచన



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**
దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ సంకల్పం

- గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాబార్డ్ నిశ్శబ్ద శక్తి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- నాబార్డ్ 'ఎర్త్ సమ్మిట్'లో కీలక ప్రసంగం
- వ్యవసాయంలో ఏఐ వినియోగం ఇప్పుడు అవసరం, విలాసం కాదు అని వ్యాఖ్య




**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. గురువారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన నాబార్డ్ మొదటి 'ఎర్త్ సమ్మిట్'లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలోనే అతి పెద్ద రుణమాఫీలలో ఒకదాన్ని అమలు చేసి, దాదాపు 22 లక్షల కుటుంబాలకు రూ.21,000 కోట్ల ఉపశమనం అందించామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు నేరుగా, సమయానుసారం మద్దతు అందించేలా రైతు భరోసా అమలు చేస్తున్నామని వివరించారు. సాగునీరు, డిజిటల్ పంట రికార్డులు, కోత తర్వాతి మౌలిక వసతులలో పెట్టుబడులతో గ్రామీణ కుటుంబాల్లో బలమైన నమ్మకాన్ని పునరుద్ధరించామని ఆయన పేర్కొన్నారు. సంక్షోభ సమయాల్లోనే కాదు, రైతుల ప్రతి రోజూ అభివృద్ధి పయనంలో ప్రజా ప్రభుత్వం తోడుగా ఉంటుందని, ఇది తమ నిబద్ధత అని ఉద్ఘాటించారు.

### గ్రామీణ పునరుద్ధరణ వెనుక నిశ్శబ్ద శక్తి

నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ ఎర్త్ సమ్మిట్‌లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భారత దేశ బలం దాని నేలలోనే ఉందని, దాని గ్రామాలలో, రైతన్నల్లో ఉందని గుర్తు చేశారు. జాతి నిర్మాణ కాలంలో పుట్టి, శాంతిగా పనిచేస్తూ నిలిచిన గొప్ప సంస్థల్లో నాబార్డ్ అత్యుత్తమమైనదని డిప్యూటీ సీఎం తెలిపారు. పీఏసీలు ఆధునికీకరణ, సహకార సంస్థల బలోపేతం, వ్యవసాయ డిజిటలైజేషన్, ఎఫ్‌పీఓలకు సుస్థిర శక్తి ఇవ్వడం ద్వారా గ్రామీణ భారత పునరుద్ధరణ వెనుక ఉన్న నిశ్శబ్ద శక్తి నాబార్డ్ అని ఆయన అభివర్ణించారు. నాబార్డ్ విజయ రహస్యం గురించి ప్రస్తావిస్తూ, "వీళ్ళు డ్రామా చేయరు... డెలివర్ చేస్తారు" అని తాను నవ్వుతూ చెప్పినట్లు ఉదహరించారు.

### 21వ శతాబ్దానికి అనువైన సంస్థల నిర్మాణం

పండిట్ జవహర్లాల్ నెహ్రూ 20వ శతాబ్దానికి సంస్థలను నిర్మించారని, అలాగే తెలంగాణ 21వ శతాబ్దానికి అనువైన సంస్థలను నిర్మిస్తోందని డిప్యూటీ సీఎం అన్నారు. నాబార్డ్ ఇప్పుడు కేవలం వ్యవసాయానికి మద్దతు ఇవ్వడం కాదని, భవిష్యత్తు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మలుస్తోందని వివరించారు. టీ–ఫైబర్ ద్వారా 43,000 కి.మీ.కుపైగా డిజిటల్ బ్యాక్‌బోన్ దాదాపు ప్రతి గ్రామ పంచాయతీని కలుపుతోందని తెలిపారు. ఇది కేవలం బ్రాడ్‌బాండ్ కాదు, డిజిటల్ గౌరవం అని అన్నారు. భారతదేశంలోనే మొదటి గోల్డ్ స్టాండర్డ్ కార్బన్ క్రెడిట్స్‌ను పుడమి నాటే రైతులకు తెలంగాణ అందించిందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. డ్రోన్ల ఆధారిత పంట నిర్వహణ, ఏఐ మట్టి విశ్లేషణ, డిజిటల్ ఎఫ్‌పీఓ ప్లాట్‌ఫారమ్‌లు ఇక విలాసాలు కావని, భారత్ ఆహార భద్రతలో ప్రపంచాన్ని నడిపించాలంటే ఇవి అవసరం అని ఆయన పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో మహిళల ఎస్హెచ్‌జీలు సౌర వ్యాపారిణీలుగా మారుతున్నారని ఉదహరించారు.

తెలంగాణ ప్రభుత్వం నాబార్డ్‌తో లబ్ధిదారుగా కాదు, నిజమైన సహచరుడిగా కలిసి పని చేస్తామని హామీ ఇస్తున్నానని భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నాబార్డ్ చైర్మన్ షాజీ, నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఇక ఎంక్వయిరీ



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేందుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ–1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ–2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ–2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ–కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ–కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా– ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

పోచారం, అరికెపూడితో ముగింపు

దానం, కడియంలకు మరోమారు నోటీసులు



**హైదరాబాద్,నవంబర్ 20 (మనసులో మాట):**
సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. విచారణకు హాజరైతే వేటు పడుతుందని దానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. వేటు పడితే ఆరు సంవత్సరాల పాటు పోటీ చేయడానికి నో ఛాన్స్. ఈ క్రమంలో రాజీనామా చేసేందుకు దానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాజీనామా చేస్తే తన పరిస్థితి ఏంటని పార్టీ పెద్దలతో దానం సంప్రదింపులు జరుపనున్నట్లు తెలుస్తోంది.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి రాక

రేపు తిరిగి పుట్టపర్తికి ముర్ము ప్రయాణం



**హైదరాబాద్,నవంబర్ 20 (మనసులో మాట):**
తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## ఉద్యమాల గడ్డ, ధాన్యపు అడ్డా మా నల్లగొండ

- అత్యాధునిక ధాన్యం గోదాము, బత్తాయి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి
- నల్లగొండను అగ్రో ప్రొడ్యూస్ హబ్‌గా మార్చేందుకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి

**నల్లగొండ, నవంబర్ 20 (మనసులో మాట):**
నల్లగొండ జిల్లాను "వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రంగా"మార్చడానికి కీలక ప్రాజెక్టులను మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషిని అభ్యర్థించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, రాష్ట్ర సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండలో ఎఫ్‌సీఐ డివిజనల్ ఆఫీస్ మరియు బఫర్ స్టోరేజ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వాతావరణం, భూమి అనుకూలంగా ఉండటంతో ప్రధానంగా వరి పంటను అత్యధికంగా పండిస్తోందని, గతేడాది యాసంగిలో దేశంలోనే అత్యధికంగా వరి పండించిన రాష్ట్రంగా నిలిచిందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకి ధాన్యం సరఫరా చేయడంలో నల్లగొండ జిల్లా ముఖ్యపాత్ర పోషిస్తోందని, ఈ యాసంగి సీజన్‌లో తుఫాను వల్ల దెబ్బతిన్నా, జిల్లా ఏకంగా 8.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించిందని తెలిపారు. నిరంతరం అకాల వర్షాలు, అత్యాధునిక గోదాములు లేకపోవడం వలన ధాన్యం నాణ్యత తగ్గి, సకాలంలో ఎఫ్‌సీఐకి పంపడం కష్టంగా మారుతోందని మంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాతావరణ సమస్యల నుండి రైతులను కాపాడటానికి, నల్లగొండ జిల్లాకు ఒక ప్రత్యేకమైన, 1 లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల అత్యాధునిక గోదాం కేంద్రాన్ని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. శాస్త్రీయ పద్ధతిలో ఎక్కువ ధాన్యాన్ని నిల్వ చేసే పెద్ద స్టీల్ సైలోస్ గ్రెయిన్ డ్రైయర్స్ మరియు ఆటోమేటిక్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. గోదాముల నిర్మాణానికి తిప్పర్తి మండలంలో కావాల్సినంత స్థలం అందుబాటులో ఉందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో సుమారు 4.50 లక్షల టన్నుల తీపి బత్తాయి దిగుబడి వస్తుందని, నల్లగొండ బత్తాయికి ఎంతో ప్రసిద్ధి చెందిందని మంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. నల్లగొండ బత్తాయి రకాన్ని తక్షణమే భారత ప్రభుత్వ "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" పథకంలో చేర్చాలని మంత్రి కోరారు. దీనివల్ల అధికారిక బ్రాండింగ్, మెరుగైన మార్కెటింగ్, మంచి ధర లాంటి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. బత్తాయి నిల్వ సమస్యలను అధిగమించడానికి, అత్యవసరంగా 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజ్‌ను నల్లగొండకు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ముఖ్యమైన గోదాములు మరియు కోల్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరగా మంజూరు చేయాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కొత్త సౌకర్యాలు వస్తే, రైతులు సంతోషంగా ఉంటారని, ఆహార ధాన్యాలు పాడవకుండా ఉంటాయని, దేశానికి ధాన్యం సరఫరా నిరంతరం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, భారత ఆహార సంస్థ ఈడీ వనిత శర్మ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌పై అక్రమ కేసులు రేవంత్ లక్ష్యం

**రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ**



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికమన్నారు. కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ఠ అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సీఎం రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు. స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారు. కేటీఆర్‌కు అండగా ఉంటాం అని హరీశ్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులతో కేటీఆర్, బీఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయకక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట ఇది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తుండటం దుర్మార్గం. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం.స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్న చిల్లర డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం.' అని ట్వీట్ చేశారు.

# సిగాచి మృతుల కుటుంబాలకు మోసం

**తక్షణం ఆదుకోవాలని సీఎంకు హరీశ్ రావు లేఖ**

**హైదరాబాద్,నవంబర్ 20(మనసులో మాట):**

సిగాచి బాధితులకు ఇస్తామన్న కోటి పరిహారం హామీ ఏమైందని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నాలుగు నెలలు గడిచినా సిగాచి బాధితులకు పరిహారం అందకపోవడంతో.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా? అని హరీశ్ రావు నిలదీశారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గారు నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు.. చికిత్స ఖర్చులను పరిహారంలో కోత విధించడం అమానవీయం. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గం. సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తాం అని హరీశ్ రావు హెచ్చరించారు. పరిహారం కోసం బాధితుల చెప్పులు అరిగేలా తిరుగుతున్నా.. పాలకుల మనసు కరగడం లేదు. సిట్ వేయరు.. అరెస్టులు చేయరు.. నిస్సిగ్గుగా సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి న్యాయం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని 'సిగాచి' పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిజానికి ఏం జరిగింది? పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా? అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

# దేవుళ్ల పేరుతో సినిమాలు తీస్తావ్

**నమ్మకం లేదంటావా రాజమౌళి**

**మండిపడ్డ ఎమ్మెల్యే రాజాసింగ్**

**హైదరాబాద్,నవంబర్ 20(మనసులో మాట):**



రాజమౌళి ప్రతి సినిమాను హిందూ సమాజం బహిష్కరించాలని ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపునిచ్చారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో భాగంగా రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై తాజాగా రాజాసింగ్ స్పందించారు. ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోందన్నారు.. తన అమ్మానాన్నలకు హనుమంతుడిపై విశ్వాసం ఉంది కానీ.. తనకు లేదని రాజమౌళి అన్న మాటలను రాజాసింగ్ గుర్తు చేశారు. నీకు విశ్వాసం లేదు కానీ.. అదే ధర్మం, దేవుళ్లపై సినిమాలు చేసి.. రూ. కోట్లల్లో సంపాధించుకున్నావు కదా..? అని ప్రశ్నించారు. అసలు నీ ప్లాన్ ఏంది..? ఇప్పుడు వారణాసి పేరుతో మహేష్‌బాబును పెట్టి మరో సినిమా తీస్తున్నావ్.. ఈ మూవీ ప్రమోషన్‌లో భాగంగా ఈ వ్యాఖ్యలు చేశావా? అని నిలదీశారు. లేదా నువ్వు నిజంగానే నాస్తికుడివా..? ఓ సారి డిక్లేర్ చేయ్యాలని డిమాండ్ చేశారు. అసలు నీ తప్పేం లేదు.. అసలు తప్పు హిందులదే అన్నారు. నీలాంటి నీశ్చపు డైరెక్టర్లను హిందువులు కనుగొనలేక పోతున్నారన్నారు. ధర్మం పట్ల, హిందూ దేవుళ్ల పట్ల నమ్మకం లేని రాజమౌళి సినిమాలు హిందువులు ఎందుకు చూడాలని రాజాసింగ్ నిలదీశారు. 'బాహుబలి సినిమా తీశావు.. ప్రభాస్‌తో శివలింగాన్ని ఎత్తించావు.. కోట్ల రూపాయలు సంపాధించుకున్నావు.. మళ్లీ మా హిందు దేవుళ్లపై నమ్మకం లేదని చెబుతున్నావు. రాజమౌళికి ఇది కొత్తేం కాదు.. భగవాన్ శ్రీకృష్ణుడికి చెందిన 16 వేల మంది దాసులను, లవర్స్ అంటూ హేళన చేశాడు. నాకు రాముడిపైన ఇష్టం లేదు.. రాముడి స్టోరీ బోరింగ్ స్టోరీ అని గతంలో ట్వీట్ చేశాడు. ఇప్పుడు హనుమంతుడిపైన కామెంట్స్ చేశాడు.. హిందువులకు ఓ సూచన.. ఇలాంటి డైరెక్టర్లపై కంప్లేంట్ ఇవ్వండి. ఇలాంటి వ్యక్తులను జైల్లో వేస్తేనే హిందూ దేవుళ్లపై కామెంట్స్ చేస్తే ఏం జరుగుతుందో తెలుస్తుంది. ఇలాంటి పనికిరాని డైరెక్టర్ సినిమాలు చూడొద్దు.. మనం ఇలాంటి వ్యక్తులు తీసిన సినిమాలు చూస్తాం.. వాళ్లు వందలు వేల రూపాయలు సంపాధించుకుంటారు. ఇలా నాస్తికత్వం పేరుతో మన దేవుళ్లపై కామెంట్స్ చేస్తారు.. అందుకే ఈ డైరెక్టర్ సినిమాలు బ్యాన్ చేద్దాం..' అని రాజాసింగ్ వ్యాఖ్యానించారు.

# కేటీఆర్‌పై రాజకీయ కక్షసాధింపు

- స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వం కుట్ర
- మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు వేముల, వినోద్

**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కక్ష సాధింపు చర్యలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ పార్టీని కట్టడి చేయడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఎలాంటి అవినీతి జరగని ఫార్ములా ఈ కార్ రేస్‌లో విచారణకు ఏసీబీ అనుమతి ఇస్తూ గవర్నర్ అనుమతి తెలపడంతో కాంగ్రెస్, బీజేపీలు కలిసి కేటీఆర్‌పై కుట్రలు చేస్తున్నాయనేది తేటతెల్లామైంది. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చినపుడు, ఎన్నికలు వచ్చినపుడు ఇలాంటి కేసుల అంశాన్ని తెరపైకి తెచ్చి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్‌పై విచారణ పేరుతో కొండను తవ్వి ఎలుకను పట్టలేకపోయారు. ఇప్పుడు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కక్షపూరిత రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపింది. అందులో భాగంగానే విచారణ పేరిట కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడు. ఫార్ములా ఈ కార్ రేస్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిండు కేటీఆర్. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులను కట్టడి చేయగలం అనుకోవడం పొరపాటే. మీరెన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగడుతూనే ఉంటాం. కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. న్యాయస్థానాలపై మాకు పూర్తి నమ్మకం ఉంది.. మీరు చేసే కుట్రలను న్యాయస్థానాల్లో ఎదుర్కొంటాం అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలు సరికాదు అని మాజీ ఎంపీ వినోద్ కుమార్ అన్నారు. సమాజంలో ప్రజల అంశాలపై ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అని మండిపడ్డారు. పూర్తి పారదర్శకతతో నిర్వహించిన ఫార్ములా ఈ రేస్‌లో రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతున్నది కాంగ్రెస్ సర్కార్ అని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నడు రేవంత్ రెడ్డి అని వినోద్ కుమార్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందటం అప్రజాస్వామికం. అక్రమ కేసులతో కేటీఆర్, బిఆర్ఎస్ నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. సీఎం రేవంత్ రెడ్డి కుట్రలను న్యాయపరంగా ఎదుర్కొంటాం అని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

# దేవుడిని అడ్డంగా పెట్టుకుని సినిమాలు

- కనీస సామాజిక బాధ్యత లేని రాజమౌళి
- వారణాసి టైటిల్ వ్యాఖ్యలపై మండిపడ్డ మాధవీలత

**హైదరాబాద్,నవంబర్ 20(మనసులో మాట):**




దర్శకుడు రాజమౌళి దేవుణ్ణి అడ్డంగా పెట్టుకొని డబ్బులు సంపాదిస్తున్నారని బీజేపీ నాయకురాలు మాధవి లత పేర్కొన్నారు. తాజాగా వారణాసి టైటిల్ రిలీజ్ సందర్భంగా రాజమౌళి చేసిన కామెంట్లపై మాట్లాడుతూ... నమ్మకాన్ని వ్యాపారంగా వాడుకుంటున్నారని మండిపడ్డారు. హిందువులు తేరగా దొరుకుతున్నారా? రాముడికి ఒకే పెళ్లాం ఉంది అంటున్న రాజమౌళికి ఎంతమంది పెళ్లాలు ఉన్నారని ప్రశ్నించారు. కర్మ ఫలితం అనుభవించాడు కాబట్టే ఆంజనేయుడు లేడని అన్నాడు.. సినిమా చూసే మా వాళ్లకు బుద్ధి ఉండాలని హిందువులను ఉద్దేశించి అన్నారు. వందల కోట్లు సంపాదించిన నీవు.. బాహుబలి సినిమాకి పనిచేసిన వారికి ఏమైనా ఇచ్చావా? అని నిలదీశారు. రాజమౌళి భక్తిని తీసుకురాలేదు? దాన్ని వాడుకుంటున్నారన్నారు. భక్తే లేదు అనే వాడి దగ్గరికి మనం వెళ్తామా? నీవు ఏమి దైవ సేవ చేశావ్.. అయిన దేవుడు అన్ని కోట్లు ఇచ్చాడు కదా..? అని నిలదీశారు. నీకు ఎందుకు అంతా బాధ.. మనమే మన హిందూ ధర్మాన్ని కించ పరుస్తున్నామన్నారు మాధవి లత.. 'మా కష్టం మీద విష బిందువు వేస్తున్నారు.. దయచేసి మీరు ఇలాంటి కామెంట్స్ చేయకు.. వ్యక్తి గతం అయితే ఇంట్లో మాట్లాడుకోవాలి.. ఆయన మాట్లాడింది వ్యక్తిగతం కాదు.. సినిమా వాళ్లు ఈ అంశంపై స్పందించక పోవడం వాళ్ల సొంతం.. అక్కినేని నాగేశ్వరరావు ఎప్పుడు దైవ దూషణ చేయలేదు.. మన మతం మీద మనమే సినిమాలు తీస్తూ దూసిస్తే ఎలా? సినిమా చూసే వాళ్లు కూడా భక్తి లేదని అనుకుంటే ఆయన వ్యాపారం తుస్సు మంటుంది.. ఆయనకు సామాజిక బాధ్యత లేదు.. టికెట్ కొనుక్కుని సినిమా చూసే వాళ్ళను అవమానించారు.. మనసు గాయ పరిచారు.. అందరూ నాస్తికులు అయితే నీ సినిమా చూసేది ఎవరు? నా దేవుళ్ళను ఒవైసీ బ్రదర్స్ అవమానించారని నేను రాజకీయాల్లోకి వచ్చాను.. నా దేవుళ్ళ పైకి ఎవరు వచ్చిన ఊరుకోను.. నాకు పదవి వచ్చిన రాకున్నా ఇలానే ఉంటా.. రాజమౌళి మాటల ప్రభావం పడుతుంది.. ఆంజనేయ స్వామిని అన్నావు కాబట్టే ఇప్పుడు నీకు చుట్టుకుంటుంది.. షూటింగ్ లలో దేవుణ్ణి ఇంకా ఏమన్నావో..? రాజమౌళి తో సమాధానం భగవంతుడు ఇప్పిస్తారు.. దేవుడు ఉన్నాడు అని ఆయనతోనే చెప్పిస్తారు.. బస్తీ మే సవాల్ చూడండి.. ఆయన మీద జాలి కూడా పోయింది.. రాముడి మీద అసహ్యంగా మాట్లాడారు.. ఆయనకు క్షమాపణకు కూడా అర్హత లేదు.. తగిన గుణపాఠం చెప్పాలి..' అని రాజమౌళిపై ఫైర్ అయ్యారు.



# సౌదీ ప్రమాద బాధితులకు కేటీఆర్ పరామర్శ

**కుటుంబాలకు అండగా ఉంటామని హామీ**

**మృతదేహాల తరలింపునకు విదేశాంగ అధికారులతో మాట్లాడతామని హామీ**

**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

సౌదీ అరేబియాలో ఇటీవల జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో దుర్మరణం పాలైన ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన యాత్రికుల కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన అనంతరం శ్రీ కేటీఆర్ గారు మీడియాతో మాట్లాడుతూ, ఈ దురదృష్టకర సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. మృతదేహాల తరలింపు లేదా ఇతర ఏమైనా కార్యక్రమాలు చేయాల్సి ఉంటే, వాటిని పూర్తి చేయడానికి విదేశాంగ అధికారులతో స్వయంగా మాట్లాడతామని కేటీఆర్ తెలిపారు. మరణించిన వారి పట్ల పూర్తి శ్రద్ధ వహించడానికి ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పక్షాన తమ బృందం సౌదీ అరేబియాకు వెళ్లారని ఆయన తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్ గారితో పాటు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి మహమ్మద్ అలీ, యువ నాయకుడు ముఠా జై సింహ, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్, గోరటిలపై ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,నవంబర్ 20(మనసులో మాట):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నల కు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# ఎమ్మెల్సీ వాణిదేవీకి కేటీఆర్ పరామర్శ



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

ఎమ్మెల్సీ వాణిదేవి గారు గత వారం స్వల్ప అస్వస్థతకు గురైన నేపథ్యంలో, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం మాదాపూర్‌లోని ఆమె నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వాణి దేవి గారు పూర్తిగా కోలుకున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంట పార్టీ నేతలు, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి, తక్కళ్ళపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, డా. సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారని తెలిపారు.

# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

- ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం
- ఉపాసనా కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి



హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):

టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదెల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే... ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన పట్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులవే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి వివరకు విజయవంతంగా గర్భం దాల్చే అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

# ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోండి

**బాలసదనం విద్యార్థులకు కలెక్టర్ పి. ప్రావీణ్య సూచన**

**సోషల్ మీడియాకు దూరంగా ఉండి, నిరంతరం శ్రమించాలని విద్యార్థులకు కలెక్టర్ హితవు**




సంగారెడ్డి, నవంబర్ 20 (మనసులో మాట):

సంగారెడ్డి బాలసదనంలో గురువారం ప్రపంచ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, బాలసదనం విద్యార్థులు అనాథలమని అధైర్యపడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. పిల్లల సురక్షిత జీవనం కోసం ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. "జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి" అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు సోషల్ మీడియా నుండి దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలని ఆమె సూచించారు. బాలసదనాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, కస్తూరిబా స్కూళ్లు సహా జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే అవకాశం బాలసదనం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడున్న పిల్లలందరూ దత్తత (అడాప్ట్) అయ్యి తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లే రోజు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణ కోసం తమ సంస్థ పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు డా. చక్రపాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కుమార్తె, భార్యపై కత్తితో దాడి

**భార్య మృతి**



ఖమ్మం, నవంబర్ 20 (మనసులో మాట):

తన కుమార్తెతో పాటు తన భార్యపై కూడా కత్తితో భాస్కర్ అనే వ్యక్తి గురువారం ఉదయం 7 గంటల సమయంలో దాడికి పాల్పడిన సంఘటనలో భార్య అక్కడికక్కడే మృతి చెందింది. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గట్టయ్య సెంటర్ లో ని జీవితా ఫంక్షన్ హాల్ లో పనిచేసే మృతురాలు గోగుల వాణి ( 36) పని చేస్తోంది. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలో గల నేరడ గ్రామస్తురాలు ఆమె. దాడికి పాల్పడి కత్తితో మెడపై కోసిన నిందితుడు భాస్కర్ ఆమె భర్త. వీరిద్దరికీ 9వ తరగతి చదువుతున్న కుమార్తె హర్షవర్ధిని , ఏడవ తరగతి చదువుతున్న మహేంద్ర అనే పిల్లలు ఉన్నారు. గత కొంతకాలంగా భార్యాభర్తలు విడిగా ఉంటున్నట్లు సమాచారం. ఈరోజు ఉదయం ఏడు గంటలకు జరిగిన ఈ సంఘటన తో ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మృతురాలి బంధువులు అందించిన సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని , కేసు నమోదు చేసుకొని , దర్యాప్తు ప్రారంభించారు. కాగా నిందితుడు భాస్కర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# నిబంధనలు పాటించే మిల్లర్లకే ధాన్యం

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, నవంబర్ 20 (మనసులో మాట):

నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడం లేదని తెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమే బ్యాంకు గ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ ధాన్యం తీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపు తీసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లర్లకు కేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలని అన్నారు. రైస్ డెలివరీకి సంబంధించి గోదాముల సమస్య పరిష్కారం కోసం నూతన గోదాములు నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించి దరఖాస్తులు అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల స్పేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలివరీ సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, మిల్లర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ప్రశ్నాపత్రం

# లీకేజీ వ్యవహారం

**బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు**

**మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి**



హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):

కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అలాగే హుజూరాబాద్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల లో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు.

## వికారాబాద్ జిల్లా కోర్టు

# సంచలన తీర్పు

**భార్య, ఇద్దరు పిల్లల దారుణ హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష!**

వికారాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):

వికారాబాద్ జిల్లా కోర్టు గురువారం ఒక చారిత్రక తీర్పును వెలువరించింది. 2019 సంవత్సరంలో తన భార్యతో పాటు ఇద్దరు పసిపిల్లలను అత్యంత కిరాతకంగా హత్య చేసిన కేసులో నిందితుడైన గురు ప్రవీణ్ కుమార్‌కు మరణశిక్ష (ఉరిశిక్ష) విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %& సెషన్స్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి సంచలనాత్మక తీర్పు ఇచ్చారు. మరణశిక్ష (ఉరిశిక్ష), మరియు 10,000 రూపాయల జరిమానా కూడా. జరిమానా చెల్లించని పక్షంలో: అదనంగా 6 నెలల కఠిన కారాగార శిక్ష అనుభవించాలి. ఈ వివరాలను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు.

**అనుమానంతో పసిపిల్లల హత్య**

శేరిలింగంపల్లికి చెందిన గురు ప్రవీణ్ కుమార్, చాందినిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి ఏంజెల్ అనే పాప కూడా జన్మించింది (చాందినికి అంతకుముందే వివాహం జరిగి ఆయాన్ బాబు అనే కుమారుడు ఉన్నప్పటికీ, నిందితుడు తమ బిడ్డేనని అంగీకరించాడు). అయితే, భార్య చాందిని మొబైల్ ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతోందనే అనుమానం నిందితుడు గురు ప్రవీణ్ కుమార్‌కు బలంగా ఉండేది. ఈ విషయంలో చాలా సార్లు గొడవలు జరిగాయి. భార్యపై అనుమానం పెంచుకున్న ప్రవీణ్, ఆమెను చంపాలనే ఉద్దేశంతో 04.08.2019 రోజు రాత్రి పిల్లలు నిద్రించిన తర్వాత దారుణానికి ఒడిగట్టాడు. భార్య చాందిని: ఇనుప రాడ్డుతో కొట్టి చంపాడు. కుమారుడు ఆయాన్ (బాబు) రాడ్డుతో కొట్టి హత్య చేశాడు. కుమార్తె ఏంజెల్ (పాప) గొంతు పిసికి దారుణంగా హత్య చేశాడు. ముగ్గురిని హత్య చేసిన తర్వాత గురు ప్రవీణ్ కుమార్ తాను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోవాలని భావించి రైలు పట్టాల వైపు వెళ్లాడు. మార్గమధ్యలో వికారాబాద్ పోలీస్ స్టేషన్ కనిపించగా, తాను చేసిన నేరాన్ని చెప్పి వెళ్లామని స్టేషన్‌కు వచ్చి, అధికారుల ఎదుట లొంగిపోయాడు.

**పోలీసుల పటిష్ట దర్యాప్తు**

పోలీస్ అధికారులు వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని, క్రైమ్ నెంబర్ 247/2019, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారులు అప్పటి టౌన్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస్ రావు, అప్పటి డీఎస్పీలు పి. సీతారాం, ఏ. సంజీవ రావు కేసును లోపాలు లేకుండా, పటిష్టంగా దర్యాప్తు పూర్తి చేసి సాక్ష్యాలను కోర్టులో సమర్పించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పి. సుధాకర్ రెడ్డి కృషి, దర్యాప్తు అధికారుల సమర్థత కారణంగా ఈ కేసులో నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడింది. నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకొని జడ్జి ఈ చారిత్రక తీర్పును ప్రకటించారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ కేసులో కృషి చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవీ విచారణ

హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):


టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవి సుబ్బారెడ్డిని విచారించారు.

# హిందూసమాజాన్ని వేదనకు గురి చేసిన రాజమౌళి

**క్షమాపణలు చెప్పకుంటే సినిమాలు ఆపేస్తాం**

**విశ్వహిందూ పరిషత్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్**

హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):




హనుమంతుడుపై టాలీవుడ్ సినీ దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పకపోతే.. కచ్చితంగా ఆయన సినిమాలు ఆపేస్తాం అంటూ విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. తండ్రి మనోభావాలను సైతం కించపరుస్తూ మాట్లాడారని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాముడు, కృష్ణుడు, హనుమంతుడు దేవుళ్లుగా కనిపించలేదా? అని ప్రశ్నించారు. హిందూ సమాజం చూస్తూ ఊరుకోదని దర్శకుడు రాజమౌళిని రవికుమార్ హెచ్చరించారు. రాజమౌళి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్ర వేదనకు గురిచేశాయని పేర్కొన్నారు. 'ప్రముఖ దర్శకుడు రాజమౌళి గారు హిందూ సమాజం ముందు గల్లీ స్థాయి వ్యక్తిగా దిగజారిపోయారు. హనుమంతుడికి, మీ క్లిప్స్ రిలీజ్ అవకపోవడానికి సంబంధం ఏంటి?. కృష్ణుడు నీ దృష్టిలో జగద్గురువు కాదు. రాముడు, కృష్ణుడి, హనుమంతుడిపై మీరు చేసిన విమర్శలను విశ్వహిందూపరిషత్ ఖండిస్తుంది. మీ వ్యాఖ్యలను ధర్మ ద్రోహంగా భావిస్తాం. అంజనేయ స్వామిని నిందించడం మీకు ఫ్యాషన్‌గా మారింది. మదం, గర్వంతో మాట్లాడిన ప్రేలాపనలుగా భావిస్తాం. మీ తండ్రిని కూడా బాధించేలా మాట్లాడావు. మీ ప్రచారాలకు, మీ క్లిప్స్ కి హనుమంతుడికి సంబంధం ఏమిటి. కాసుల గర్వంతో మాట్లాడితే విశ్వహిందూ సమాజానికి క్షమాపణలు చెప్పు. భేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పు. దైవాన్ని అవహేళనం చేసేలా మీ సినిమాల్లో ఉంటే.. విశ్వహిందూ పరిషత్ ఆ సినిమాలు ఆపేస్తుంది' అని సత్య రవికుమార్ వార్నింగ్ ఇచ్చారు.

# ఐమాక్స్ లో రెండు రోజుల పాటు ఈశాన్య రాష్ట్రాల సినీ ప్రదర్శన

**ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**రాష్ట్ర సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక వెల్లడి**




**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ప్రసాద్ (ఐమాక్స్) థియేటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ప్రాంతీయ సినిమాల వేడుకలను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అండ్ టీజీఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీజీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు, అస్సాం రాష్ట్ర కల్చర్ అండ్ ఆర్‌డి శాఖల అడిషనల్ చీఫ్ సెక్రెటరీ కళ్యాణ్ చక్రవర్తి, తెలుగు మరియు ఈశాన్య భాషా సినిమాల ప్రముఖులు పాల్గొంటారు.

### ప్రదర్శన వివరాలు

ప్రసాద్ ఐమాక్స్ థియేటర్‌లోని స్క్రీన్–4, స్క్రీన్–5లలో ఈ సినిమాలు ప్రదర్శించనున్నారు. 8 ఈశాన్య భాషల సినిమాలు, 4 తెలుగు సినిమాలు. భాషలు: అస్సామి, మణిపురి, నేపాలి, ఖాసీ, హిందీ, తెలుగు. సినిమాల ప్రదర్శనకు మరియు ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకి, థియేటర్ నిర్వాహకులకు స్పెషల్ కమిషనర్ సూచించారు. సాంస్కృతిక వైవిధ్యాన్ని అవగాహన చేసుకునేందుకు ఈ సినిమా ప్రదర్శనలను తిలకించాలని నగర ప్రజలకు స్పెషల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ప్రదర్శించే వివిధ సినిమాలు, వాటి భాష, షెడ్యూల్ నిడివి వివరాలు జతపరచడం జరిగిందని ఆమె తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**



**ఖమ్మం, నవంబర్ 20 (మనసులో మాట):**

గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచి పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళికలు అందించాలని అన్నారు.పంచాయతీ తుది ఓటర్ జాబితాకు సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేసి చెక్ చేసుకోవాలని, ప్రతి వర్గంలో మహిళలకు రిజర్వేషన్ 50 శాతం అమలు కావాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు, ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ను కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన శాసనసభ్యులు నవీన్ యాదవ్ శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నవీన్ యాదవ్‌ను స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి. నరసింహా చార్యులు కూడా పాల్గొన్నారు.

# ఖనిజ రంగంలో తెలంగాణకు గుర్తింపు

- సింగరేణికి జాతీయ కమిటీలో చోటు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు హర్షం



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ కార్యాచరణ ప్రారంభించడం ద్వారా మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా ముందున్న నేపథ్యంలో దేశవ్యాప్త గుర్తింపును పొందుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కీలక ఖనిజ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి ప్రముఖ స్థానం కల్పించడం దీనికి నిదర్శనమని ఆయన తెలిపారు.

### సింగరేణికి జాతీయ స్థాయి గుర్తింపు

ఈనెల 19వ తేదీన నీతి ఆయోగ్ ప్రకటించిన జాతీయ స్థాయి కీలక ఖనిజాల గుర్తింపు, అన్వేషణ కమిటీలో సింగరేణి సంస్థకు ప్రాధాన్యతనిస్తూ ఆ సంస్థ సీఎండీని సభ్యునిగా పేర్కొంటూ ఆఫీస్ మెమొరాండం విడుదల చేసిన నేపథ్యంలో శ్రీ భట్టి విక్రమార్కమల్లు గురువారం ఈ ప్రకటన చేశారు. దేశ అవసరాలకు కీలకమైన ఖనిజాల అన్వేషణను తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంతర్జాతీయ విస్తరణ: ఇప్పటికే ఆస్ట్రేలియా, రష్యా, ఘనా వంటి దేశాలతో వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నామని, ఈ రంగంలో గల అవకాశాలను అధ్యయనం చేయటానికి ఏజెన్సీలను నియమించుకున్నామని తెలిపారు. ఇటీవల కేంద్రం నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందన్నారు. సింగరేణి ప్రాంతంలోని గుట్టల్లో, ఓపెన్ కాస్ట్ గనుల మట్టిలో, అలాగే థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ మరియు బాటమ్ యాష్‌లో ఉన్న కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌ను గుర్తించి, వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలపై కలిసి పనిచేసేందుకు ఎన్ఎఫ్‌టిడిసి, ఐఎంఎంటి, జెఎన్ఏఆర్‌డిడిసి వంటి జాతీయస్థాయి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వ దిశా నిర్దేశంలో సింగరేణి అవలంబిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర గనుల శాఖకు రాసిన లేఖలో సింగరేణి మోడల్‌ను స్వీకరించాలని ప్రస్తావించడం మన రాష్ట్ర విధానాలకు జాతీయ స్థాయిలో దక్కుతున్న గుర్తింపుగా భావించవచ్చన్నారు. అలాగే, గ్రీన్ ఎనర్జీ రంగంలోనూ సింగరేణి విస్తరణ కోసం ఎన్టీపీసీ అనుబంధ సంస్థ అయిన ఎన్జీఈఎల్ సంస్థతో కలిసి పని చేయడానికి ఒక ఒప్పందం కుదుర్చుకున్నామని పేర్కొన్నారు.

### రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదంపై హర్షం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్‌తో కలిసి సింగరేణి సంస్థ 2,300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదనకు కుదుర్చుకున్న ఒప్పందానికి బుధవారం ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఉభయ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా మరియు దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా సహకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టామన్నారు. రాజస్థాన్లోని సోలార్ వ్యాలీలో 1,500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ మరియు మంచిర్యాల సమీపంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయనున్నారు. క్యాబినెట్ సమావేశంలో ఈ ఒప్పందానికి అనుమతి ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్‌ను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.



# ఔషధ నియంత్రణలో తెలంగాణ మోడల్

**ఇథియోపియా ప్రతినిధుల ప్రశంసలు**

**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలోని ఔషధ నియంత్రణ విధానాలు, నియంత్రణ వ్యవస్థలు ఇథియోపియా అధికారులను ఆకట్టుకున్నాయి. ఇథియోపియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్, ఫార్మాస్యూటికల్ ప్రొక్యూర్‌మెంట్ సర్వీసెస్, ఇండస్ట్రియల్ పార్క్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో కూడిన బృందం ఈ రోజు తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించింది. సందర్శన సందర్భంగా, తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తమ నియంత్రణ విధానాలు, ఫీల్డ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులో ఉండేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రతినిధి బృందానికి సమగ్రంగా వివరించింది. తెలంగాణ డీసీఏ అమలు చేస్తున్న పటిష్టమైన విధానాలపై ప్రతినిధులు ప్రశంసలు తెలియజేశారు. ఈ సందర్శన ద్వారా పొందిన అనుభవాలు, తమ దేశంలోని ఔషధ నియంత్రణ వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితంగా ఉపయోగపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌కు 'ఫిజికల్ ఇంటెలిజెన్స్'

**విజనరీ టెక్నాలజిస్ట్ అలెక్స్ కిప్‌మాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్చలు**



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

ప్రపంచ సాంకేతిక రంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలకు (మైక్రోసాఫ్ట్ కినెక్ట్, హోలోలెన్స్ వంటి మిక్స్‌డ్ రియాలిటీ ప్లాట్‌ఫారమ్‌లకు) నాయకత్వం వహించిన విజనరీ టెక్నాలజీ నిపుణుడు, అనలాగ్ ఏఐ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) అలెక్స్ కిప్‌మాన్ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టులకు అత్యాధునిక సాంకేతికతను జోడించే దిశగా సాగింది. కిప్‌మాన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న తదుపరి తరం 'భౌతిక మేధస్సు వ్యవస్థల (ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్స్)' ను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులతో సమన్వయం చేసే అవకాశాలపై ముఖ్యమంత్రి విస్తృతంగా చర్చించారని తెలిపారు. అనలాగ్ ఏఐ తమ అధునాతన సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లతో హైదరాబాద్ నగరంలో ఉన్న ట్రాఫిక్ రద్దీ, పట్టణ వరదలు, వాతావరణ మార్పు అంచనా వంటి సంక్లిష్ట సమస్యలను పరిష్కరించేందుకు సహకరించడానికి ఆసక్తి వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. ఈ సాంకేతిక సహకారం రాష్ట్ర అభ్యర్థన మేరకు లభిస్తుందని కిప్‌మాన్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాష్ట్రం సాంకేతికంగా మరింత ఎదగాలనే లక్ష్యంతో రాబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ (డిసెంబర్ 8–9) లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అలెక్స్ కిప్‌మాన్‌ను ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు.

# నాణ్యత, పారదర్శకతే ముఖ్యం

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
- 17% తేమ రాగానే తక్షణమే కొనుగోలు చేయాలని ఆదేశం
- లోపాలు సహించబోమని హెచ్చరిక



**మిగుళ్ళపల్లి, నవంబర్ 20 (మనసులో మాట):**

అదనపు కలెక్టర్ శ్రీ అశోక్ కుమార్ గురువారం మొగుళ్ళపల్లి మరియు అనంగుల తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాటించాల్సిన నిబంధనలు, పారదర్శకతపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. పీపీసీ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరికుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆయన ఆదేశించారు. 17% తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, రోజు కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య, సేకరించిన అంచనా ధాన్యం పరిమాణం, 17% తేమ శాతం వచ్చిన రైతుల సంఖ్య, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. అదేవిధంగా, రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్‌ను క్రమ పద్ధతిగా నిర్వహించాలని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం రైతుల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైతు కేంద్రానికి వచ్చిన తేదీ, వచ్చిన రోజు తేమ శాతం, 17% తేమ శాతం వచ్చిన తేదీ, రైతుకు ఇవ్వబడిన గన్నిబస్తాల సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలు వంటి అంశాలను తప్పక నమోదు చేయాలని సూచించారు. రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన ఆదేశించారు. తదుపరి, కోత జరుగుతున్న పొలాలలో హార్వెస్టింగ్ ప్రక్రియను పరిశీలించి, కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, లోపాలు గమనిస్తే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల, మొగుళ్ళపల్లి తహసీల్దార్లు ఇమామ్ బాషా, సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 20 (మనసులో మాట):**

జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా సహకార అధికారి తో కలిసి డివిజనల్ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుతో కలిగే లబ్ధిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 438 ఎకరాలలో సాగు జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి మిగతా లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో ఆదాయం అధికంగా ఉంటుందని, ఈ విషయంపై రైతులకు వివరించి పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సదుపాయాలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత వారికి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక చర్యలను చేపడుతుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి పంట ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసి చెల్లింపులు చేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకుగాను జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# పీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆగ్రో చైర్మన్ బాలరాజు



**బాన్సువాడ, నవంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలరాజు, మహేష్ కుమార్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. సన్మానం అనంతరం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనేక ముఖ్య అంశాలపై అధ్యక్షుడితో కాసుల బాలరాజు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ కీలక భేటీలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు అబ్దుల్ ఖాలేక్, మాజీ ఎంపీపీ ఎజాస్, మాజీ జెడ్పీటీసి గోపాల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అందే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి

**డీపీఆర్ఓ ఎంఏ గౌస్**



**ఖమ్మం, నవంబర్ 20 (మనసులో మాట):**

పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలని డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ అన్నారు. డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనం అలవాటు పెంచాలని అన్నారు. పుస్తకాలు జ్ఞాన ధనాగారాలని, పుస్తకాలు లభించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో ఉద్యోగార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు ఏర్పాటు చేశామని, అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పుస్తకాలు మనసుకు దివిటిలని, భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి. ఇమామ్, ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి, ఎం. సుమలత, కె. రవిబాబు, బి. బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శత శాతం ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట, నవంబర్ 20 (మనసులో మాట):**

నారాయణ పేట జిల్లాలో ఈ సారి పదో తరగతి ఫలితాలను శత శాతం సాధించేందుకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి పరీక్షల గురించి, పాఠశాలల్లో పూర్తయిన సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షా ఫలితాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ ఏ 1 పరీక్షల్లో వివిధ సబ్జెక్టులలో ఎక్కువ శాతం ఉత్తీర్ణత, తక్కువ శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల పై చర్చించారు. తక్కువ ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కారణాలు అడిగి వివరణ కోరారు. చాలా మంది హెచ్ ఎం లు ఉపాధ్యాయుల కొరత ప్రధాన కారణంగా జవాబిచ్చారు. అయితే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో వీలున్న పరిస్థితులను బట్టి స్థానికంగా వేరే వారిని నియమించాలని డి ఈ ఓ కు కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థుల ఉపస్థితి పైన సమీక్షించారు. ఎక్కువ సంఖ్యలో అనుపస్థితిలో ఉన్న విద్యార్థుల గురించి వెంటనే వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు ఉపస్థితి మెరుగు పడటానికి చర్యలు తీసుకోవాలని హెచ్ ఎం లను ఆమె ఆదేశించారు. అదేవిధంగా వివిధ సబ్జెక్టులలో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ కావడం పై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో హెచ్ ఎం లు సమీక్షలు జరిపి కారణాలు విశ్లేషించి ఫలితాలు మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో అపార్ ఐడీల జనరేషన్ చాలా తక్కువ స్థాయిలో ఉందని, వెంబడే అందరూ ఎంఈఓ లు వంద. శాతం అపార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతిలో డీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను సీ గ్రేడ్ కు, సీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను బి గ్రేడ్ కు, అలాగే బి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఏ గ్రేడ్ కు వచ్చేలా వారి నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. మొత్తానికి ఈ సారి పదో తరగతి పరీక్షా ఫలితాలలో నారాయణ పేట జిల్లా వంద శాతం సాధించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, డీ ఈ ఓ గోవింద రాజులు, డీ ఈ ఓ కార్యాలయ అధికారులు విజయ్ సాగర్, రాజేందర్, అన్ని మండలాల ఎంఈఓ లు, జీ హెచ్ ఎం లు, హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# సమావేశానికి అధికారులను పిలవాలి

**బీజేపీ కార్పొరేటర్ల డిమాండ్**



**హైదరాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో అనేక జీహెచ్ఎంసీ ఆస్తులకు సంబంధించి పలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో ఎటువంటి లాభం లేకుండానే జీహెచ్ఎంసీ ఆస్తులు బదలాయింపు కావడం వల్ల సంస్థకు తీవ్ర నష్టం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పక్ష నాయకుడు శంకర్ యాదవ్ మరియు బీజేపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఉదాహరణకు, మల్కాజ్‌గిరి పరిధిలో 400 గజాల స్థలాన్ని ఇటీవల స్థాయి సంఘ సమావేశంలో తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్‌కు కేటాయిస్తూ తీర్మానం చేసినప్పటికీ, బదులుగా జీహెచ్ఎంసీకి ఎటువంటి లాభం కలుగలేదని వారు పేర్కొన్నారు. కనీసం శానిటైజేషన్ డిపార్ట్‌మెంట్ లేఖలు రాసినా రోడ్లపై ఉన్న తీగలను కూడా పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ వారు తీయట్లేదని అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో ఎంతో రెవెన్యూ జనరేట్ అవుతున్నప్పటికీ, దానిని ప్రభుత్వంలో ఉన్న వేరే శాఖలకు అప్పగించడం వల్ల జీహెచ్ఎంసీకి పట్టులేకుండా పోవడం, ఆదాయం కోల్పోవడం జరుగుతున్నదని వారు తెలిపారు. ఇటీవల మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన స్థలంలో పార్క్ నిర్మాణాన్ని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పనులు ఆపాలని జోనల్ కమిషనర్‌కు నోటీసులు పంపడం మరో ఉదాహరణగా వారు ప్రస్తావించారు. అలాగే, హెచ్ఎండీఏ డిపార్ట్‌మెంట్ నగర పరిధిలో చెరువుల పునరుద్ధీకరణ, మురుగునీటి శుద్ధీకరణ తదితర పనులను చేపట్టడం మానేసి, కేవలం పార్కులపైనే దృష్టి సారించి ప్రైవేటు వారికి స్థలాలు కేటాయిస్తూ ఉండడం గమనించవచ్చని అన్నారు. ఈ సమస్యలపై చర్చించేందుకు ఆయా సంబంధిత శాఖలైన అడిషనల్ కలెక్టర్లను మరియు హెచ్ఎండీఏ అధికారులను కౌన్సిల్ సమావేశానికి పిలిపించాలని భారతీయ జనతా పార్టీ పక్ష నాయకుడు శంకర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు రాసిన లేఖను కమిషనర్ ఆర్ సీ కర్ణన్ గారికి జీహెచ్ఎంసీ బీజేపీ మీడియా ఇంచార్జ్, మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ అందజేశారు.

# ప్రైవేట్ ఆసుపత్రులకు డీఎంహెచ్ఓ హెచ్చరిక

- అనవసర సిజేరియన్లు, లింగ నిర్ధారణ చేస్తే రిజిస్ట్రేషన్ రద్దు!
- నిబంధనల అమలుపై ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రవి రాథోడ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ హెూం, జీవనజ్యోతి హాస్పిటల్, ఆయుష్ హాస్పిటల్, ఆరోగ్య హాస్పిటల్‌లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల నిర్వహణ, నిబంధనల అమలుపై ఆయన కీలక సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో సిజేరియన్ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించామని వైద్యాధికారి తెలిపారు. సిజేరియన్ చేయాల్సిన పరిస్థితులు ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ ప్రసవాలు చేయాలని, నిబంధనలను ఉల్లఘించి ఎవరైనా చేసినట్లైతే వారి రిజిస్ట్రేషన్ కాన్సెల్ చేసేందుకు వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

### లింగ నిర్ధారణపై కఠిన చర్యలు

స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్‌లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సరిగా పూర్తి చేసి సమర్పించాలని, వాటిని ప్రతిరోజూ పీసీపీఎన్‌డీటీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ/మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా "ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు" అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

### ఆసుపత్రుల నిర్వహణపై మార్గదర్శకాలు

గర్భవిచ్ఛిత్తి (అబార్షన్) విషయంలో, ఎంటిపి చట్టం ప్రకారం నమోదు చేసుకున్న ఆసుపత్రులు మాత్రమే అబార్షన్లు చేయాలని, నమోదు చేయని ఆసుపత్రుల్లో చేసినట్లైతే ఎంటిపి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు. ఆసుపత్రి మేనేజ్‌మెంట్లు పాటించాల్సిన ఇతర ముఖ్య సూచనలను డీఎంహెచ్ఓ తెలిపారు. అత్యావసర సేవలకు సంబంధించిన ఫోన్ నంబర్లు, వారు అందించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన ధరల పట్టిక, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పీసీపీఎన్‌డీటీ సర్టిఫికేట్‌లను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. పనిచేయు సిబ్బంది వివరాలు, వారి అర్హత సర్టిఫికెట్లను ఆసుపత్రులలో ఉంచాలని, సిబ్బందిని/డాక్టర్‌లను మార్చినట్లైతే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు ఆ వివరములు ముందుగానే తెలియపరచాలని సూచించారు.

# 24న కొడంగల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**అక్షయ పాత్ర కిచెన్, ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాట్ల పరిశీలన**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పర్యవేక్షణ**



**కొడంగల్, నవంబర్ 20 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 24వ తేదీన వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు రానున్న సందర్భంగా, జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. అక్షయ పాత్ర కిచెన్ షెడ్: కొడంగల్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ శివారు నందు రెండు ఎకరాల భూమిలో నిర్మించనున్న అక్షయ పాత్ర కిచెన్ షెడ్ భూమి పూజ కోసం స్థలం, మ్యాపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో చర్చించి స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. అనంతరం దుద్యాల మండలం హ్యాకింపేట శివారు నందు ఏర్పాటు చేయనున్న ఎడ్యుకేషన్ హబ్ భూమి పూజ ఏర్పాట్లను కూడా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ హర్షి చౌదరి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ అండ్ బి అధికారి శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ రాంబాబు, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధి చైతన్య శరత్ తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రాత్రిపూట వసతి గృహాల ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు వసతులు, దుప్పట్లపై కలెక్టర్ రాహుల్ రాజ్ ఆరా**

**మెరుగైన లైటింగ్, పరిశుభ్రతపై సిబ్బందికి కీలక సూచనలు**



**మెదక్, నవంబర్ 20 (మనసులో మాట):**

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ గురువారం రాత్రి జిల్లా కేంద్రంలోని సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహ సముదాయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సదుపాయాలు, భోజనం, ఆరోగ్య పరిరక్షణ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులతో కలసి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నూతన దుప్పట్ల పంపిణీ జరిగిందా లేదా అని కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. భోజనం తయారీ, ఆహార నాణ్యత, వసతి గృహ పరిసరాల పరిశుభ్రత, దినచర్య నిర్వహణపై సిబ్బందిని ప్రశ్నించారు. హాస్టల్‌లో విద్యార్థులకు సరిగా లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. చదువులో మరింత పురోగతి సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల రక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో కీలక సూచనలు చేశారు. వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యానికి తావు ఉండదని, సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాశాఖ నిబంధనల అమలును కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 20 (మనసులో మాట):**

బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, భుక్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన అవసరమని, తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి చిన్న అలవాట్లు కూడా పెద్ద మార్పులు తీసుకొస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు బాలల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించామని వివరించారు. గతంలో రాగి, జొన్న వంటి పౌష్టికాహారాన్ని పెద్దవాళ్లు ఎక్కువ తీసుకునేవారని, ప్రస్తుతం పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిల్లో పీరియడ్స్ కారణంగా అనీమియా ఎక్కువగా కనిపిస్తోందని, ఇందుకు ఐరన్ మాత్రలను ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. పాఠశాల మెనూ లో తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని చేర్చాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఇంగ్లీష్ నేర్చుకోవడంలో పిల్లలు ముందుకు రావాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. మంచి ర్యాంకులను సాధించేందుకు క్రమశిక్షణతో చదవాలని సూచించారు. సోషల్ మీడియా దూరం పాటించి, మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, సైబర్ క్రైమ్‌ల నుంచి జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని, ఇలాంటి ప్రయత్నాలు జరిగితే వెంటనే తల్లిదండ్రులకు సమాచారమివ్వాలని చెప్పారు. అనంతరం ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందజేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై కలెక్టర్ విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సంతకాల సేకరణ బోర్డుపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డీసీపీఓ రాజేంద్రప్రసాద్, సీడబ్ల్యూసీ ప్రతినిధులు వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయులు సమీర్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ

**పరిగి మండలంలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరణ**



**పరిగి, నవంబర్ 20 (మనసులో మాట):**

శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తేజస్ నెట్‌వర్క్ సహకారంతో, పరిగి మండలంలోని మొత్తం 50 ప్రభుత్వ పాఠశాలల్లో 'ప్రేరణ ఎఫ్ఎల్ఎన్ ' కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి (ఎంఈఓ) ఎం. గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛందంగా అందించిన ఎఫ్ఎల్ఎన్ పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మొత్తం 45 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నటువంటి శిక్షణ ఫౌండేషన్ వారికి ఎంఈఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) వెంకట ప్రసాద్ మరియు స్వప్న పాల్గొన్నారు. అదేవిధంగా శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటర్ అయినటువంటి తులజప్ప, మెంటర్స్ కవిత, రమేష్ లు పాల్గొన్నారు.

# ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు

**● కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాచలం, నవంబర్ 20 (మనసులో మాట):**

అధికారులందరు సమన్వయంతో కలిసి ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేలా అధికారులకు అప్పగించిన విధులను అంకితభావంతో కలిసి పనులు చేసి విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తెప్పోత్సవము, ఉత్తర ద్వారా దర్శనం బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా నామమాత్రపు ధరలతో సౌకర్యాలు కల్పించే విధంగా లాడ్జి, హోటల్ యజమానలనులతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్‌కు సూచించారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం కరకట్ట,తెప్పోత్సవం వైకుంఠ ద్వార దర్శనం దగ్గర టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం భక్తుల కోసం ఏర్పాటుచేసిన టాయిలెట్లు సరిపడా ఉండేలా చూసుకోవాలని, అవసరమైతే ఐటిసి వారి సహకారంతో టెంపరరీ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏకాదశి కార్యక్రమాలతో పాటు భక్తులు దర్శనీయ స్థలాలకు వెళ్లే విధంగా అలాగే ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు బుజ్జి గొప్ప, బెండలపాడు, రథం గుట్ట, పగిడేరు ప్రాంతాలను దర్శించే విధంగా ఏర్పాటు చేయాలని, మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా ఎస్ హెచ్ జి మహిళలు మరియు ఆదివాసి గిరిజన మహిళలతో గోదావరి కరకట్టలపై స్టాల్స్ ఏర్పాటు చేసి సాంప్రదాయకమైన గిరిజన వంటకాలు ప్రదర్శించేలా చూడాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ తరపున తెప్పోత్సవం ఉత్తర ద్వార దర్శనం అయిపోయే వరకు భద్రాచలం తో మొదలుకొని ఏకపాక వరకు బార్ షాపులన్నీ బంద్ చేయాలని, ఐటీసీ వారి సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకొని గోదావరి బ్రిడ్జి పై సీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఈ సంవత్సరం భక్తులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా చూసి జూట్ బ్యాగులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణంలో డస్ట్ బిన్ లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సంవత్సరం గోదావరిలో బోటింగ్ పాయింట్ లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచి గజఈతగాళ్లను సిద్ధం చేసి పర్యాటకులు నామమాత్రం రు-సుముతో గోదావరిలో విహరించేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తులకు సరిపడా ప్రసాదం కౌంటర్లు లడ్డు కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, యాత్రికులు చిన్న పిల్లలు తప్పిపోయిన సమాచారం అందించడానికి ప్రధానమైన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలోజిల్లా ఐటీడీఏ పీవోబి.రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, దేవస్థానం ఈఓ దామోదర్ రావు,కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్పీ పాల్వంచ సతీష్ మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జీవితానికి వెలుగునిస్తాయి



**● పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత సద్వినియోగం చేసుకోవాలి**

**● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, నవంబర్ 20 (మనసులో మాట):**

జీవితానికి వెలుతురునిస్తూ భవిష్యత్తుకు దారి చూపేవి గ్రంథాలయాలేనని సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని రాబోయే కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి భవిష్యత్తులో స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రంథాలయంలో వార్తాపత్రికలు, కథల పుస్తకాలు, నవలలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, అలాగే ప్రతి రోజు 5 పేజీలు చదివి అలవాటుగా మార్చుకోవాలని ఆయన కోరారు. ఆధునాతన సౌకర్యాలతో నూతన గ్రంథాలయ భవనం త్వరలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. అనంతరం గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాసం పోటీ, చిత్ర లేఖనం పోటీలలో ప్రతిభ చూపిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లక్ష రూపాయల చెక్కును విరాళంగా గ్రంథాలయముకు అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కార్యదర్శి బాలమ్మ, స్థానిక ప్రతినిధులు, అధికారులు తదితరులు హాజరైనారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**మహిళా సాధికారిత కేంద్రం కో-ఆర్డినేటర్ చైతన్య**

**తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**




**సూర్యాపేట, నవంబర్ 20 (మనసులో మాట):**

బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యంతో కృషి చేయాలని మహిళా సాధికారిత కేంద్రం కో-ఆర్డినేటర్ చైతన్య పిలుపునిచ్చారు. గురువారం తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలలోని మామిడాల, గొట్టిపర్తి, రావులపల్లి గ్రామాలలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే హానికర ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, మరియు పిల్లల భవిష్యత్‌పై కలిగే ప్రభావాలను ప్రతి వర్గానికి వివరించి అవగాహన కల్పించారు. చిన్నారుల విద్య, ఆరోగ్యం మరియు భద్రతను కాపాడటంలో బాధ్యతను ప్రజలకు వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలోని ప్రతి వ్యక్తి చిన్నారుల భవిష్యత్తు రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థుల సహకారం అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండీ నాగులుమీరా, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సఖి సెంటర్ నుండి, మహిళా సాధికారిత కేంద్రం నుండి చైతన్య, వినోద్, ఐసీడీఎస్ టీచర్లు రమాదేవి, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైజర్లు ఖైరున్నిసా బేగం సంయుక్తంగా కలిసి నిర్వహించారు. వీరు గ్రామాల్లో క్షేత్రస్థాయి స్కూల్ టీచర్లు, ఆశాలు, ప్రభుత్వ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు సిబ్బందితో కలిసి ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పిల్లలు, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాకు 'జల శక్తి పురస్కారం'

**మా విజయానికి 'సమిష్టి కృషే కారణం'**

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగాం, నవంబర్ 20 (మనసులో మాట):**

జనగామ జిల్లాకు రాష్ట్ర, కేంద్ర స్థాయిలో వివిధ అంశాల్లో వరుసగా అవార్డులు వస్తున్న నేపథ్యంలో, గురువారం అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్‌లో సంబరాలు చేసుకున్నారు. జల సంరక్షణలో భాగంగా చేపట్టిన 'మన జిల్లా మన నీరు' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, జిల్లా, మండల, గ్రామ స్థాయి కార్యాలయాల్లో ఇంకుడు గుంతలను నిర్మించి, జిల్లాకు కేంద్ర 'జల శక్తి పురస్కారం' వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ రిజ్వాన్ బాషా షేక్‌ను అన్ని శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ మంత్రివర్యుల చేతుల మీదుగా కలెక్టర్ అవార్డు అందుకున్నందుకు ఈ వేడుకను నిర్వహించారు. కలెక్టర్ చేత కేక్ కట్ చేయించి, తమ సంతోషాన్ని, అభిప్రాయాలను అధికారులు పంచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో పనిచేస్తున్నందుకు తమకు గర్వంగా ఉందని, కలెక్టర్ తమకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. విధి నిర్వహణలో భాగంగా చాలా జిల్లాల్లో పని చేసినప్పటికీ, ఈ జిల్లాలో భయం లేకుండా, స్వేచ్ఛ వాతావరణంలో నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేసేందుకు కలెక్టర్ గారు ఇస్తున్న సహకారం మర్చిపోలేమని అధికారులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. జిల్లాకు వచ్చే ప్రతి అవార్డులో అన్ని శాఖల అధికారుల కృషి ఉంటుందని, జిల్లాను అన్ని అంశాల్లో రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉంచేందుకు ఎల్లప్పుడూ అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.



# నేటి నుండి యాషెస్ సిరీస్

## సిద్ధంగా ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్లు

## పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం

టెస్టు క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక సిరీస్ యాషెస్‌కు అంతా రెడీ అయ్యింది. ఆస్ట్రేలియా వేదికగా మరికొన్ని గంటల్లోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఈ యాషెస్ టెస్టు సిరీస్‌ను క్రికెట్‌లో అతిపెద్ద టెస్టు సిరీస్‌గా అభివర్ణిస్తారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నవంబర్ 21న పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈసారి ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తుంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లు ఎన్ని ఉన్నప్పటికీ, ఇరుజట్లు ఈ సిరీస్‌ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ సిరీస్‌లో నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలోనే కాంట్రవర్సీలు, ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధాలు ఇవన్నీ ఇంకొక ఎత్తు! ఇందులో బ్యాటర్ సెంచరీ చేసినా, బౌలర్ ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ పేరు మార్మోగిపోతుంది. అలాంటి సిరీస్?కు ఆసీస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు రెడీ అయ్యి, టెస్టు క్రికెట్ ఫ్యాన్స్?కు ఫుల్? మజా ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా పిచ్?లపై ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం ఉంది. రేపు పెర్త్ స్టేడియంలో జరగనున్న యాషెస్ తొలి మ్యాచ్‌లోనూ పిచ్ పేసర్లకే సహకరించవచ్చు! అలాగే ఈ పిచ్‌పై టెస్టుల్లో ఆసీస్‌కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆతిథ్య ఆస్ట్రేలియా ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. పెర్త్ స్టేడియంలో జరిగిన అన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. అందుకే ఈ మ్యాచ్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ తీసుకనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టు ఉదయం 7:50 గంటలకు ప్రారంభమవుతుంది. దీనికి అరగంట ముందు టాస్ పడుతుంది. టీవీలో స్టార్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. అలాగే జియో హాట్‌స్టార్ ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్ చేయవచ్చు. అయితే దీనికి సబ్‌స్క్రిప్షన్ తీలుకోవాల్సి ఉంటుంది. కానీ జియో యూజర్లకు ఎంపిక చేసిన ప్లాన్‌పై ఫ్రీగా అందిస్తోంది. కాగా, ఈ సిరీస్ 1882- 83లో ప్రారంభమైంది. అంటే దీని చరిత్ర 140 సంవత్సరాలకు పైమాటే! ఇరు దేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. ఇప్పటిదాకా యాషెస్‌లో 73 సిరీస్‌లు జరిగాయి. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32 సార్లు సిరీస్‌లో దక్కించుకుంది. 7 సిరీస్‌లు డ్రా గా ముగిశాయి. ఇక టెస్టుల విషయానికొస్తే, 364 టెస్టు మ్యాచ్‌ల్లో ఆసీస్- ఇంగ్లాండ్ తలపడ్డాయి. ఇందులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసీస్ 152 టెస్టుల్లో విజయం సాధించగా, ఇంగ్లాండ్ 112 మ్యాచ్‌ల్లో నెగ్గింది. మరో 97 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, బ్రైడాన్ కార్సే, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, మాథ్యూ పాట్స్, జోష్ టోంగ్, విల్ జాక్స్ ఆస్ట్రేలియా జట్టు : ఉస్మాన్ ఖవాజా, జేక్ వెదరాల్, మార్నస్ లాబుషేన్,స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, మైఖేల్ నెసెర్

# ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు

## బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ అండగా నిలిచాడు. కొందరు అతని ఎదుగుదలను ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపాడు. కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమిపాలైంది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు బంతిని డిఫెండ్ చేయలేకపోయారు. దాంతో పిచ్ క్యురేటర్‌పై విమర్శలు వచ్చాయి. అయితే క్యురేటర్ తప్పిదం లేదని, తాము కోరిన పిచ్‌నే ఇచ్చాడని మ్యాచ్ అనంతరం గంభీర్ స్పష్టం చేశాడు. తమ బ్యాటర్లే పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడలేకపోయారని తెలిపాడు. దాంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమైంది. గౌహతి వేదికగా శనివారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుండగా.. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గంభీర్‌పై వచ్చిన విమర్శలను తిప్పి కొట్టిన సితాన్షు కోటక్.. కొందరు పనిగట్టుకొని తమ హెడ్ కోచ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అభిప్రాయపడ్డాడు.'క్యురేటర్‌పై విమర్శలు రావద్దనే గౌతమ్ గంభీర్ ఆ నిందను తనపై వేసుకున్నాడు. ఇతర దేశాలు కూడా వారి సొంతగడ్డపై తమ బలాలకు అనుగుణంగా ఉండే పిచ్‌లనే తయారు చేసుకుంటాయి. మేం కూడా సొంతగడ్డపై ఆడేటప్పుడు స్పిన్ పిచ్‌లపై ఆధారపడుతాం. స్పిన్నర్లకు కొంత సాయం లభించేలా నాలుగు, నాలుగున్నర రోజుల పాటు ఆట సాగే పిచ్‌లను ఆశిస్తాం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకరించే పిచ్‌లను కోరుకుంటాం. తొలి టెస్ట్ పరాజయం అనంతరం జనాలు కేవలం గౌతమ్ గంభీర్ గురించే మాట్లాడుతున్నారు. బ్యాటర్ల వైఫల్యం గురించి కానీ బ్యాటింగ్ కోచ్ పనితీరును కానీ ప్రస్తావించడం లేదు. భారత్ ఓడిన ప్రతీసారి గంభీర్‌పైనే విమర్శలు వస్తున్నాయి. బహుషా గంభీర్ పట్ల కొంతమందికి వారి సొంత ఎజెండాలు ఉండవచ్చు. పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. కోల్‌కతా వంటి పిచ్‌లపై రాణించాలంటే బ్యాటర్ల ఫుట్‌వర్క్ బాగుండాలి. బౌలర్లు లెంగ్త్‌ను సరిగ్గా అంచనా వేయగలిగితే ఎలాంటి పిచ్‌పై అయినా రాణించగలరు. మరీ డిఫెన్స్ ఆడితే కూడా ఔటయ్యే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే బౌలర్లు స్థిరమైన ప్రదేశాల్లో బౌలింగ్ చేస్తూనే ఉంటారు. మేం మ్యాచ్‌కు ముందు కొన్ని విషయాలను మాత్రమే చర్చించగలం. ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలి. మరొకరు బిజీ క్రికెట్ ఆడాలని మాత్రమే మాట్లాడుకుంటాం.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు.

# ఐపీఎల్ ఫ్రాంఛైజీలు భారీ బిడ్స్‌కు రెడీ

## పలువురు స్టార్ ప్లేయర్ల కోసం సిద్ధం



అబుదాబిలో డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. ఇక పలువురు స్టార్ ప్లేయర్ల కోసం.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈసారి చాలా మంది ఆటగాళ్లు వేలంలోకి వస్తుండగా.. వారిపై భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన రిషబ్ పంత్ రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు.. ఓ ముగ్గురు ప్లేయర్లు లైన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ 19వ సీజన్ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. అయితే ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో క్లోజ్ అవ్వనుంది. కామెరాన్ గ్రీన్ నుండి ఆండ్రీ రస్సెల్ వరకు.. పలువురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. పంత్ పేరు మీదున్న రూ. 27 కోట్ల రికార్డు కూడా చెరిగే అవకాశం ఉంది. ఈ వేలంలో అందరి కంటే ముందున్న ఆటగాడు.. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్. ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి కామెరాన్ కూడా రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ప్లేయర్‌ని ఆర్సీబీ..ముంబై ఇండియన్స్ నుండి రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌లో కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. కానీ ఈసారి ఫుల్ ఫామ్‌తో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మెగా వేలంలో ఈ ఆటగాడి కోసం ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. కామెరాన్ గ్రీన్‌పై రూ. 25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ఇక 2014 ఐపీఎల్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న ఆండ్రీ రస్సెల్‌ను..ఈసారి రిలీజ్ చేయడంతో మినీ వేలంలోకి రాబోతున్నాడు. గత సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్‌ను మెగా వేలంలో రూ. 12 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. బ్యాట్, బాల్ రెండింటితోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం ఇతని సొంతం. అందువల్ల ఆండ్రీ రస్సెల్‌పై భారీ బిడ్ పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరానాను.. ఈసారి విడుదల చేసింది. ఐపీఎల్ 2025లో మతీషను రూ. 13 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. ఈ సూపర్ బౌలర్‌కు డెత్ ఓవర్లలో వికెట్లు తీయగల అద్భుతమైన సామర్థ్యం ఉంది. మతీష పతిరానాపై కూడా రూ. 10 కోట్ల వరకు బిడ్ పడే ఛాన్స్ ఉంది.

# ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధం

## అబుదాబిలో డిసెంబర్ 16న వేలం

క్రికెట్ ప్రేమికులకు పండగలాంటి వార్త ఇది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. రాబోయే ఐపీఎల్ 2026 కోసం మినీ వేలం వచ్చే నెల జరగనుంది. దీనికి సంబంధించిన తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఈసారి వేలాన్ని విదేశాల్లోని అబుదాబిలోని ఎతిహాద్ అరేనాలో డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. మినీ వేలానికి ముందు 10 జట్లు కలిసి మొత్తం 173 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ఇంకా 77 స్లాట్‌లు మిగిలి ఉన్నాయి. అన్ని జట్ల పర్సులలో కలిపి మొత్తం రూ.237.55 కోట్ల డబ్బు వేలంలో అందుబాటులో ఉంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఒక జట్టులో గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లు ఉండవచ్చు. పంజాబ్ కింగ్స్ 21 మందిని, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ చెరో 20 మందిని ఇప్పటికే రిటైన్ చేసుకున్నాయి. ఫ్రాంచైజీల వద్ద మిగిలిన డబ్బు లెక్కల ప్రకారం.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉన్నాయి. వీరు ఏకంగా 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఆండ్రే రసెల్, వెంకటేశ్ అయ్యర్ వంటి ఖరీదైన ఆటగాళ్లను కేకేఆర్ విడుదల చేయడం దీనికి కారణం. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ.25.5 కోట్లు మిగిలాయి. అయితే ముంబై ఇండియన్స్ మాత్రం అతి తక్కువ మొత్తంతో వేలానికి వెళ్తోంది. ఆ జట్టు వద్ద కేవలం రూ.2.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ వేలం ద్వారా కేకేఆర్ తమ జట్టును దాదాపు కొత్తగా నిర్మించుకోవడానికి మంచి అవకాశం ఉంది.



# బంగారు పతకానికి కూతవేటు దూరంలో..

## ప్రపంచకప్ ఫైనల్‌లో బాక్సర్ నిఖత్ జరీన్

ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీలో భారత మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ ఆధిపత్యాన్ని చలాయిస్తుంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్.. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకానికి కూతవేటు దూరంలో నిలిచింది. గురువారం జరిగిన పోరులో గెలిచి తుదిపోరుకు చేరడం ద్వారా నిఖత్ జరీన్ పతకాన్ని ఖాయం చేసుకుంది. మహిళల 51 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో బరిలో దిగిన నిఖత్ జరీన్.. ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవా గుల్సెవర్‌ను మట్టికరిపించింది. బాక్సింగ్ న్యాయనిర్ణేతలు అందరూ ఆమెను ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. దీంతో ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీ ఫైనల్లో నిఖత్.. చైనీస్ తైపీకి చెందిన గువో జి జువాన్‌తో బంగారు పతకం కోసం పోటీ పడనుంది. ఈ సందర్భంగా తెలంగాణకి చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ మాట్లాడింది. "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ నాకు మెడల్ దక్కడం హ్యాపీగా ఉంది. రాబోయే రోజుల్లో ఇదే విధంగా ముందుకు సాగుతా. గతంలో సొంత గడ్డపై ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచా. ఇప్పుడు ఈ టోర్నీ సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ధీమాగా ఉన్నా"నని నిఖత్ జరీన్ చెప్పుకొచ్చారు. ప్రపంచ బాక్సింగ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఐదుగురు బాక్సర్లు ఫైనల్ చేరారు. వారిలో 57 కిలోల విభాగం సెమీస్‌లో జాస్మిన్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన సర్సెన్బెక్‌పై నెగ్గింది. 57 కిలోల విభాగంలో జాదుమణి సింగ్, 55 కిలోల విభాగంలో పవన్ బర్త్వాల్, 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా కూడా ఫైనల్లో అడుగుపెట్టారు.

# వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా రాహుల్!

## దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లీ పునరాగమనం



భారత్ -దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి. చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.

మన సులో మాట — KANCHARLA — సంచలన తెలుగు దిన పత్రిక



# రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం

## 50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో

అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.

# అలా చేస్తే నష్టమే

## ఏఐ మార్ఫింగ్ ఫోటోలు ప్రమాదకరం

## ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్



తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఏఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఏఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఏఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఏఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.




# అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!

## రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు

అఖిల్ రాజ్, తేజస్వి రావు జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' నవంబర్ 21న శుక్రవారం రిలీజ్‌కి సిద్ధం అవుతోంది. ఈటీవీ విన్ ఒరిజినల్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమాకు సాయిలు కంపాటి స్టోరీ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం స్వయంగా నిర్వహించారు. ఇప్పటికే విడుదలైన ప్రతి అప్‌డేట్ మంచి అంచనాలు తీసుకొచ్చింది. అయితే తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయిలు చేసిన కామెంట్స్ మాత్రం టాలీవుడ్‌లో పెద్ద చర్చగా మారాయి. మా సినిమా చిన్నదైనా, దాని వెనక ఉన్న ఎమోషన్ చాలా పెద్దది. పల్లెటూరి కథలు, అమాయకమైన ప్రేమ, ఊర్లో జరిగే నిజ జీవిత సంఘటనలు నాకు తెలుసు. నేను విమానం నుంచి దిగి వచ్చే హీరోల కథలు రాయలేదు. మన దగ్గర జరిగిన నిజమైన కథను తీసుకొచ్చా. ఈ సినిమా 15 ఏళ్ల పాటు నరకం చూసిన ఒక జంట నిజ జీవితాన్ని ఆధారంగా చేసుకున్నదని దర్శకుడు చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దు, సినిమా నచ్చకపోతే వదిలేయండని అభిమానులకు కోరుతూ.. మా టీమ్ ఎంత కష్టపడిందో మీకు సినిమా చూస్తే అర్థమవుతుంది. మన కష్టానికి తగిన ఫలితం తప్పకుండా వస్తుందని అంటూ విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే సోషల్ మీడియాలో నెగిటివ్ ప్రచారం చేయొద్దని కోరుతూ.. 'ఈ సినిమాకు నెగిటివ్ టాక్ వస్తే అమీర్‌పేట్ సెంటర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతా!' అని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. సినిమా టీమ్ కష్టాన్ని నమ్మి ఇలాంటి ఛాలెంజ్ చేస్తున్నానని చెప్పారు. సాయిలు కంపాటి స్టేట్‌మెంట్ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి సినిమాపైనే పడింది.



# కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం



కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ 300 కోట్లకు పైగా గ్రాస్‌ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు. ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఎస్ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ఆర్ ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# జయకృష్ణ మూవీకి జివి సంగీతం



సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. జయకృష్ణను హీరోగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ సమర్పణలో 'జెమినీ' కిరణ్ మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. దీనికి 'ఆర్.ఎక్స్. 100' ఫేమ్ అజయ్ భూపతి దర్శకుడు. అజయ్ భూపతి 'ఆర్.ఎక్స్. 100' తర్వాత 'మహాసముద్రం', 'మంగళవారం' చిత్రాలను రూపొందించారు. దర్శకుడిగా ఇది ఆయనకు నాలుగో సినిమా. జయకృష్ణ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో అతని సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ హీరోయిన్ గా నటిస్తోంది. గతంలో రవీనా టాండన్ పలు తెలుగు చిత్రాలలో హీరోయిన్ గా చేసింది. రాషాకు మాత్రం ఇదో తొలి తెలుగు సినిమా. ఇక తాజాగా ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు.అజయ్ భూపతి గతంలో దర్శకత్వం వహించిన సినిమాలకు చైతన్ భరద్వాజ్, అజనీశ్ లోకనాథ్ సంగీతం అందించారు. జీవీ ప్రకాశ్ కుమార్‌తో అజయ్ భూపతి వర్క్ చేయడం ఇదే మొదటిసారి. గడిచిన 19 సంవత్సరాలలో జీవీ ప్రకాశ్ కుమార్ వందకు పైగా సినిమాలకు సంగీతాన్ని అందించాడు. తెలుగులోనూ పలు చిత్రాలకు స్వరాలు సమకూర్చాడు. అయితే జయకృష్ణ హీరోగా పరిచయం కాబోతున్న సినిమాకు అతను సంగీతాన్ని అందించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మరి ఈ సినిమా ఏ స్థాయిలో మ్యూజికల్ హిట్ గా నిలుస్తుందో చూడాలి.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861